సమావేశము - IV
వాల్యూము - I
నెం. 2

వెల : రూ. 31-00
13 మార్చి, 2016
ఆదివారము,
(శక సం. 1937,
ఫాల్గుణం - 23)

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక


1. ప్రశ్నోత్తరాలు ... 1

2. గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ ... 26

3. గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చకు ముఖ్యమంత్రిగారి ప్రత్యుత్తరము ... 37

# తెలంగాణ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| డిప్యూటి ఛైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి వి.ఎస్. ప్రసన్నకుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి యస్. నాగమణి |

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

## (నాల్గవ సమావేశము – రెండవ రోజు)

## ఆదివారం, మార్చి 13, 2016

(సభ ఉ. 10.00 గంటలకు ప్రారంభమైనది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

### I. ప్రశ్నోత్తరాలు

**నీటిపారుదల పెండింగ్ ప్రాజెక్టులకు నిధుల కేటాయింపు**

ప్రశ్న నెం.1093 (11)

సర్వశ్రీ మహమ్మద్ ఆలి షబ్బీర్, పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఎం. రంగారెడ్డి, కుచుకుళ్ల దామోదర్ రెడ్డి, ఎన్. రామచంద్రరావు, ఎం.ఎల్.సి.లు:– గౌరవనీయులైన సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

ఎ) కొద్ది మొత్తం బడ్జెటు కేటాయింపుతో పూర్తి చేసె అవకాశం ఉన్న, పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల వివరాలేమిటి;

బి) పెండింగ్‌లో ఉన్న ఈ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడం కోసం అవసరం అయ్యే బడ్జెట్ పరిమాణం ఎంత; తీసుకున్న చర్యలేమిటి?

గౌరవ సాగునీరు మరియు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ టి.హరీష్ రావు) ఎ) కోయిల్‌సాగర్ ఎల్ఐఎస్, ఎస్ఆర్ఎస్‌పి-II, సింగూరు, నీల్వాయ్, సుద్దవాగు, కిన్నెరసాని, పాలెంవాగు ప్రాజెక్టులు ఇచ్చిన బడ్జెటు మొత్తంతో పూర్తి చేయాలని ప్రతిపాదించిన పెండింగ్‌లో వున్న సాగునీటి ప్రాజెక్టులు.

బి) పై ప్రాజెక్టుల కోసం అవసరమైన బడ్జెటు పరిమాణం రూ.150.50 కోట్లు. అవసరమైన బడ్జెటును సమకూర్చడంతో పాటు, అటవీ భూమితో పాటుగా మిగిలిన భూసేకరణ, ఎన్‌హెచ్/రైల్వే క్రాసింగ్‌లు మున్నగువంటి క్లియరెన్సు ఉన్నట్టి ఇతర అడ్డంకులను ప్రాధాన్యత ఆధారంగా పరిష్కరించడమవుతున్నది.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి (శాసన సభ నియోజక వర్గం) : అధ్యక్షా, మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి నేను మనవి చేసేది re-designing, re-engineering పేరుతో అనేక ప్రాజెక్టులను టేకప్ చేయడం జరుగుతున్నది. కాని ఇప్పుడు వరస కరువుల వలన రెండు ఖరీఫ్‌లు, ఒక రబీ పంట దెబ్బ తినడం జరిగింది. మరొక రబీ పంట కూడా దెబ్బతినబోతున్నది. ఈ సందర్భంగా నా మనవి ఏమిటంటే దాదాపు వెయ్యి కోట్ల రూపాయల లోపు డబ్బు వెచ్చించినట్లయితే, ఎనిమిది లక్షల ఎకరాలకు నీటిసౌకర్యం లభిస్తుంది. మహబూబ్ నగర్ చాలా ఇబ్బందుల్లో ఉన్నటువంటి జిల్లా. కూలీలు పనులు దొరకక, ముంబాయికి వలస పోతున్నట్లు పత్రికల్లో వార్తలు వస్తున్నాయి. ఈ పెండింగ్ ప్రాజెక్టులలో కోయిల్ సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్-IInd Stage, సింగూర్, శుద్దవాగు, నీల్వాయి, కిన్నెరసాని మరియు పాలెం వాగు. ఇవి కాక ఖమ్మంలో ఇరిగేషన్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ NABARD RIDF Scheme క్రింద 1359 ఎకరాలకు, రూ.10.40 కోట్ల అంచనా వ్యయంతో State Planలో ఐదు పథకాలు 7750 ఎకరాలు, రూ.81.60 కోట్ల

అంచనా వ్యయంతో మొత్తం ఏడు పథకాలు 9115 ఎకరాల ఆయకట్టుకి కేవలం రూ.91 కోట్లు వెచ్చిస్తే పూర్తవుతుంది.

పైన చెప్పినవి కాక, మరొక 46 చిన్నచిన్న Lift Irrigation Schemes కూడా ఉన్నాయి. ఇవి ఎక్కువగా మహబూబ్ నగర్ జిల్లాలో ఉన్నాయి. పెద్దపెద్ద రాజకీయ నాయకులు ఆ జిల్లాలో పాదయాత్ర చేయడం కూడా జరిగింది. నేను ఇది రాజకీయ దురుద్దేశంతోనో, మరొక ఉద్దేశంతోనో చెప్పడం లేదు. ఆ నాడు ఏ ఉద్దేశంతో తెలంగాణ కొరకు పోరాడి, సాకారం చేసుకున్నామో, ఇప్పుడు కూడా అదే స్ఫూర్తితో మనం పనిచేయవలసి ఉంది. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్నది. ఇప్పుడు మీరు మొదలుపెడుతున్న పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం కొరకు పాలమూరు వరకు టెండర్లు పిలిచారు. ప్రాణహిత-చేవెళ్ల ఇష్యూ అలాగే పెండింగ్‌లో ఉండిపోయింది. మా జిల్లాలో సీతారామ ప్రాజెక్టు , ఇందిరా సాగర్ ప్రాజెక్టులను రకరకాలుగా రీ-డిజైనింగ్, రీ-ఇంజనీరింగ్ పేరుతో ఒక మేజర్ ప్రాజెక్టు క్రింద ఈ ప్రభుత్వం చేపట్టింది.

నేను కోరేది ఏమిటంటే మీరు ఇంత పెద్ద బడ్జెటును పెడుతున్నప్పుడు కేవలం వెయ్యి నుండి పదిహేను వందల కోట్లు మాత్రమే, అది కూడా మహబూబ్ నగర్ జిల్లాను దృష్టిలో పెట్టుకుని, ఖర్చు చేసినట్లయితే, ఖమ్మం జిల్లాలో ఏడు స్కీములకు తొంబై కోట్లు ఖర్చు చేయగలిగితే, మిగతా పథకాలకు రూ.646 కోట్లు వెచ్చించినట్లయితే రైతులు హర్షిస్తారు. మీకు కూడా మంచి ఫలితాలు వస్తాయి. మేము ఏం చేసాం, మీరు ఏం చేసారు అనే వృధా చర్చల కంటే, ప్రజలకు మేలు జరిగే విషయం ఆలోచించాలి. ప్రజలు మిమ్మల్ని ఐదు సంవత్సరాలు పరిపాలించడానికి ఎన్నుకున్నారు. కాబట్టి సహృదయంతో అర్థం చేసుకుని, ఈ బడ్జెట్‌లో కనీసం వెయ్యినుండి పదిహేను వందల కోట్లు కేటాయించమని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. ఆయన మంచి లౌక్యం ఉన్నటువంటి వ్యక్తి. సబ్జెక్టు తెలిసిన వాడు. చూస్తాం, చేస్తాం అన్నది కాకుండా దయచేసి సానుకూల నిర్ణయం తీసుకోవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం. రంగారెడ్డి (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, ఈ ప్రాజెక్టులు ఏ కారణం వలన పెండింగ్‌లో ఉంటున్నాయి, భూ సేకరణ సమస్యా, కాంట్రాక్టర్లు ధరలు పెంచడానికి వేసిన ఎత్తుగడల వల్లనా, లేదా సాంకేతిక సమస్య వలన పెండింగ్‌లో ఉంటున్నాయా, చిన్నచిన్న సమస్యలను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారు? సెమి-ఫినిష్డ్ ప్రాజెక్టులకు ప్రాధాన్యత నిచ్చి, వాటికి కొద్దిపాటి మొత్తాలను కేటాయించినట్లయితే అవి పూర్తవుతాయి, తద్వారా రైతాంగానికి మేలు జరుగుతుంది. ఈ విషయాలన్నీ మాకు కొంత వివరంగా చెబితే బాగుంటుందని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రామచంద్రరావు (పట్టభద్రుల నియోజకవర్గం- మహబూబ్ నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్): అధ్యక్షా, మహబూబ్ నగర్ జిల్లాలో నెట్టెంపాడుగాని, కోయిల్‌సాగర్‌గాని, బీమాగాని అక్కడ ఉన్నటువంటి పెండింగ్ ప్రాజెక్టులు మొత్తం కలిపి రూ.11,000 కోట్లు గనుక వెచ్చించినట్లైతే అవి పూర్తయి, ఐదు లక్షల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉంటుంది. పరిపాలనా అనుమతులు కూడా వచ్చిన నారాయణ్ ఖేడ్-కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం కూడా అందులో ఉంది. ఆ ప్రాంతానికి గ్రావిటీతో నీరు వచ్చే అవకాశం ఉంది కాబట్టి, నారాయణ్‌ఖేడ్ ప్రాంతపు రైతులంతా ఎంతో ఆశగా ఉన్నారు. అలాగే కల్వకుర్తి L.I. Scheme సగంలో ఆగిపోయింది. అది ఎప్పుడు పూర్తవుతుందా అని స్థానిక రైతులు ఎదురుచూస్తున్నారు. అలాగే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును మేము కూడా స్వాగతిస్తున్నాము. అయితే Administrative Sanction పూర్తయిన ప్రాజెక్టులకు ప్రాధాన్యతను కల్పించి, త్వరగా పూర్తి చేయవలసిందిగా నేను కోరుతున్నాను.

శ్రీ పురాణం సతీష్ కుమార్ (స్థానిక సంస్థలు- ఆదిలాబాద్): అధ్యక్షా, గత ప్రభుత్వాలు నీటిపారుదల

ప్రాజెక్టుల విషయంలో నిర్లక్ష్యం చేసిన సందర్భంలో, ఇప్పుడు స్వీయ పాలనలో మన ముఖ్యమంత్రి శ్రీ కెసిఆర్‌గారు, అలాగే నీటిపారుదల శాఖామాత్యులు హరీష్‌రావుగారు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ, పెద్దమొత్తంలో నిధులను కేటాయిస్తూ, తెలంగాణ రైతాంగాన్ని ఆదుకునే ప్రయత్నం చేస్తున్నందుకు నేను వారిని అభినందిస్తున్నాను. మా ఆదిలాబాద్ జిల్లాలో కొమరం భీమ్ ప్రాజెక్టు, చెలమల వాగు ప్రాజెక్టు , అదే విధంగా వట్టివాగు ప్రాజెక్టు ఇవన్నీ Medium Irrigation Projects. కొమరం భీమ్ ప్రాజెక్టుకి ప్రతిపాదించిన ఆయకట్టు 45,500 ఎకరాలు, సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గాలకు నీరు అందే అవకాశం ఉంది. ఎడమ కాలువ ద్వారా 39,500 ఎకరాలు, కుడి కాలువ ద్వారా 6000 ఎకరాలకు నీరు అందుతుంది. కుడి కాలువ ఇంకా పూర్తి కాకపోవడం వల్ల కొన్ని ప్రాంతాలకు నీరు అందని పరిస్థితి ఉంది. మరొక ఐదు వందల ఎకరాలు భూమి సేకరించవలసిన అవసరం ఉంది. ఇప్పటికి 45,500 ప్రతిపాదిత ఆయకట్టు ఉంటే, గత ప్రభుత్వాలు కేవలం 9500 ఎకరాలకు మాత్రమే నీటిని అందించడం జరిగింది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 22000 ఎకరాలకు నీటిని అందించాలని సంకల్పించింది కనుక, ఈ కొమరం భీమ్ ప్రాజెక్టు ఆధునీకరణ కొరకు మేము మంత్రిగారికి ఒక ప్రపోజల్ పంపడం జరిగింది. దయచేసి కొమరం భీమ్ ప్రాజెక్టు ఆధునీకరణకు కొంత ప్రయారిటీ ఇవ్వవలసిందింగా కోరుతున్నాను. అలాగే చెలమల వాగు క్రింద 6000 ఎకరాలు proposed ayacut ఉంది. అయితే ప్రస్తుతం 2500 ఎకరాలకు మాత్రమే నీరు ఇవ్వడం జరుగుతున్నది. ఈ అంశాన్ని Tribal Sub-Planలో పెట్టి, Cabinet Sub-Committeeకి పంపడం జరిగింది. దీనికి రూ.23 కోట్లు వెచ్చించినట్లయితే, గిరిజన ప్రాంతంలో పూర్తి ఆయకట్టుకు మనం నీళ్లు ఇచ్చినవాళ్లమవుతాము.

అదే విధంగా వట్టివాగు ప్రాజెక్టుది చాలా విచిత్రమైన పరిస్థితి. మనం ఒక వైపు మిషన్ కాకతీయ పథకం క్రింద చెరువుల పూడిక తీస్తుంటే, మరొక ప్రక్కన open cast కాంట్రాక్టర్లు మట్టి తీసి, ఈ వట్టివాగులో వేయడం జరుగుతున్నది. దానివల్ల ప్రాజెక్టుకి చాలా నష్టం జరుగుతున్నది. దయచేసి ఈ వట్టివాగు గురించి, సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి, ఓపెన్ కాస్ట్ మట్టి ఇందులోకి రాకుండా చూడవలసిందిగా కోరుతున్నాను.

గౌరవ నీటిపారుదల శాఖామాత్యులు మా జిల్లాకు పర్యటనకు వచ్చిన సందర్భంలో ఒక అక్విడక్టు నిర్మించి, నీళ్లు ఇస్తామని చెప్పిన సందర్భంలో మంత్రిగారు వెంటనే మా కోరికను ఆమోదించి, వెంటనే రూ.7 కోట్లు కేటాయించడమే కాకుండా, టెండర్లను పిలిచి, అక్విడక్టు నిర్మాణ పనులు చేపడుతున్న సందర్భంగా వారికి నా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

ఆ సందర్భంలోనే నాలుగు మైనర్ ఇరిగేషన్ టాంకులకు మంత్రిగారు హామీ ఇవ్వడం కూడా జరిగింది. వీటికి మొత్తం రూ.94కోట్లు వెచ్చించినట్లయితే 7600 ఎకరాల ఆయకట్టుకు నీటిసౌకర్యం లభిస్తుంది. కాబట్టి ఈ సంవత్సరమే ఈ పనులకు శాంక్షన్ ఇచ్చి, రైతులను ఆదుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి(స్థానికసంస్థలు-నల్గొండ): అధ్యక్షా, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులను రీడిజైన్ చేస్తూ, కొత్త ప్రాజెక్టులను కూడా చేపట్టడం జరుగుతున్నది. లక్షల కోట్ల రూపాయల వ్యయంతో ప్రణాళికలను కూడా రూపొందించారు. చెరువులను పునరుద్ధరించి, వర్షపు నీరు నిలువచేసే ఉద్దేశ్యంతో చేపట్టిన మిషన్ కాకతీయ కూడా చాలా మంచి కార్యక్రమమే. గత ఏడెనిమిది సంవత్సరాల క్రిందట టెండర్లు పిలిచిన కొన్ని ఇండిపెండెంట్ ప్రాజెక్టులు ఉన్నాయి. గోదావరి, కృష్ణా వాటర్‌తో సంబంధం లేనివవి. Already existingలో ఉన్న ప్రాజెక్టుల మీదనే మా నల్గొండ జిల్లాలో ఉదయసముద్రం ప్రాజెక్టు ఒకటి ఉంది. మంత్రిగారికి దీని గురించి పూర్తి అవగాహన ఉన్నది. నల్గొండ ఎమ్మెల్యే గారు కూడా ఆ విషయం గురించి ముఖ్యమంత్రిగారికి కూడా చెబుతున్నారు. అది చాలా చిన్న ప్రాజెక్టు. కేవలం రూ.550

కోట్లతో, నకిరేకల్ నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉంది. ఇప్పటివరకు దాదాపు రూ.300 కోట్లు ఖర్చుపెట్టడం జరిగింది. మీ ద్వారా మంత్రిగారిని కోరేది ఏమిటంటే ఇన్ని రోజుల ఇసుక ప్రాబ్లంతో కాంట్రాక్టరు పనిచేయలేకపోయాడు. ఉద్యమం సమయంలో పని పూర్తిగా నిలిచిపోయింది. ఈ మధ్యనే పనులు తిరిగి మొదలైనాయి. కాబట్టి ఈ ప్రాజెక్టును త్వరగా పూర్తిచేసినట్లయితే, నకిరేకల్ ప్రాంతంలో చాలామంది రైతులకు మేలు జరుగుతుంది.

మూసీ వాటర్ మొత్తం భువనగిరి ప్రాంతం నుండే వెళుతుంది. ఆ నీరు వ్యవసాయానికి ఎంతమాత్రమూ పనికిరాదు. కాని ఆ ప్రాంతంలో ఉన్న రైతులు చిన్న కాలువల ద్వారా మూసీనుండి తీసుకుని, ఎంతోమంది రైతులు సాగు కొరకు ఉపయోగిస్తున్నారు. రాబోయే రోజుల్లో ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా భువనగిరి, ఆలేరు ప్రాంతాలలో రెండు లక్షల ఎకరాలకు నీరు అందుతుంది కాని అప్పటి వరకు కనీసం పశువులకు మేత కూడా దొరకని పరిస్థితి ఉంది. వేసిన బోర్లన్నీ ఎండిపోయి, రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఈ విషయాన్ని మంత్రిగారి దృష్టికి కూడా నేను తీసుకువచ్చాను. తెలంగాణ వచ్చిన తరువాత మొట్టమొదటగా వారు మూసీ కాలువల మీద పునాదిరాయి కాలువ, పిల్లాయిపల్లి కాలువ, ధర్మారెడ్డి కాలువ. ఈ మూడు కాలువల ద్వారా దాదాపు రెండు,మూడు వందల గ్రామాల రైతులను ఆదుకున్నారు. చాలావరకు పనులు పూర్తయినాయి. ఇంకా చేయవలసిన పని ఒక పదిశాతం కూడా లేదు. కాబట్టి ఆ పనులను వేగవంతం చేసి, రైతులను ఆదుకోవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

10.20 ఉ. శ్రీ టి. హరీష్ రావు: అధ్యక్షా, పనులు జరిగి పెండింగు ప్రాజెక్టులు పూర్తయి రైతులకు న్యాయం జరగాలనే ఒక మంచి ఆలోచనతో సభ్యులందరూ అడిగారు. వారు చాలా విలువైన సలహాలు, సూచనలు కూడా ఇచ్చారు. సభ్యులు మాట్లాడుతున్న దాన్నిబట్టి ఒకటి అర్థమవుతున్నదేమంటే – ఒక రకంగా ప్రభుత్వానికి ఒక మంచి అవకాశం ఉంది, ఏ అపోహలనైతే ప్రజల్లో కల్పించాలనే ప్రయత్నం చేస్తున్నారో వాటిని క్లియర్ చేయడానికి, ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని, వాస్తవ పరిస్థితులను ఈ సభ ద్వారా ప్రజలకు తెలియజేసే అవకాశం ఈరోజు మాకు కలిగింది.

ఒక వెయ్యి కోట్ల రూపాయలతో ఈరోజు మహబూబ్‌నగర్ జిల్లా ప్రాజెక్టులు పూర్తి అవుతాయి కానీ ప్రభుత్వం ఆ వెయ్యి కోట్లను ఇవ్వడం లేదనే ధోరణి సభ్యుల్లో నాకు కనబడుతోంది. వాస్తవానికి ఇక్కడ డబ్బుల సమస్య కానే కాదు. పెండింగు ప్రాజెక్టులన్నీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ఆయా ఆయకట్టును వెంటనే సాగులోకి తేవడానికి కెసిఆర్ గారి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోంది. దీంతో చాలా జటిలమైన సమస్యలు కొన్ని మిగిలిపోయాయి. పోతూ పోతూ యుపిఏ ప్రభుత్వం కొత్త ల్యాండ్ అక్విజిషన్ చట్టం తేవడం ద్వారా దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో ఈ ల్యాండ్ అక్విజిషన్, ఆర్ అండ్ ఆర్ కి సంబంధించి ఒక standstill situation వచ్చింది. దీంతో ల్యాండ్ అక్విజిషన్ విషయం నుంచి బయట పడడానికి దాదాపు ఒకటిన్నర సంవత్సరం పట్టింది, అన్ని రాష్ట్రాలకు, మన రాష్ట్రానికి కొంత ఇబ్బంది కలిగింది. కొత్తగా వచ్చిన బిజెపి ప్రభుత్వం దాన్ని రద్దు చేస్తూ ఆర్డినెన్స్ తేవడం, దానికి సంబంధించిన బిల్లు రాజ్యసభలో పాస్ కాకపోవడం, అది వస్తుందో రాదో తెలియనటు వంటి కారణాల వల్ల విలువైన ఒకటిన్నర సంవత్సరం వృధా అయింది. ఫైనల్‌గా మన ప్రభుత్వం బాగా ఆలోచించి ఇంకా దానికోసం ఎదురుచూడకుండా జీ.ఓ.నెం. 123ని జారీ చేసింది. యుపిఏ ప్రభుత్వం తెచ్చిన L.A. & R&R Act కంటె అదనంగా ఒక రూపాయి చెల్లిస్తూ, సమయాన్ని ఆదా చేసుకునే విధంగా కొత్త జీ.ఓ.ఇచ్చి భూసేకరణ ప్రక్రియను ప్రారంభం చేశాం, ఇప్పుడు ఆ ఇష్యూ కూడా సార్టవుట్ అయి ముందుకు పోతున్నాం.

రెండోది – కాంట్రాక్చువల్ ఇష్యూస్ చాలా ఉండేవి. ఈ ప్రాజెక్టులన్నీ 2004-05 నుంచి ప్రారంభమయ్యాయి, ఇప్పుడు మనం 2015-16లో ఉన్నాం. వాళ్లెవ్వరూ కూడా ముందుకు వచ్చే పరిస్థితి లేదు. గతంలో జీ.ఓ. నెం. 13

ఇచ్చి మధ్యలో వదలేశారు. దాన్ని రద్దు చేసి కొత్తగా టెండర్లకు పోదామంటే కాస్ట్ విపరీతంగా పెరగడంతోబాటు దానికంటె ముఖ్యంగా ముందు న్యాయపరమైన ఇబ్బందులు వచ్చి ఈ ప్రాజెక్టుల పని మొత్తానికి మొత్తంగా ఆగిపోయి అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తామా లేదా అని బాగా ముఖ్యమంత్రి ఆలోచించి కేబినెట్ సబ్‌కమిటీ వేసి, ఇతర రాష్ట్రాలలో ఏమి చేస్తున్నారో చూసి, మనం కూడా జీ.ఓ. నెం.146 తీసుకొచ్చి ఆ కాంట్రాక్చువల్ ఇష్యూస్‌ని రిజాల్వ్ చేసి పెండింగు ప్రాజెక్టులు తొందరగా పూర్తి చేయడానికి ప్రభుత్వం ఒక అడుగు ముందుకు వేయడం జరిగింది. బడ్జెట్ అంటారా – ముఖ్యమంత్రిగారు ఒకటే చెప్పారు, పెండింగు ప్రాజెక్టులు పూర్తి చేయడానికి బడ్జెటు కొరత లేనే లేదు. ప్రభుత్వం ఫైనాన్స్ డిపార్టుమెంటుకి క్లియర్‌గా ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చింది. పాలమూరు ప్రాజెక్టులు గానీ, పెండింగు ప్రాజెక్టులు గానీ, ఏవైతే తొందరగా పూర్తి అవుతాయో, వచ్చే ఖరీఫ్‌కి గానీ, లేదా ఒక సంవత్సరంలో పూర్తయ్యే ప్రాజెక్టులకు రిలీజెస్ ఒక్క నిముషం కూడ ఆపొద్దు అని స్పష్టంగా చెప్పడం జరిగింది. ఎందుకంటే ఎంత వేగంగా డబ్బులు రిలీజ్ చేస్తే కాంట్రాక్టర్లతో అంత వేగంగా పని తీసుకోవచ్చని ఈ పెండింగు ప్రాజెక్టులకి టాప్ ప్రయారిటీలో డబ్బులు ఇవ్వడంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ప్రొసీజరల్ డిలేస్ లేకుండా చేస్తున్నాం. చిన్నచిన్న అనుమతులకోసం సెక్రటేరియట్‌లో చాలా రోజులుగా ఫైలు తిరుగుతోంది. ఆ డిలేస్ తగ్గించడానికి కొత్త పనితీరుని వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి అమలు చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

పాలమూరు ప్రాజెక్టుల గురించి మిత్రులు మాట్లాడారు. వెయ్యి కోట్లు ఇస్తే పూర్తి అవుతాయని అంటున్నారు. ఇక్కడ ఇష్యూ అది కాదు. మా ప్రకారం పాలమూరులో ఉండే నాలుగు పెండింగు ప్రాజెక్టులను పూర్తి చేయడానికి దాదాపుగా రూ.1900 కోట్ల నుంచి రూ.2000కోట్ల వరకు అవసరం పడుతుంది. అవి కూడా ఇవ్వడానికి ప్రభుత్వం రెడీగా ఉంది, subject to correction, ఒక యాభై, వంద కోట్లు అటూ ఇటూ కావచ్చు. ఉదాహరణకి మహబూబ్‌నగర్ ప్రాజెక్టులు ప్రపోజ్ చేసినపుడు ఎకరా రూ.80వేలుగా భూసేకరణ ఎస్టిమేట్స్‌లో పెట్టారు. మరి ఈరోజు ఎకరా రూ.80వేలకి దొరుకుతుందా? ఈరోజు ఎకరా భూమి రూ.5లక్షలు, రూ.6లక్షలు, రూ.7లక్షల వరకు పోతోంది. ఆరోజు ఎస్టిమేట్స్‌లో పెట్టింది ఎకరం రూ.80వేలు. ముంపుకు గురయ్యే గ్రామాలకు సంబంధించి ఇచ్చే ఆర్ అండ్ ఆర్ అప్పుడు ఫిక్స్ చేసిన దానికి కంటె ఇప్పుడు విపరీతంగా వచ్చింది. స్టీలు, సిమెంటు, డీజిల్ ధరలు పెరిగితే దానికి అనుగుణంగా ఇవ్వాలని అగ్రిమెంటులో క్లియర్‌గా ప్రైస్ ఎస్కలేషన్ ప్రొవిజను పెట్టారు. ఇవన్నీ కలిపి దాదాపు రూ.1900కోట్ల నుంచి రూ.2000కోట్ల వరకు ఇవ్వవలసిన అవసరం ఉంది. డబ్బు ఇష్యూ కాదు. మీరు వెయ్యి కోట్లన్నారు, రెండు వేల కోట్లు కూడా ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. There is no going back. అన్ని పెండింగు ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో, కృత నిశ్చయంతో అవసరమైన పూర్తి స్థాయిలో బడ్జెటు కేటాయించి ముందుకు పోతుంది. కల్వకుర్తి లిఫ్ట్–2 మరియు 3 లకు సంబంధించిన పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి. వచ్చే ఖరీఫ్‌లో నీళ్లు ఇవ్వాలని మన ప్రభుత్వ సలహాదారులైన విద్యాసాగర్‌రావు గారు, లిఫ్ట్ ఇరిగేషన్ సలహాదారులైన పెంటారెడ్డిగారు, ప్రిన్సిపల్ సెక్రటరీ జోషీ గార్లను వారం వారం మహబూబ్‌నగర్ జిల్లాలోని పెండింగు ప్రాజెక్టులకు పంపించి, సైట్ విజిట్ చేసి, కలెక్టరేటులో రెవ్యూ చేస్తూ, వీక్లీ బేసిస్‌లో మానిటర్ చేస్తున్నాం. ఆ ప్రాజెక్టులు పూర్తి చేయడానికి వచ్చే సంవత్సరం బడ్జెటులో పెద్ద ఎత్తున నిధులు పెంచమని ముఖ్యమంత్రిగారు చెప్పారు. పెంచడమే గాకుండా ఈ పెండింగు ప్రాజెక్టులకు ప్రయారిటీ ఇస్తూ, వాటికి అవసరమైన పూర్తి స్థాయి నిధులు బడ్జెటులో పెట్టడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రాజెక్టుల మీద రూ.257కోట్లు ఖర్చు పెట్టాం. బహుశా ఈ 20రోజుల్లో జరిగిన పనులకు సంబంధించి మరో రూ.100కోట్ల నుండి రూ.150కోట్లు పెండింగులో ఉన్న బిల్లులకు పేమెంటు జరుగుతుంది.

మహబూబ్‌నగర్ ప్రాజెక్టుల విషయంలో గానీ, పెండింగు ప్రాజెక్టుల విషయంలో గానీ ప్రభుత్వం వెనకడుగు వేసేది లేదు. సీరియస్‌గా ప్రయత్నం చేస్తోంది, అవసరమైన నిధులు కేటాయించి ముందుకు పోతాం.

గౌరవ సభ్యులు పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ – నాబార్డు ఆర్ఐడియఫ్ క్రింద ఏడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములున్నాయి, వాటికి మరమ్మత్తులు చేసి బాగు చేయాలని కోరారు. గత ప్రభుత్వంలో పట్టించుకోకపోవడం కావచ్చు, కారణాలేమైనా ఖమ్మం జిల్లాలో చాలా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు డిఫంక్ట్ అయ్యాయి. ఈరాష్ట్రంలో అత్యధిక లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములున్న జిల్లా ఖమ్మం జిల్లా. ఈ జిల్లాలో దాదాపు 90శాతం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు డిఫంక్ట్ అయ్యాయి, నడుస్తున్నది కేవలం పది శాతం మాత్రమే. ఈమధ్య కాలంలో టియస్‌పి క్రింద, యస్ఇపి క్రింద వంద స్కీములు మంజూరు చేయడం జరిగింది. వీటికి సంబంధించిన టెండర్ ప్రక్రియ ప్రారంభించి పనులు చేస్తున్నాం. సభ్యులు చెప్పిన ఏడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముల వివరాలు తెప్పించుకొని, వాటికి ఎంత డబ్బు అవసరమున్నా వెంటనే మంజూరు చేసి వాటిని ఉపయోగంలోకి తెచ్చే ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు రంగారెడ్డి గారు మాట్లాడుతూ – చిన్న చిన్నవి ఎందుకు అడ్రస్ చేయలేకపోతున్నారని అన్నారు. నేను ముందే చెప్పాను. భూసేకరణ సమస్య ఉండేది, రైల్వేశాఖతో సమస్య వచ్చింది, నేషనల్ హైవేస్ ఇష్యూస్ వచ్చాయి. ఎలక్ట్రికల్ డిపార్టుమెంటుతో కొన్ని ఇష్యూస్ వచ్చాయి. వాటన్నింటినీ పరిష్కారం చేసుకొని, చాలా వరకు ప్రాజెక్టులలో ఈ జూలై, 2016కి కొన్ని పూర్తి చేయడానికి, వచ్చే ఆర్థిక సంవత్సరానికి మేజర్‌గా పూర్తి చేయడానికి ప్రభుత్వం ముందుకు పోతోంది.

మహబూబ్‌నగర్ జిల్లా ప్రాజెక్టుల గురించి సభ్యులు రామచంద్రరావు గారు అడిగారు. నేను ఇంతకు ముందే చాలా వివరంగా చెప్పాను. నారాయణ్‌పేట్, కొడంగల్‌కి సంబంధించి అసలు అక్కడ నీళ్లే లేవు. బీమాలో ఏదో సేవింగ్స్ ఉన్నాయని, దాని క్రింద ఒక టియంసి ఉందని, ఒక టియంసికి 15వేల ఎకరాలు పారుతుందని అంటున్నారు. కాని దానికి కేవలం సర్వే అండ్ డిజైన్ కు మాత్రమే శాంక్షన్ ఇచ్చారు. అసలు ఒక టియంసి 15వేల ఎకరాలు పారుతుందా? ఆరేడు వేల ఎకరాలు మించదు, ఇంకా పర్‌ఫెక్టుగా నీటిని వాడుకుంటే పది వేల ఎకరాలు పారుతుంది. అసలు అక్కడ నీళ్లే లేవు. అందుకే పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము క్రింద మీరు చెప్పిన ప్రాంతమంతా కవర్ చేసే విధంగా మనం అందులో పెట్టుకున్నాం. మీరు చెప్పిన ప్రాంతానికి పాలమూరు-రంగారెడ్డి స్కీము క్రింద నీళ్లు ఇవ్వడం జరుగుతుంది

గౌరవ సభ్యులు సతీష్ గారు కొమరం భీమ్ ప్రాజెక్టు గురించి చెప్పడం జరిగింది. ఆదిలాబాదు జిల్లాలో ఆ ప్రాజెక్టు చాలా ముఖ్యం. దాని క్రింద 45500ఎకరాలకు సాగునీటిని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. నేను ఈమధ్యలో ఆ ప్రాజెక్టు విజిట్ చేసి రెవ్యూ పెట్టుకోవడం జరిగింది. వచ్చే ఖరీఫ్‌కి 30వేల ఎకరాలకి నీటిని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మరో 500ఎకరాలకు సంబంధించి ఫారెస్టు డిపార్టుమెంటుతో ఒక చిన్న ఇష్యూ వచ్చింది, దాన్ని సార్టవుట్ చేస్తున్నాం. 2017-18 నాటికి నూరు శాతం కొమరం భీమ్ ప్రాజెక్టును పూర్తి చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

వట్టివాగు గురించి, మైనర్ ఇరిగేషన్ ట్యాంక్స్ గురించి వారు చెప్పారు. వట్టివాగు ప్రాజెక్టు పూర్తి అయింది కానీ ఆయకట్టు డెవలప్ కాలేదు. అక్కడంతా హిల్లీ టెరైయిన్ ఉంది. దాని మోడ్రనైజేషన్ కోసం మళ్లీ ఒక ప్రతిపాదన పెట్టాం. ఆయకట్టు డెవలప్ చేయడానికి మోడ్రనైజేషన్ క్రింద నిధులు రిలీజ్ చేస్తాం. చలిమలవాగును యన్.టి.ఆర్ సాగర్ అని కూడా పిలుస్తాం. దాని మోడ్రనైజేషన్ ప్రపోజల్ ప్రభుత్వ పరిశీలనలో ఉంది. త్వరలోనే అవసరమైన నిధులు మంజూరు చేసి యన్.టి.ఆర్ సాగర్ క్రింది పూర్తి స్థాయిలో ఆయకట్టుని స్థిరీకరించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది.

ఆదిలాబాదు జిల్లాలో పదేళ్ల నుంచి పెండింగులో ఉన్న మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం రాష్ట్రంలో మొదటిసారి స్పెషల్‌గా రూ.100కోట్లు భూసేకరణ కోసం మీకలెక్టర్‌కి విడుదల చేసి యుద్ధప్రాతిపదికను 44 పెండింగు ప్రాజెక్టులను పూర్తి చేసి లక్ష ఎకరాలను సాగులోకి తేవడానికి ప్రయత్నం చేస్తున్నాం. అందులో ఈ జూలైకి 50వేల ఎకరాలను సాగులోకి తెస్తాం. వచ్చే సంవత్సరం జూలై నాటికి పెండింగు మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేసి, మొత్తం లక్షఎకరాలను ఆదిలాబాదు జిల్లాలో సాగులోకి తీసుకురావడం జరుగుతుంది.

సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గారు ఉదయ సముద్రం గురించి అడిగారు. వారు చెప్పినట్లుగా గత సంవత్సరం ఆగిపోయిన మాట వాస్తవం. ఈమధ్య ఇసుక సమస్య వస్తే స్పెషల్‌గా జిల్లా కలెక్టర్‌కి చెప్పి ఒక క్వారీని కేటాయించి ఉదయ సముద్రం పనులు జరుపుతున్నాం. అవసరమైతే ఈబడ్జెటులో దానికి నిధులు కేటాయించి, వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఇంకా వేగంగా దాని పనులు ముందుకు తీసుకెళతాం. గోదావరి నీళ్లు కనెక్ట్ అయిన తర్వాత హైదరాబాదులో నీటి సరఫరా పెరిగింది. మూసీకి ప్రవాహం పెరిగే అవకాశం ఉంది. ఈమధ్యనే యంపీ గారు నాదృష్టికి తీసుకొచ్చినపుడు మోడ్రనైజేషన్ కోసం డీటెయిల్డ్ సర్వే చేయమని చెప్పాం. ఆల్‌రెడీ ఉన్నటువంటి పిలాయిపల్లి, బునాదిగాని కాల్వల పనులు 90శాతం పూర్తి అయ్యాయి, పది శాతం మాత్రమే మిగిలిపోయాయి. ఆ పనుల గురించి ఈరోజు ఉదయమే చీఫ్ ఇంజినీర్‌తో మాట్లాడాను. ఆ పనులు చేస్తున్న ఏజన్సీకి చెందిన శ్రీనివాసరెడ్డిగారితో మాట్లాడి వెంటనే పనులు పూర్తి చేయాలని ఈరోజు ఉదయమే చెప్పాను. ఎందుకంటే మనం హాలిడే ప్రకటించాం, రైతులు సహకరించారు. ఆపది శాతం పనులు త్వరగా పూర్తి చేయమని ఈరోజు ఉదయమే ఆదేశాలు ఇవ్వడం జరిగింది. హైదరాబాదుకి కృష్ణా ఫేజు-1, 2,3 తోబాటు గోదావరి జలాలు వచ్చాయి కాబట్టి మూసీలో నీటి ప్రవాహం పెరిగింది, హైదరాబాదులో నీటి లభ్యత పెరిగింది. అందుకోసం ఆ కాలువలను వెడల్పు చేస్తూ, మూసీకి సంబంధించి డిపిఆర్ తయారుచేయమని చెప్పాం, ఎందుకంటే నల్గొండ జిల్లాలో రెండు లక్షల ఎకరాలకు ఆ నీటిని వాడుకునే అవకాశం ఉంది. మూసీలోని ప్రతి నీటి చుక్కని ఎఫెక్టివ్‌గా నల్గొండ జిల్లాలో వాడుకునే విధంగా, చెరువులను నింపుకునే విధంగా ఏమి చేయాలో దాని మీద ఈమధ్యన ఒక ఏజన్సీ కోసం టెండర్లు పిలిచాం. డిపిఆర్ వచ్చిన తర్వాత దానికి ఎన్ని నిధులైనా మంజూరు చేసి నల్గొండ జిల్లా ప్రజలు మూసీ జలాలను పూర్తి స్థాయిలో ఉపయోగించుకునే విధంగా, మూసీ నీళ్లు కృష్ణానదిలో కలవకుండా, క్రిందకి డెల్టాకి పోకుండా, ప్రతి చుక్క నల్గొండ జిల్లా ప్రజలకి ఉపయోగుడే విధంగా దాన్ని మోడ్రనైజ్ చేస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్ (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి హరీష్ రావు గారు చాలా చక్కగా, చాలా వివరంగా చెప్పారు. వాళ్లకున్న సమస్యలు, కొత్త భూసేకరణ చట్టం గురించి, పాత, కొత్త కాంట్రాక్టర్ల సమస్యలు, టెక్నికల్ సమస్యలు, ప్రాజెక్టులు ఎందుకు డిలే అవుతున్నాయి తదితర చాలా విషయాలు సభ దృష్టికి తీసుకొచ్చారు. నాకున్న అనుభవంతో ప్రభుత్వానికి ఒక సలహా ఇవ్వదలిచాను. 90శాతం పూర్తయిన ప్రాజెక్టులకు రెండు వేల కోట్లు ఖర్చు పెడితే పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తాయన్నారు. ఆదిలాబాదు జిల్లాలో భూసేకరణకు సంబంధించి కలెక్టర్‌కు రూ.100కోట్లు పంపించడం జరిగిందన్నారు. మీకు తెలియంది కాదు కానీ నాకున్న అనుభవాన్ని మీతో షేర్ చేసుకోదలిచాను. ఒక రోడ్డు మ్యాప్ తయారుచేసుకొని, ఒక టార్గెట్ పెట్టుకొని, కాంట్రాక్టర్లకు సంబంధించిన అంశాలు, కోర్టు లిటిగేషన్స్, భూసేకరణ సమస్యలు, సివిల్ మేటర్స్, రెవెన్యూ మరియు ఫారెస్ట్ డిపార్టుమెంట్ల మధ్య జగడాలు, ప్రైవేటు వ్యక్తుల జగడాలు ..... వీటన్నింటిని సార్టవుట్ చేయడానికి, రెవ్యూ చేయడానికి ఒక టీమును ఏర్పాటు చేసి, ఒక టార్గెట్ ఫిక్స్ చేసి ప్రతి నెలా రెవ్యూ చేయండి. రెండు, మూడు శాఖల మధ్య ఉన్న ఇబ్బందులు, ఫారెస్టు వర్సెస్ ఇరిగేషన్ డిపార్టుమెంటు కావచ్చు, డిపార్టుమెంట్ల మధ్య న్యాయపరంగా వున్న

సమస్యలను పరిష్కరించడానికి ఒక షెడ్యూల్ చేసుకొని, ప్రతి నెలా నాకు ప్రోగ్రెస్ రిపోర్టు కావాలని చెప్పండి. అలా చేస్తే మీరు చెప్పినట్లుగా వచ్చే ఖరీఫ్‌కి గానీ, రబీకి గానీ ఈ 90శాతం పూర్తయిన ప్రాజెక్టులు వినియోగంలోకి వస్తాయి. ఎలాగూ గోదావరి మీద చేపడుతున్న ప్రాణహిత–చేవెళ్లలాంటి పెద్ద ప్రాజెక్టులకు చాలా సమయం పడుతుంది. కానీ ఇవి మాత్రం ఆల్‌రెడీ 90శాతం పూర్తి అయ్యాయి, భూసేకరణ కూడా 90శాతం పూర్తి అయిందని చెబుతున్నారు కాబట్టి, ఒక టార్గెట్ పెట్టుకొని మానీటర్ చేస్తే బాగుంటుంది. డిపార్టుమెంట్ల మధ్య కరస్పాండెన్స్ నడుస్తుంది, కానీ వాళ్లు వినరు. అప్పుడు మీ లెవెల్‌లో గానీ, ముఖ్యమంత్రిగారి స్థాయిలో గానీ సమీక్షించి చర్యలు తీసుకోండి. నేనొక ఉదాహరణ చెబుతాను. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం పనులను మేము మూడు సంవత్సరాలలో పూర్తి చేశాం. ప్రతి మూడు నెలలకు ఒకసారి ముఖ్యమంత్రి గారి దగ్గర రెవ్యూ మీటింగు పెట్టాం. ఇన్‌ఛార్జ్ మినిస్టర్‌గా నేను ప్రతి నెలా రెవ్యూ చేశాను. ముఖ్యమంత్రిగారి దగ్గర ఏపాయింట్స్ మీద రెవ్యూ జరిగిందో వాటిని సీరియస్‌గా పర్స్యూ చేసే వాళ్లం. వక్ఫ్ భూములు, ఎండోమెంట్స్ భూములు, రైల్వే, యన్‌హెచ్–7 ఇలా చాలా అంశాలు, డిపార్టుమెంట్ల మధ్యలో సమస్యలు వస్తే డిపార్టుమెంటువైజ్‌గా రెవ్యూ చేస్తూ ముందుకు పోతున్నాం. మీరు డబ్బులు ఇవ్వడానికి రెడీగా ఉన్నారు, డబ్బుల కొరత లేదని అంటున్నారు. డిపార్టుమెంట్ల మధ్య కోఆర్డినేషన్ చాలా అవసరం. మీరు సమర్థులుగా ఉన్నారు, చేయగలుగుతారు. గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా ఆసక్తిగా ఉన్నారు కాబట్టి నేను చెప్పిన విధంగా చేయాలని కోరుతున్నాను.

శ్రీ బలసాని లక్ష్మీనారాయణ (స్థానిక సంస్థలు-ఖమ్మం): అధ్యక్షా, ఖమ్మం జిల్లా, వెంకటాపురం మండలం, పాలెం వాగు ప్రాజెక్టుని 2005లో ప్రారంభించారు. రూ.110కోట్లతో ప్రాజెక్టు పూర్తి అయింది కానీ దానికి షట్టర్స్ పెట్టలేదు. కాంట్రాక్టర్ ఎక్కడికి పోయాడో తెలియదు. ప్రాజెక్టులో నీళ్లు వృధాగా పోతున్నాయి. గత రెండు సంవత్సరాల నుంచీ ఈ విషయాన్ని సభలో ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను. ప్రభుత్వమైనా చొరవ తీసుకొని షట్టర్స్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఇప్పుడు మూడు వేల ఎకరాలకు పారుతోంది, షట్టర్స్ పెడితే పదివేల ఎకరాలకు పారుతుంది. మంత్రిగారు దీని మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కాంట్రాక్టర్ నుంచి చేయని పనికి ఎమౌంటును రికవరీ చేయడం లేదా ప్రభుత్వమే చర్యలు తీసుకొని షట్టర్స్ ఏర్పాటు చేసి అక్కడి రైతాంగానికి నీళ్లు ఇచ్చేలా కృషి చేయాలని కోరుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంట్ సబ్జెక్టు. సభ్యులు చక్కటి ప్రశ్న వేశారు, దీని మీద డిబేట్‌కి అవకాశం వుందని మంత్రిగారు అన్నారు. కొత్త ఇరిగేషన్ పాలసీ, ప్రాజెక్టుల రీడిజైనింగ్ పై ఉభయసభలను కలిపి ఒక రోజంతా డిబేట్ చేద్దామని గౌరవ ముఖ్యమంత్రిగారు ఇదే సభలో చెప్పారు. అది ఆలోచించండి. కొత్త భూసేకరణ చట్టం 2013లో వచ్చింది. చట్టం దేశంలో ఒకటే ఉంటుంది. కానీ మీరు ఇక్కడ జీ.ఓ.123 జారీ చేశారు. మనం సొంతంగా చట్టం చేసుకోవచ్చా? లీగల్ కాంప్లికేషన్స్ ఏమైనా వస్తాయేమో చూడండి. కాంట్రాక్టర్లు, ఏజన్సీలు ముందుకు రావడం లేదని అంటున్నారు. జీ.ఓ.146ని జారీ చేశారు. ఆ జీ.ఓ. ప్రకారం నవంబర్ చివరికల్లా కాంట్రాక్టర్స్ వాళ్ల క్లెయిమ్స్ చెప్పాలి. డిసెంబర్ పోయింది, జనవరి, ఫిబ్రవరి, మార్చిలో కూడా కంటిన్యూగా రెవ్యూ చేశారు అధికారులతో, బ్లాక్‌లిస్టులో పెడతామని హెచ్చరించినా వాళ్లు వినలేదు. కాంట్రాక్టర్లు చెప్పినట్లుగా ఇరిగేషన్ ప్రాజెక్టులు కట్టవలసిన అవసరం పరిస్థితి ఏమిటి? టెక్నికల్ సమస్యలుంటే కన్‌స్ట్రక్టివ్‌గా చేయండి, మేమూ సపోర్టు చేస్తాం. కానీ బ్లాక్ మెయిలింగ్, డిలే ట్యాక్టిక్స్, ఇంటెన్షనల్‌గా కొంతమంది కాంట్రాక్టర్లు చేస్తున్నారు. గతంలో స్పిల్‌వే మీద, మోడ్రనైజేషన్ పనుల మీద విజిలెన్స్ ఎంక్వైరీ అయింది, సంబంధిత కాంట్రాక్టర్ల నుంచి ఏడు కోట్లు రికవరీ చేయమని చెప్పడం జరిగింది. అలాంటి పనులు చేసిన చాలా మందికి అవార్డులు ఇచ్చేస్తున్నారు. వర్క్ రాకపోతే కోర్టులలో పిటిషన్లు వేస్తున్నారు. ఇప్పుడు వాటి జోలికి పోవడం లేదు. ఇరిగేషన్ విషయాల మీద చర్చ వచ్చినపుడు మాట్లాడతాను. అటువంటి వాతావరణం బయట ఉంది.

కొత్త సభ్యులు సతీష్‌గారు మాట్లాడుతూ మేమేదో నిర్వీర్యం చేసినట్లుగా చెబుతున్నారు. 60సంవత్సరాలలో ఏమి చేశారని అడుగుతున్నారు, ఇప్పుడు ఆ ఫీలింగ్ వద్దు. శ్రీశైలం ప్రాజెక్టు మీరే కట్టారు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు మీరే కట్టారు, అన్నీ మీరే కట్టారులెండి. అయ్యా, ఇప్పుడు ప్రజలు మిమ్మల్ని ఎన్నుకున్నారు, మంచిగా చేయండి, మా సలహాలు తీసుకోండి. అంతేగానీ మొత్తం నిర్వీర్యం అయిపోయింది, అసలేమీ లేదు, కాంగ్రెస్ వాళ్లు ఖతం చేశారు, మేము వచ్చి మొత్తం మొదలు పెడుతున్నాం అని చెప్పడం కరెక్టు కాదు. ఎవరైతే తెలంగాణాని అడ్డుకున్నారో, ఏ కాంట్రాక్టర్ల లాబీయింగ్ ఉందో, అదే కాంట్రాక్టర్లకు పనులు ఇచ్చారు ఇప్పుడు. ఎవరైతే తెలంగాణాని అడ్డుకున్నారో వాళ్లదే రాజ్యం.

(అంతరాయం)

శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్షా, గౌరవనీయులైన యల్‌ఓపి గారు కొన్ని సలహాలు ఇచ్చారు. ప్రతి నెలా రెవ్యూ చేయాలని చెప్పడం జరిగింది. డిపార్టుమెంటు ఇప్పటికే చాలా నిర్ణయాలు తీసుకున్నది. వీటిని పూర్తి చేయాలంటే రొటీన్‌గా కాకుండా, ఇప్పుడున్న పద్ధతిలో ఇవి పూర్తి కావనే విషయాన్ని ప్రభుత్వం గ్రహించిన తర్వాత చాలా విధానపరమైన మార్పులు తీసుకొచ్చాం. ఇంజనీర్లను రెవ్యూ చేస్తే ఏజన్సీల పేరు చెబుతారు, ఏజన్సీలను రెవ్యూ చేస్తే ఇంజనీర్ల పేరు చెబుతారు. అందుకే ఈ పెండింగు ప్రాజెక్టులను పూర్తి చేయాలని ప్రతి నెలా ఏజన్సీలను, ఇంజనీర్లను, అడ్వయిజర్లను, ప్రిన్సిపల్ సెక్రటరీ అందరమూ కూర్చొని.. మీ టార్గెట్ ఎంత చెప్పారు, ఎంత చేశారు, ఎందుకు డిలే అయింది తెలుసుకుంటూ, across the table ఇంజనీర్లను, ఏజన్సీలను కూర్చోబెట్టి మాట్లాడుతున్నాం. ఏదో ఏజన్సీలంటే వాళ్లు సబార్డినేట్లని, ఇంజనీరంటే బాస్ అనీ కాకుండా అందరమూ ఒక టీముగా, అందరమూ కలిస్తేనే పని అవుతుందని వాళ్లను కూర్చోబెట్టి, ప్రతి నెలా మొత్తం డిపార్టుమెంటు కూర్చొని, సెక్రటేరియట్ ఆఫీసర్స్ కూర్చొని మొత్తం రెవ్యూ చేస్తున్నాం. If it is pending in Secretariat, let us do it immediately అని చెబుతున్నాం. Monthwise target పెట్టుకుని రెవ్యూ చేస్తున్నాం. అంతేగాకుండా ప్రతి 15రోజులకోసారి జిల్లా కలెక్టర్లతో రెవ్యూ చేస్తున్నాం. గ్రౌండ్ లెవెల్‌లో భూసేకరణ సమస్య ఏమిటి? అటవీశాఖకి సంబంధించి సమస్య ఉందా? అని అడిగి తెలుసుకుంటున్నాం. మహబూబ్‌నగర్ జిల్లా పెండింగు ప్రాజెక్టులతోబాటు ఇతర పెండింగు ప్రాజెక్టులకు సంబంధించి అక్కడే కలెక్టర్, సి.ఇ., ఇతర ఇంజనీర్లను కూర్చోబెట్టి మేము ఇక్కడ సెక్రటేరియట్ నుంచి ప్రతి 15రోజులకోసారి రెవ్యూ చేస్తున్నాం.

**10.40 ఉ.** ప్రాజెక్టుల వివరాలు ప్రాంతాల వారీగా వాట్సప్ గ్రూపుల్లో పెడుతున్నాము. ప్రతిరోజూ ఇంజనీర్లు సైట్లమీద ఉన్నరా? అక్కడ ఏం పని జరుగుతుందనే విషయాన్ని తెలుసుకోడానికి వాట్సప్ గ్రూపులు కూడా ఏర్పాటు చేసి ఆ రకంగా కూడా మానిటరింగ్ చేసే ప్రయత్నం చేస్తున్నాము. టార్గెటెడ్ ప్రాజెక్టుల మీద మానీటర్ చేయడం కోసమని సచివాలయంలో ఉన్నటువంటి ముఖ్య కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి, సలహాదారు హోదాలలో గల అధికారులను ఒక్కొక్క ప్రాజెక్టుకి ఒక్కొక్క అధికారిని నియమించి టాస్క్‌ఫోర్స్ మాదిరిగా ఎప్పటికప్పుడూ మానీటర్ చేస్తున్నాము. ఇలాంటి ముఖ్యమైన ప్రాజెక్టుల అంశాలను రెవ్యూ చేయడానికి సాగునీటి శాఖాధికారులు మరియు అటవీ శాఖాధికారులు కలిపి ప్రతి సోమవారం మ.2.00గం.లకు అరణ్య భవనంలో సమావేశం అవుతున్నారు. రైల్వే జి.యం. గారితో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారితో రెవ్యూ పెట్టించి వాటిని పరిశీలిస్తున్నారు.

NHA కి సంబంధించిన అంశాలను చూస్తే, ఉదాహరణకు ఎల్లంపల్లిలో 20టిఎంసిల నీటిని నిలుపుకోవాలి రాయపట్నం బ్రిడ్జి పూర్తి కాకపోవడం వల్ల 10టిఎంసిల నీరు క్రిందకు వెళ్లిపోయింది. మొన్ననే గౌరవ మంత్రి గారైన శ్రీ తుమ్మల నాగేశ్వర రావు గారిని రెక్వెస్ట్ చేసి ఆ అంశాన్ని పరిశీలించి ఈరోజు రాయపట్నం బ్రిడ్జి పనులను యుద్ధప్రాతిపదికన నడిపిస్తున్నాము. ఈ జూలైలో అక్కడ 20టిఎంసిల నీటిని నిలుపుతాము. అలా ప్రభుత్వం తరపున

అన్ని రకాల బాధ్యతలు తీసుకుంటున్నాము. శాసనసభ్యుల, శాసనపరిషత్ సభ్యుల సహకారం, ప్రతిపక్షాల సహకారం, అందరి సభ్యుల సహకారం అడుగుతున్నాము. ఈరోజు మిషన్ కాకతీయ ఇంత బాగా చేయగలుగుతున్నామంటే మీరందరి సహకారం వల్లనే బాగా చేయగలుగుతున్నాము.

పెండింగ్ ప్రాజెక్టుల విషయంలో కూడా రైతుల ప్రయోజనాలు, రాష్ట్ర ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని పోదాం. ఈవెన్ ఏజెన్సీలకు కూడా మేము గట్టిగా చెబుతున్నాము. వాస్తవానికి కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టడం ఒక్కరోజు పని. కానీ, ప్రాజెక్టు పూర్తి కావాలి, ఒక లక్ష్యం నెరవేరాలనే ఉద్దేశ్యంతో తండ్లాడుతున్నాము గానీ చివరికి అనుకున్న సమయంలో పనులు పూర్తి కాకపోతే బ్లాక్ లిస్టులో పెట్టడం తప్పదు. అలాగే జీఓ నెం.146 ఇచ్చి Price escalation ఇచ్చి రమ్మని అంటే కూడా మాకిది గిట్టుబాటు కాదు, మేము రామని అంటున్నారు. మాకు కొత్త SSR ఇవ్వాలని కాంట్రాక్టర్లు అంటున్నారు. ఇంక ఇచ్చే సమస్య లేదని అనుకుంటున్నాము. ఈ సీజన్‌లో చేస్తరా, చెయ్యరా? అనేది చూస్తున్నాము. ఎందుకంటే ఇది working season, ఈ మూడు నెలల్లో పనులేమైనా పూర్తయితే జూలైకి నీరు వస్తుందని చూస్తున్నాము. జూలై లోపల ఎవరైతే చేయరో, ఖచ్చితంగా వారిని బ్లాక్ లిస్టులో పెట్టి కొత్త SSR అయినా ఫరవాలేదు. నాలుగు రూపాయలు ఎక్కువ ఖర్చయినా ఫరవాలేదు, వెనుకకు పోము. అవసరమైతే చర్యలు తీసుకోనైనా ముందుకు పోతాము. ఒకవేళ ఈ working season లో పనులు కాకపోతే, వచ్చే వర్షాకాలమైనా సరే జూలైలో టెండర్లు పిలుచుకొని మళ్లీ పనులు ప్రారంభించే దిశలో కూడా ముందుకు పోతాం.

గౌరవ సభ్యులు శ్రీ బలసాని లక్ష్మీనారాయణ గారు పాలెం ప్రాజెక్టు గురించి ప్రస్తావించారు. వారన్నట్లు అది పదివేల ఆయకట్టుకు నీరందించాల్సిన ప్రాజెక్టు. కానీ, క్రస్ట్ లెవల్‌కి గేట్లు పెట్టకపోవడం వల్ల కేవలం ఐదువేల ఎకరాలే సాగవుతున్నాయి. ఇప్పుడు గేట్లు పెట్టేటువంటి fabrication work మొదలయింది. ఈమధ్యనే గౌరవ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వర రావు గారు, నేను రెవ్యూ చేశాము. ఆ గేట్ల ప్రక్రియ విషయంలో కూడా కాంట్రాక్టరుకు గట్టిగానే చెప్పాము. ఖచ్చితంగా ఈ జూలై నాటికి గేట్లు పెట్టించి పూర్తిస్థాయిలో 10వేల ఎకరాలకి పాలెంవాగు క్రింద నీరందిస్తామని చెప్పి మీద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు కొన్ని సూచనలు చేశారు. ఉభయ సభలను ఉద్దేశించి ఏర్పాటు చేసే సమావేశం అంశాన్ని శాసనసభ సచివాలయ కార్యదర్శి గారికి మరియు గౌరవ సభాపతి గారికి కూడా చెప్పాం. ఒకవేళ ఆరకంగా పరిమిట్ చేస్తే ఆ రకంగా చేసుకుందాము. ఒకవేళ పర్‌మిట్ చేయలేకపోతే ముందు శాసనసభలో పూర్తి చేసుకొని, తరువాత శాసనపరిషత్తులో దానిమీద పూర్తిస్థాయిలో చర్చించుకుందాము. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమం జరిగిందే నీళ్లు, నిధులు, నియామకాల గురించి. అందులో నీళ్లు తెలంగాణ ప్రజలకి ఇవ్వాలనే ఒక సత్ సంకల్పంతో ఈ ప్రభుత్వం ముందుకు పోతుంది. మేము చేసే మంచి ప్రయత్నాన్ని మీకు, మీద్వారా తెలంగాణ యావత్ ప్రజానీకానికి వివరించాలని ప్రభుత్వం కోరుకుంటుంది. తప్పకుండా, రీఇంజనీరింగ్ మీద మొత్తం ప్రభుత్వం ఏ, ఏ కార్యక్రమాలు తీసుకుంటుంది. ఏ రకంగా వాటిని పూర్తి చేయబోతోంది. ఎంత ఆయకట్టుకు నీరందిస్తామనేది వివరిస్తాము.

మిస్టర్ ఛైర్మన్: ప్రశ్న నెం.1198(12) సభ్యుల కోరిక మేరకు వాయిదా వేయడమయింది. సభ్యులకి ఒక విషయం మనవి చేస్తున్నాను. ప్రశ్నోత్తరాల సమయం ఉ.10.00గం.ల నుండి ఉ.11.00గం.ల వరకు. ఇప్పటికే మొదటి ప్రశ్నకు 45నిమిషాలు గడిచిపోయింది. ఇంకా 15నిమిషాలు మాత్రమే మిగిలి ఉంది. దయచేసి సభ్యులు క్లుప్తంగా మాట్లాడితే ప్రశ్నలన్నీ పూర్తి చేసుకుంటాం. లేని పక్షంలో ఉ.11.00గం.లకు ప్రశ్నోత్తరాల సమయం పూర్తవుతుంది. దయచేసి ఈ విషయాన్ని సభ్యులు గమనించాలి.

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్ : అధ్యక్షా, కొన్ని సాంకేతిక ఇబ్బందుల వల్ల రూ.500కోట్లు ఖర్చుపెట్టాము. మిగతా రూ.600కోట్లు ఖర్చు పెట్టలేకపోయామని గౌరవ ఉప-ముఖ్యమంత్రి గారు అంటున్నారు. అందుకనే మిగిలినటువంటి రూ.600కోట్లను తక్షణమే carry forward చేసి 2016-17బడ్జెట్‌లో కేటాయించమని కోరుతున్నాను.

శ్రీ మహ్మద్ మహమూద్ ఆలీ : అధ్యక్షా, బ్యాలెన్స్‌గా ఉన్నటువంటి రూ.600కోట్లకు ఇంకొక రూ.800కోట్లను కలిపి రూ.1400కోట్లతో మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం కోసం ఖర్చు చేస్తున్నాము.

మిస్టర్ ఛైర్మన్ : ప్రశ్న నెం.1320(14) మరియు 1175(15) సభ్యుల కోరికమేరకు వాయిదా వేయడమైనది.

**పోలీసు బలగాల బలోపేతం మరియు ఆధునీకరణ**

ప్రశ్న నెం. 1318(16)

సర్వశ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు, కొంపల్లి యాదవరెడ్డి, ఎం.ఎల్.సి.లు, :- గౌరవనీయులైన హోంశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) రాష్ట్రంలోని పోలీస్ దళాన్ని పటిష్టపరచి, ఆధునీకరించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి;

ఇ) శాఖలోని ఖాళీ పదవులను భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం కూడా వాస్తవమేనా;

ఈ) అయితే, ఎప్పటిలోగా ఖాళీ పదవులను భర్తీ చేయడమవుతుంది?

గౌరవనీయులైన హోంశాఖ మంత్రి (శ్రీ నాయిని నర్సింహారెడ్డి):- అ) అవునండీ.

ఆ) పోలీస్ దళాన్ని పటిష్టపరచి ఆధునీకరించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల వివరాలను సభాసమక్షంలో ఉంచడమయింది.

ఇ) అవునండీ.

ఈ) పోలీస్ శాఖలోని వివిధ పదవులలో గల 10,269 ఖాళీలను భర్తీ చేసేందుకు నియామక ప్రక్రియ కొనసాగుతున్నది. ఈ సంవత్సరం చివరినాటికి పూర్తవగలదు.

**ANNEXURE TO LCQ NO.1318 (STARRED) QUESTION (B)**

1. Budget allocation to the police is aimed at delivery of world class police services in Hyderabad and rest of the State and to rebrand Hyderabad as a Safe and Smart City. A fully modernized Police Force in terms of man power, weaponry, mobility, communication has been provided for the budget.

2. Procurement of over 400 modern police fleet in the very first year of the formation of the State. These vehicles are deployed in modern patrolling system in the State capital and vehicles for al the police stations in the State were provided and connected with Dial 100 Control room.

3. Technical backbone and IT Infrastructure for Traffic Management and control of Organized Crime in Hyderabad and Cyberabad.

4. City wide CCTV surveillance system in Hyderabad and Cyberabad with video analytic connected over cable and wireless network connected to the command centre.

5. Community CCTV project has been started under the provisions of the Public Safety Measures (Enforcement) Act, in which the concept of safe colony and safer communities can be promoted for the emergence of a safe and smart city.

6. Citizen centric traffic enforcement and implementation of Integrated Traffic management system is under progress.

7. Cashless e-challan system in any State capital – first in the country.

8. Body worn cameras for transparent and acceptable enforcement of traffic laws and rules.

9. IT enabled apps for citizen services including emergency response and for issue of police certificates in cases of lost articles or documents.

10. Provision of funds under the Plan budget for the first time for construction of police stations and barracks.

11. Procurement of modern equipment and gadgets for the effective functioning of police force in law and order, crime prevention and also in the cyber crime policing.

12. People friendly policing and training and sensitization to all the police personnel at the cutting edge level.

13. Creating facilities for women in Police Stations. Women help-desk includes a reception centre run by women and a counseling centre with professional counselor and a legal advisor in each of the police stations.

14. Upgrading of Training Infrastructure in Telangana State Police Academy, Police Training Centres, City Training Centres, District Training Centres and Battalion Training Centres.

15. Doubling of ex-gratia to the deceased/ injured police personnel. Minimum Rs.40 lakhs and maximum Rs. 1 Crore with all other additional benefits for the family like housing, education and pay and pensionary benefits.

16. Telangana State Chief Minister's Medal for outstanding performance to 20 police personnel per annum with a cash award of Rs.5 lakh each which is highest in the country.

17. Provision of maintenance expenses to the police stations @ Rs.75,000/- pm per police Station in the Hyderabad and Cyberabad Commissionerates and @ Rs.50-25 thousand in District and rural Police Stations.

18. Construction/ upgrading of the Police Station buildings in Hyderabad and Cyberabad. Modernization of Reception areas and other areas interfacing with the people.

19. 24 storied police Head Quarter building in Banjara Hills, which will be the biggest in the country to house the Technology Fusion centre and a Technological Hub of the State Government.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, గౌరవ హోంమంత్రి వర్యులు ఇచ్చిన సమాధానంతో నేను సంతృప్తి చెందుతున్నాను. ప్రధానంగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత పెద్ద ఎత్తున ఈ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కె.చంద్రశేఖర రావు గారు మరియు హోంమంత్రి శ్రీ నాయిని నర్సింహారెడ్డి గారి నాయకత్వంలో పటిష్టమైన బందోబస్తు చేపట్టి పట్టణంలో శాంతిభద్రతలు చాలా చక్కగా కాపాడుతున్నారు. హైదరాబాద్ పరిధిలో ప్రతి యొక్క కార్యక్రమం బాగా అమలు జరుగుతోంది. అదేవిధంగా జిల్లాలలో గానీ, అంతర్రాష్ట్ర సరిహద్దులలో గానీ దొంగల బెడద చాలా ఉంది. కాబట్టి అక్కడ కూడా హైదరాబాద్ తరహా పటిష్టమైన బందోబస్తు, శాంతిభద్రతలు కాపాడాలని మీద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

**11.00 ఉ.** శ్రీ కొంపల్లి యాదవరెడ్డి(శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, మంత్రిగారి సమాధానం చాలా క్లుప్తముగా ఉంది. ఎందుకంటే ఈ శాఖలో మన ప్రభుత్వం వచ్చిన తర్వాత చాలా అంశాలను అంతర్జాతీయ స్థాయికి తీసుకుపోవడానికి మన ప్రభుత్వం కృషి చేస్తోంది. అయితే దీంట్లో రెండు, మూడు విషయాల గురించి మంత్రిగారి దృష్టికి తీసుకురాదలచుకున్నాను.

ఒకటి – పోలీస్ హెడ్ క్వార్టర్స్, TWIN TOWERS కి పునాది వేయడం జరిగింది. బిల్లులో కూడా దానికి కేటాయించారు. కాని, అవి అంత చురుకుగా జరుగుతున్నట్లు కనపడడం లేదు. దాని గురించి ఏమైనా వివరాలు చెప్పగలరా?

రెండవది – మనం పది వేల సిసి కెమెరాలను హైదరాబాద్ నగరంలో పెట్టడానికి నిర్ణయించామంటున్నారు. ఇప్పుడు లక్ష సిసి కెమెరాలు అంటున్నారు. అయితే ఈ లక్ష సిసి కెమెరాలకు సంబంధించి ఎగ్జిక్యూట్ చేయడానికి ఆర్డర్స్ ప్లేస్ చేశారా? అది ఎంత కాలంలో పూర్తవుతుంది? ఇతర దేశాలైన బ్రిటన్, ఆస్ట్రేలియా వంటి దేశాల నుండి అధికారులు వచ్చి, మన వ్యవస్థ గురించి ప్రశంసించి పోవడం జరిగింది. దానికనుగుణంగా ఇప్పుడు చేపట్టిన కార్యక్రమాలు చురుకుగా జరిగితే, లా అండ్ ఆర్డర్ పరిస్థితి బాగుంటే తప్పకుండా వృద్ధికి తోడ్పడుతుంది. కాబట్టి ఈ అంశాల మీద

మంత్రిగారు తొందరగా చర్యలు తీసుకుంటున్నారు. ఆ ప్రోగ్రెస్ చెబితే బాగుంటుందని నా అభిప్రాయం.

శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు : అధ్యక్షా, హైదరాబాద్‌లో పోలీస్ స్టేషన్స్ పెంచే ఆలోచన ఏమైనా ఉన్నదా? ప్రస్తుతం హైదరాబాద్‌లో 60 పోలీస్ స్టేషన్లే ఉన్నాయి. 1991 సంవత్సరంలో కంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్ తర్వాత కొత్త పోలీస్ స్టేషన్స్‌లేవి రాలేదు. ఇక్కడ హైదరాబాద్‌లో పోలీస్ స్టేషన్స్ డిఫరెంట్‌గా ఉన్నాయి. కొన్ని చిన్నగా, కొన్ని పెద్దగా ఉన్నాయి. క్రైమ్ రేట్ కొన్నింటిలో తక్కువగాను, కొన్నింటిలో ఎక్కువగాను ఉన్నాయి. కానీ అన్ని పోలీస్ స్టేషన్స్‌లో ఉన్న సిబ్బందికి మాత్రం ఒక్కటే యూనిఫాం ఉంది. అలా కాకుండా ఎక్కడైతే క్రైమ్ రేట్స్ ఎక్కువగా ఉంటుందో, అక్కడ సిబ్బందిని ఎక్కువగా పెట్టేసి, చిన్నగా ఉన్న పోలీస్ స్టేషన్స్‌లో తక్కువ సిబ్బందిని నియమిస్తే కట్టుదిట్టంగా పని చేసే అవకాశముంటుంది.

మన దగ్గర పోలీస్ స్టేషన్‌లో ఒక ఇన్‌స్పెక్టర్, ఒక అడిషనల్ ఇన్‌స్పెక్టర్, నలుగురు సబ్ ఇన్‌స్పెక్టర్స్ ఉంటారు. ముంబాయిలో ఒక పోలీస్ స్టేషన్‌లో ఒక సీనియర్ ఇన్‌స్పెక్టర్, నలుగురు సబ్ ఇన్‌స్పెక్టర్స్, ఆరుగురు అడిషనల్ ఇన్‌స్పెక్టర్స్, 26 మంది యస్ఐలు ఉంటారు. మనకు వాళ్లకు చాలా వ్యత్యాసం కనబడుతుంది. కాబట్టి లా అండ్ ఆర్డర్ ఇంకా కట్టుదిట్టంగా ఉండాలంటే పోలీస్ స్టేషన్స్‌ను బలోపేతం చేయాలి. ఇంతకు ముందు నా మీద ఒక ఇన్‌స్పెక్టర్ కామెంట్ చేయడం జరిగింది. ఒత్తిడి వల్ల బిపి ఎక్కువై ఆ విధంగా వాళ్లు ప్రవర్తించి ఉంటారని నేను అనుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : ప్రధాన ప్రశ్న కంటే, అనుబంధ ప్రశ్న మీద చాలా పెద్దగా ఉన్నది.

శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు : అధ్యక్షా, కొత్త పోలీస్‌స్టేషన్లు నిర్మించడానికి ప్రయత్నం చేస్తారని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ నాయిని నర్సింహా రెడ్డి : అధ్యక్షా, ప్రభుత్వం పోలీస్ శాఖను పటిష్టపరచడానికి అనేక చర్యలు తీసుకుంటోంది. రాష్ట్రంలో ప్రపంచ స్థాయి పోలీస్ సేవలు అందించడానికి హైదరాబాద్‌ను Safe and Smart సిటీగా తీర్చిదిద్దాలనే ప్రధాన లక్ష్యంతో బడ్జెట్ కేటాయింపులు జరుగుతున్నాయి. నేరాల నివారణకు విజిబుల్ పోలీస్ సమర్థవంతంగా పనిచేయాలి. అలాగే నేరం జరిగిన వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోగలగాలి. కాబట్టి mobility చాలా అవసరం. ఈ ఉద్దేశ్యంతోనే వివిధ ఉపకరణాలతో ఆధునీకరణ సాంకేతికతో కూడిన బ్రాండెడ్ వాహనాలను, బ్లూ కోల్ట్ మోటార్ సైకిళ్లను రాష్ట్రం ఆవిర్భావమైన వెంటనే కొని హైదరాబాద్, సైబరాబాదులో కేటాయించడం జరిగింది.

వాటిని వెంటనే రాష్ట్రంలోని ప్రతి పోలీస్‌స్టేషన్‌కు వాహనాలు, సుమోలు కేటాయించడం జరిగింది. అలాగే నెం.100ను కంట్రోల్ రూంతో అనుసంధానం చేయడం జరిగింది. ప్రతి పోలీస్‌స్టేషన్‌కు వాహనాలివ్వడం 62 ఏళ్ల చరిత్రలో మొట్టమొదటిసారిగా తెలంగాణ ప్రభుత్వం చేసిందని, మీ అందరికి మనవి చేస్తున్నాను. అదేవిధంగా అనేక ఆర్గనైజ్డ్ నేరాలను అదుపు చేయడానికి మరియు ట్రాఫిక్ నివారణ కొరకు టెక్నికల్ బ్లాక్ బోన్, ఐటి పరిజ్ఞానం ఉపయోగిస్తున్నాం. ఇప్పటికే హైదరాబాద్, సైబరాబాద్ ట్రాఫిక్ e-challanలను ఏకీకృతం చేస్తూ ఆన్‌లైన్ చేయడం జరిగింది. దీనివల్ల అనేక లాభాలున్నాయి. ఇది నేర పరిశోధనలో కూడా ఉపయోగపడుతుంది.

ట్రాఫిక్ మేనేజ్‌మెంట్‌లో మనదేశంలో మొట్టమొదటిసారిగా హైదరాబాద్‌లో సైబర్ బ్యాండ్‌లతో cashless e-challanల పద్ధతిని ప్రవేశ పెట్టాం. పారదర్శకత కొరకు సిబ్బందికి body worn కెమెరాలు ప్రవేశ పెట్టాం. హైదరాబాద్, సైబరాబాద్‌లో పూర్తిగా video analoguesతో కూడిన వైర్‌లెస్ నెట్‌వర్క్‌తో కమాండ్ సెంటర్‌కు కనెక్ట్ చేస్తూ, సిసి నిఘా పద్ధతిని ఏర్పాటు చేసే ఉద్దేశ్యంతో, ఈ నెలలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో మొత్తం సిటీలో లక్ష సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది.

అంతేకాకుండా Public Safety Measures Enforcement Act ప్రకారం కమ్యూనిటీ సిసిల ప్రాజెక్టును

కూడా మొదలు పెట్టడం జరిగింది. రూ.350 కోట్ల అంచనాలతో అధునాతన ఇంటిగ్రేటెడ్ పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను, సిటీ పోలీస్ కమిషనరేట్‌ను ప్రధాన కార్యాలయంలోని బంజారాహిల్స్‌లో నిర్మిస్తున్నాం. దీనిని 24 అంతస్తులతో ఎ-బ్లాక్, 18 అంతస్తులతో బి-బ్లాక్, 3 అంతస్తులతో సి-బ్లాక్ మరియు 2 అంతస్తులతో డి-బ్లాక్ అనే నాలుగు బ్లాక్‌లను కలిగి టెక్నాలజీ హబ్‌గా ఉంటుంది. ఈ సెంటర్‌లో రాష్ట్రం మొత్తంగా ట్రాఫిక్ వ్యవస్థను అనుసంధానం చేయబడుతుంది. Crime and criminals integrated, database integrated intelligence వ్యవస్థ, అత్యాధునిక ఇంటిగ్రేటెడ్ కమ్యూనికేషన్ వ్యవస్థలో ప్రపంచంలోనే సాంకేతికతను కలిగి ఉంటుంది.

24 నెలల్లో నిర్మాణం పూర్తయ్యేటట్లు చూస్తాం. ఇది మొత్తం పది జిల్లాలకు కనెక్టివిటి ఉంటుంది. ఎక్కడ ఏ నిమిషంలో ఏమి జరిగినా, ఈ కమాండింగ్ కంట్రోల్‌కు సమాచారం వచ్చేటట్లుగా కట్టుదిట్టమైన పద్ధతి ఏర్పాటు చేసి, ప్రపంచంలో ఉన్నటువంటి పద్ధతిని, మొట్టమొదటిసారి మన హైదరాబాద్‌లో నిర్మించడం జరుగుతోంది. పోలీస్ సర్టిఫికేట్లను పొందుటకు, పోయిన వస్తువుల డాక్యుమెంట్ల సేకరణ కొరకు, ఎమర్జెన్సీ రెస్పాన్స్ మరియు పౌరులకు మరింత సులువుగా పోలీస్ సేవలు అందించేందుకు ఐటీ అథారిటి ప్రవేశ పెట్టాం. హైదరాబాద్, సైబరాబాద్ మరియు రాష్ట్రంలోని ఇతర పోలీస్‌స్టేషన్లకు కూడా పోలీస్‌స్టేషన్ బిల్డింగ్‌లలో reception area, ఇతర సదుపాయాలు ఉండేటట్లు, అప్‌డేట్ చేయుటకు, అవసరమైన చోట నూతన భవనాలను నిర్మించడం జరుగుతోంది.

వరంగల్‌లో పోలీస్ కమిషనరేట్‌ను ఏర్పాటు చేశాం. అలాగే మహిళా పోలీస్‌స్టేషన్లో కావాల్సిన మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నాం. ప్రతి పోలీస్‌స్టేషన్‌లో women help desk, మహిళలచే నడుపబడే రిసెప్షన్ సెంటర్లు, ప్రొఫెషనల్ కౌన్సిలర్స్, లీగల్ అడ్వైజర్లతో కూడిన కౌన్సిలింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నాం. అలాగే మన ప్రభుత్వం హైదరాబాద్, సైబరాబాద్‌లో షీ-టీమ్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. వీటిని రాష్ట్రంలోని ఇతర పట్టణాలకు, నగరాలకు కూడా విస్తరింప చేసేటట్లు తగిన చర్యలు తీసుకుంటోంది. పోలీస్ అకాడమీ, పోలీస్ ట్రైనింగ్, జిల్లా ట్రైనింగ్ సెంటర్లలో ట్రైనింగ్ సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నాం.

ఉగ్రవాదులు, తీవ్రవాదుల అసాంఘిక శక్తులతో గాయపడిన మరియు చనిపోయిన పోలీస్ అధికారులకు, సిబ్బందికిస్తున్న పరిహారం (ex-gratia) ను దేశంలో ఎక్కడ లేని విధంగా గణనీయంగా పెంచడమే కాకుండా, వారి కుటుంబాలకు హౌసింగ్, విద్య మరియు తదితర ఇతర సదుపాయాలు కల్పించడం జరుగుతోంది. ఇట్టి విషయంలో హోంగార్డ్‌లకు కూడా పరిహారం చెల్లించుటకు ఉత్తర్వులివ్వడం జరిగింది. హోంగార్డ్‌లు చనిపోతే, రూ.30 లక్షలు, PC నుండి ASI వరకు రూ.40 లక్షలు, SI నుండి CI వరకు రూ.45 లక్షలు, DSP నుండి Additional SP వరకు రూ.50 లక్షలు, IAS అధికారులకు కోటి రూపాయలు ఇవ్వడం జరుగుతుందని, నేను మనవి చేస్తున్నాను.

ఉత్కృష్ట సేవలు అందించిన పోలీస్ సిబ్బందికి, అధికారులకు ప్రతి సంవత్సరం ఇరవై మందికి ఒక్కొక్కరికి రూ.5 లక్షలు పారితోషకంతో కూడిన చీఫ్ మినిస్టర్ మెడల్ ఇస్తున్నాం. ఈ పారితోషికం దేశంలోనే ప్రప్రథమమైనది. గరిష్టమైనది. అదేవిధంగా ఇప్పటికే 1,501 పోలీస్ కానిస్టేబుల్స్, 531 యస్ఐ పోస్టుల నియామకానికి నాలుగు నోటిఫికేషన్లు ఇవ్వడం జరిగింది. ఈ రిక్రూట్‌మెంట్ ప్రక్రియ ఈ సంవత్సరం చివరి వరకు పూర్తవుతుంది. 60 సంవత్సరాల కాలంలో ప్రప్రథమంగా సివిల్ పోలీస్ ఫోర్స్‌లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ప్రవేశ పెట్టడం జరిగింది. యస్ఐ పోస్టులకు గరిష్ట వయో పరిమితి నాలుగు సంవత్సరాలు పెంచడం జరిగింది. మొదట 3 సంవత్సరాలిచ్చాం, తరువాత విద్యార్థి సంఘాల విజ్ఞప్తి మేరకు, జనాభా లెక్కల ప్రకారం ఈ సంవత్సరం జులై మాసం 1వ తేదీన పరిగణలోకి తీసుకోవల్సి ఉన్న కారణంగా నిరుద్యోగులందరికీ, ఇబ్బంది కలుగకుండా మరొక నాలుగు

సంవత్సరాలు పెంచడం జరిగింది. అలాగే కానిస్టేబుల్ పోస్టులకు గరిష్ట వయో పరిమితి 3 సంవత్సరాలు పెంచాం. పోలీస్ శాఖలలోని కొన్ని బ్రాంచ్‌లలో ఇంకా రాష్ట్ర స్థాయి ఉద్యోగుల విభజన ప్రక్రియ పూర్తి కావల్సి ఉంది.

కమలనాథన్ కమిటీ రిపోర్ట్ ఇంకా పూర్తి కాలేదు కాబట్టి, విభజన పూర్తయిన వెంటనే మిగిలిన ఖాళీలలో నియామకాలు జరుపుతామని తెలియజేస్తున్నాను. అదేవిధంగా పోలీస్‌స్టేషన్స్ ఎక్కడెక్కడ అవసరమున్నాయో, అక్కడ కొత్త పోలీస్‌స్టేషన్ల నిర్మాణం చేయాలనే విధంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీని గురించి మా ఎంఎల్‌ఏలు అందరూ రిక్వెస్ట్ చేస్తున్నారు. ఎక్కడైతే లా అండ్ ఆర్డర్ అదుపులో ఉంటుందో, ఎక్కడైతే శాంతి ఉంటుందో అక్కడ అభివృద్ధి ఉంటుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొట్టమొదటిసారి గౌరవ ముఖ్యమంత్రి గారు అధికారులను పిలిపించి "నాకు లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ కావాలి, మత సామరస్యం కాపాడబడాలి, దానికోసం మీకేమి కావాలని" అడగడం జరిగింది.

అందుకు అధికారులు రూ.350 కోట్లు కావాలంటే, ఒక్క నిమిషంలోనే శాంక్షన్ చేసి ముఖ్యమంత్రి గారు ఇవ్వడం జరిగింది. ఆయనకు మేము ధన్యవాదాలు తెలుపుతున్నాం. ఆయన యొక్క చొరవ వల్ల లా అండ్ ఆర్డర్ వంద శాతం అదుపులో ఉంది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన 21 నెలల్లో ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మా పోలీస్ సిబ్బంది కష్టపడడం జరిగింది. పోలీస్‌లు, ప్రజలు కలిసుంటే శాంతి భద్రతలు విజయవంతమవుతాయనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాలు తీసుకున్నామని చెబుతూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, చాలా ముఖ్యమైన విషయం ఏమిటంటే, మోడ్రనైజేషన్‌లో డార్క్ నెట్, డీప్ నెట్‌కి సంబంధించినవి కొన్ని తీవ్రవాదులు ఉపయోగిస్తున్నారు. మన దగ్గర కమాండ్ కంట్రోల్ పద్ధతి ఉన్నప్పటికీ, వారు TOR (The Onion Router) అనే నెట్‌వర్క్ టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు. దాంతో హిడెన్ వెబ్‌లోకి వెళ్లితే అసలు వారు దొరికే ప్రసక్తి ఉండదు. మన పోలీసులు కూడా చాలా చురుకుగా ఉన్నప్పటికీ, దానికోసం మీరు నెట్‌వర్క్ కరెక్టుగా చేయవలసి ఉంది. ఇంటర్‌నెట్‌లో ఈ డార్క్ నెట్, డీప్ నెట్ వల్ల ఇటీవల పట్టుబడిన అనేక మంది ద్వారా ఈ సిస్టమ్‌లో వచ్చిందని గౌరవ హోం శాఖ మంత్రి గారికి నేను మనవి చేస్తున్నాను.

తెలంగాణ వచ్చిన 21 మాసాలలో మీకు బ్రహ్మాండమైన లా అండ్ ఆర్డర్ ఉన్నా వీణవంకలో జరిగిన సంఘటన చాలా బాధకరమైనటువంటి విషయం. డిసెంబర్ 14న వరంగల్ జిల్లా వీణవంకలో ఇద్దరు గిరిజన అమ్మాయిలు అదృశ్య మయ్యారు. దయచేసి ఇటువంటి సంఘటనలు జరగకుండా చూసుకోండి. పోలీస్‌కి నైతిక మద్దతు ఇవ్వడానికి కూడా మేము సిద్ధమే కానీ, at the same time, friendly police అంటే ఫిర్యాదు ఇచ్చినామెను వీణవంక పోలీస్‌స్టేషన్‌లో తెల్లవారు జామున 3 గంటల వరకు కూర్చోబెట్టడం మంచిది కాదు. ఇంటర్‌నెట్‌లో ఉండే ఇటువంటి డార్క్ నెట్, డీప్ నెట్ మీద ఇంకా టెక్నాలజీ పెంచవలసిన అవసరముంది. దయచేసి ఇటువంటి అనర్థాలు జరుగకుండా తగిన చర్యలు తీసుకుంటారని మీ ద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

శ్రీ నాయిని నర్సింహా రెడ్డి : అధ్యక్షా, టెక్నాలజీ, surveillance, ఇంటలిజెన్స్‌లో ఇప్పటికీ జరుగుతూనే ఉంది. టెర్రరిస్టులు ఏ విధంగా కొత్త కొత్త టెక్నాలజీని అవలంభిస్తున్నారో, వాటిని కనిపెట్టి, దానికి ఇంకా పై ఎత్తుగడలు వేసే విధంగా మన పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. మన దగ్గర ఉన్నటువంటి పోలీస్ సామర్థ్యం భారతదేశంలో ఎక్కడా లేదని రుజువైతున్నది. కాబట్టి, మన తెలంగాణ పోలీసులు, మీరు చెప్పినటువంటి వాటి మీద సర్వే నిఘా పెట్టి, అధునాతమైన పద్ధతిని ఇక్కడికి తీసుకొచ్చే విధంగా లా అండ్ ఆర్డర్ నిర్వహించగలుగుతున్నాం. మీరు చెప్పిన సంఘటనలు చాలా దురదృష్టకరమైనవి. అటువంటివి జరగకుండా, కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని, సంబంధిత అధికారులను కఠినంగా శిక్షిస్తామని మనవి చేస్తున్నాను.

### బ్రాహ్మణ సమాజానికి ఆర్థిక సహాయ సంస్థ ఏర్పాటు

ప్రశ్న నెం.1121 (17)

శ్రీ ఎన్. రామచంద్ర రావు ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన గృహ నిర్మాణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలోని బ్రాహ్మణ సామాజిక వర్గం కోసం ఆర్థిక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా;

ఆ) ఖజానా ద్వారా అర్చకులకు వేతనాలు చెల్లించేందుకు తీసుకున్న చర్యలు ఏమిటి;

ఇ) అర్చకుల యొక్క ఇతర సమస్యల పరిష్కారం కోసం తీసుకున్న చర్యలు ఏమిటి?

గౌరవ గృహ నిర్మాణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి):- అ) అవునండీ. ఈ విషయానికి సంబంధించిన అభ్యర్థన ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

ఆ) అర్చకులు, ఇతర ఆలయ ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులు కారు. అందువల్ల, ఖజానా ద్వారా వారి వేతనాలు చెల్లించే ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) ప్రభుత్వం 06-06-2015 తేదీ గల, రెవెన్యూ (దేవాదాయ.I) శాఖ, జి.ఓ.ఆర్.టి.నెం.262 ద్వారా అర్చకులకు, ఇతర ఆలయ ఉద్యోగులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ 04-02-2016 తేదీన తమ నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. ఇది పరిశీలనలో ఉంది.

శ్రీ యన్. రామచంద్ర రావు : అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలోని బ్రాహ్మణ సామాజిక వర్గం ఆర్థికంగా చాలా వెనుకబడి ఉన్నారు. తెలంగాణ ఉద్యమం నడుస్తున్నప్పుడు యావత్ అర్చక సామాజిక వర్గం తెలంగాణ రాష్ట్రం రావాలని ఆలయాలలో పూజలు చేయడం జరిగింది. అటువంటి సామాజిక వర్గం తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత రోడ్డు మీదకు వచ్చి సమ్మె చేసేటటువంటి పరిస్థితి వచ్చింది. ఈ సమ్మె వల్ల రాష్ట్రంలోని కొన్ని ఆలయాలు మూసివేయడమైనది. వారికి వచ్చే ఆదాయం జి.ఓ.నెం.77 ప్రకారం అర్చకుల జీతం రూ.4,000/- అలాగే దీప నైవేద్యం రూ.2,000/-. ఇందులో కేవలం రూ.4,000/- మాత్రమే వారికి వస్తుంది.

ఇప్పుడున్నటువంటి ఆర్థిక పరిస్థితుల్లో వచ్చే రూ.4,000/- లతో వారు ఏ విధంగా జీవనం సాగిస్తారు. కాబట్టి వారి కుటుంబానికి హెల్త్ కార్డు, కళ్యాణ లక్ష్మీ పథకం వంటివి కల్పించాలని కోరుతున్నాను. చాలా ఇళ్లలో వారు పెళ్లిళ్లు చేశారు, కానీ వారి ఇళ్లలో పెళ్లిళ్లు చేసుకోవడానికి చాలా కష్టమైన పరిస్థితి ఉన్నది. కాబట్టి వారికోసం కొంత అమౌంటు ఈ కార్పొరేషన్ ద్వారా ఇస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అలాగే డబుల్ బెడ్రూం పథకం గానీ, ఇతర అనేక ప్రభుత్వ పథకాలలో గానీ, ఈ యొక్క బ్రాహ్మణ సామాజిక వర్గానికి కూడా extend చేస్తే బాగుంటుందని, మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**11.20 ఉ.** శ్రీ పి.సతీష్ కుమార్: అధ్యక్షా, భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఇన్ని సంవత్సరాల తరువాత, అన్ని కులాలు, మతాలు, వర్గాలకు అలాగే అన్ని ప్రాంతాలకు ఈ ప్రభుత్వం సమన్యాయం చేస్తున్నందుకు నేను అభినందనలు తెలుపుతున్నాను. ప్రత్యేకంగా చెప్పాలంటే బ్రాహ్మణుల సంక్షేమం కొరకు, వారి అభివృద్ధి కొరకు బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం చాలా హర్షనీయమైన విషయం. గతంలో ఏ ప్రభుత్వాలు, ఏ ముఖ్యమంత్రి కూడా ఓట్లు, సీట్లను దృష్టిలో పెట్టుకుని, అల్ప సంఖ్యాకులైన బ్రాహ్మణులను కనీసం మనుషులుగా కూడా గుర్తించని సందర్భంలో, మన గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్‌గారు... బ్రాహ్మణులు కూడా మనుషులే, వారు గౌరవంగా బ్రతకాలి, వారి సంక్షేమం గురించి ఆలోచించాలని చెప్పిన గొప్ప వ్యక్తి. గతంలో ఒక ముఖ్యమంత్రి ట్రేడ్ మార్క్ ఉద్యమం తీసుకువచ్చి బ్రాహ్మణులకు ఇతరుల మధ్య విభేదాలు సృష్టించి, చిచ్చు పెట్టారు. మరొక ముఖ్యమంత్రిగారు వచ్చి, సీలింగ్ పేరు మీద బ్రాహ్మణుల భూములు గుంజుకున్నారు.

ఇంకొక ముఖ్యమంత్రిగారు వచ్చి పట్వారీ వ్యవస్థను రద్దు చేసారు.

ఈ రోజు మన ముఖ్యమంత్రి కెసిఆర్‌గారు బ్రాహ్మణులను దృష్టిలో పెట్టుకుని, వారి సంక్షేమం కొరకు బ్రాహ్మణ పరిషత్ ఏర్పాటు చేసి, వారి అభివృద్ధికి పాటుపడుతున్నందుకు మొత్తం బ్రాహ్మణ సమాజం కృతజ్ఞులుగా ఉంటుందని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. అలాగే అర్చకులకు ట్రెజరీ నుండి జీతాలు చెల్లించే విషయం పునరాలోచించాలని మనవి చేస్తున్నాను. మన ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వేలో 96% బ్రాహ్మణులు కటిక దరిద్రాన్ని అనుభవిస్తున్నారని ఒక చేదు నిజం బయటపడింది. దానిని దృష్టిలో పెట్టుకుని ఎస్.సి., ఎస్.టి.ల కొరకు ఏ విధంగా పథకాలు చేపడుతున్నారో, బ్రాహ్మణుల కొరకు డబుల్ బెడ్ రూం ఇళ్లు కానివ్వండి, పెన్షన్ స్కీంలు కానివ్వండి, ఇతర సంక్షేమ పథకాలు కానివ్వండి, వాటిని కూడా బీద బ్రాహ్మణులకు అందేవిధంగా ప్రభుత్వం చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ సభావత్ రాములు నాయక్ (నామినేటెడ్): అధ్యక్షా, బ్రాహ్మణ సంక్షేమం గురించి మాట్లాడేందుకు నాకు అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు. గిరిజనులకు సంబంధించి కొన్ని దేవాలయాలు ఉన్నాయి. అక్కడ ధూపదీప నైవేద్యాలకు ఇబ్బందిగా ఉంది. గిరిజన దేవాలయమైన సేవాలాల్ మహారాజ్ గుడిలో వారు పనిచేస్తున్నారు. ప్రభుత్వం నుండి వారికి ఎటువంటి సహకారం అందడం లేదు. మిగతా దేవాలయాలతో సమానంగా ధూప, దీప, నైవేద్యాలు సమకూరే విధంగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ ఆలి షబ్బీర్: అధ్యక్షా, మీ ద్వారా ఎండోమెంట్స్ మినిస్టర్‌గారిని నేను కోరేది ఏమిటంటే ఈ ధూప,దీప నైవేద్యం పథకం గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో మొదలుపెట్టాము. చాలా గ్రామాలలో దేవాలయాలలో దీపం పెట్టేవారు కూడా లేరు. అక్కడ సరిగా పూజలు జరగడం లేదనే ఆలోచనతో మొదట రూ.2,500, తరువాత రూ.4,500వరకు పెంచాము. కొత్త జి.ఓ.లో రూ.6,000 చేసారని విన్నాం. కానీ ఇప్పటివరకు రూ.6,000 ఎవరికీ అందడం లేదు.

తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత పూజచేసే పండితులు ఎంతోమంది ఆశగా చూస్తున్నారు. వారికి ఇతర కాంట్రాక్ట్ ఉద్యోగులకు, ఔట్‌సోర్సింగ్ వారికి ఇచ్చినట్లుగా మినిమం పదివేలకు తక్కువ కాకుండా ఇవ్వాలి. రెండవ విషయం దాదాపు 16,17 దేవాలయాలకు సంబంధించి పూర్తి వివరాలతో మీకు సమర్పించడం జరిగింది. కాబట్టి ఈ బడ్జెటులో common good fund నుండి గాని, లేక ప్రభుత్వ హెడ్ నుండి గాని వారికి సహాయం అందించండి. మీరు ఏమి చెబుతున్నారంటే పెద్దపెద్ద దేవాలయాలు అన్నీ ఆంధ్రాకు పోయినాయి, మన దగ్గర ఉన్న దేవాలయాలకు డబ్బులు లేవని అంటున్నారు. ప్రభుత్వం నుండి కొంత గ్రాంట్‌గా తీసుకోండి. ఆ డబ్బుతో దేవాలయాల మరమ్మతులుగాని, వాటి అభివృద్ధికిగాని ఉపయోగించండి. పూజారులకు మినిమం రూ.10,000లకంటే పైన శాలరీ ఇవ్వాలని నేను మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు ఎన్. రామచంద్రరావుగారు, సతీష్‌కుమార్‌గారు, ఎల్.ఓ.పి.గారు, రాములు నాయక్‌గారు బ్రాహ్మణ ఆర్థిక సంస్థ గురించి మాట్లాడారు. అగ్రవర్ణ పేద బ్రాహ్మణులను ఆదుకోవాలని వారు ముఖ్యమంత్రిగారికి మెమొరాండం ఇవ్వడం జరిగింది. రూ.150 కోట్లతో ఒక నిధిని ఏర్పాటు చేయాలని, ప్రతి జిల్లా కేంద్రంలో మూడు ఎకరాల భూమిని ఇచ్చి, వసతి కల్పించాలని, ఆరోగ్యశ్రీ, రెండు పడక గదుల ఇళ్లు, కళ్యాణ లక్ష్మి పథకం నిరుపేదలైన బ్రాహ్మణులకు వర్తింపజేయాలని వారు కోరడం జరిగింది. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు అధికారులతో చర్చలు జరుపుతున్నారని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

అదే విధంగా అర్చకులకు ప్రభుత్వ ఖజానా నుండి జీతభత్యాల చెల్లింపు గురించి దేవాలయాల్లో పనిచేస్తున్న అర్చకులు, తదితర సిబ్బంది అవసరం మేరకు దేవస్థానం

కమిటీ నియమించడం జరుగుతుంది. ఆ విధంగా నియమించబడ్డ వారు మాత్రమే ప్రభుత్వ సిబ్బందిగా గుర్తించబడతారు. మిగిలిన వారికి ప్రభుత్వ ఖజానా నుండి జీతాలు చెల్లించడం సాధ్యం కాదని తెలియజేస్తున్నాను. అర్చకులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చేపట్టిన చర్యల గురించి వారితో ఒక సమావేశం ఏర్పాటు చేసి, వారి సమస్యలు తెలుసుకుని, ప్రభుత్వం తేదీ 6-6-2015 నాడు G.O. Rt.No.262, Revenue (Endowments) Department ద్వారా ఒక త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. కమిటీ తన నివేదికను తేదీ 4-2-2016న సమర్పించడం జరిగింది. ప్రభుత్వం ఆ నివేదికను పరిశీలించడం జరుగుతున్నది. వారికి తగు న్యాయం చేయగలమని తెలియజేస్తున్నాను.

ధూప,దీప, నైవేద్యం మరియు దేవాలయాల ఆదాయం గురించి గౌరవ సభ్యులు అడగడం జరిగింది.

6-A క్రింద ధార్మిక సంస్థలు...3,
హిందూ మత సంస్థలు..52 .. మొత్తం 18

6-B క్రింద ధార్మిక సంస్థలు..15,
హిందూ మత సంస్థలు.. 2003, మొత్తం 2018.

6-C క్రింద ధార్మిక సంస్థలు..209,
హిందూ మత సంస్థలు.. 11,758 మొత్తం 11,967

6-D క్రింద హిందూ మత సంస్థలు 12,075
ధార్మిక సంస్థలు 227, మొత్తం 12,302 దేవాలయాలు.

రూ.50,000 కి మించి ఆదాయం గల దేవాలయాలు కేవలం 618 మాత్రమే ఉన్నాయి.

అదే విధంగా 618 సంస్థలు సంయుక్త కమీషనర్ హోదా కలిగిన అధికారి పర్యవేక్షణలో పనిచేస్తాయి. మూడు సంస్థలు ఉప కమీషనర్, నాలుగు సహాయ హోదా కలిగినవి ఉన్నాయి. వివిధ స్థాయిల్లో 2,630 మంది ఉద్యోగస్తులు ఉంటే, కాంట్రాక్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ క్రింద 3,444 మంది, మొత్తం కలిపి 6,077 మంది సిబ్బంది వివిధ దేవాలయాల్లో విధులు నిర్వర్తిస్తున్నారు.

ధూప,దీప నైవేద్యం కొరకు గతంలో ఎక్కడైతే కొన్ని నిబంధనల ప్రకారం ఇరవై ఐదు సంవత్సరాల క్రితం నిర్మించబడి, ఎటువంటి భూమి లేని ఆలయాలకు రూ.2,500, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 1805 దేవాలయాలకు గత ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు తిరుపతి, శ్రీకాళహస్తి వంటి దేవాలయాలు ఎక్కువగా అభివృద్ధి చెందడం జరిగింది.

తెలంగాణ దేవాలయాలు అలాగే ఉండిపోయాయి. పట్టించుకునే నాథుడు లేకపోయాడు. అందువల్ల ఆదాయం కూడా తగ్గిపోయింది. గౌరవ ఎల్‌ఓపి గారు చెప్పినట్లు CGF క్రింద అనేక శాంక్షన్లు జరిగాయి. వాటి కొరకు టెండర్లు పిలిచారు, అగ్రిమెంట్లు కూడా చేసుకున్నారు. కానీ ఆ పనులు నిర్వహించడానికి నిధులు లేవు. గత ప్రభుత్వం పద్ధతి ప్రకారమే వెళుతున్నామే తప్ప, కొత్తగా ఏమీ చేయడం లేదు. డబ్బు సమకూరడం బట్టి, పనులు చేస్తున్నాము.

గౌరవ ముఖ్యమంత్రిగారు ఇటీవల వరంగల్‌కి వెళ్లినప్పుడు, అర్చకులతో సమావేశమై, వారి యొక్క సమస్యల గురించి చర్చించడం జరిగింది. ధూప,దీప, నైవేద్యం కొరకు గతంలో ఉన్న రూ.2,500 నుండి రూ.6,000కు పెంచడం జరుగుతుందని ప్రకటించడం జరిగింది. దాని ప్రకారం 1805 దేవాలయాలకు పెంచిన మొత్తాన్ని గత సంవత్సరం నుండి ఇవ్వడం జరుగుతున్నది. మా దగ్గర రశీదులు కూడా ఉన్నాయి. ఎవరికీ అందకపోవడమన్నది లేదు. ప్రతినెల అర్చకులకు రూ.6,000 ఇవ్వడం జరుగుతున్నది. ఈ మొత్తాన్ని కూడా పెంచాలని చాలా మంది ప్రజా ప్రతినిధులు అడుగుతున్నారు. భవిష్యత్తులో ఈ విషయం గురించి కూడా ఆలోచించి, ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. ఆదాయం లేని దేవాలయాలకు కూడా ఏ విధంగా ఆదాయం సమకూర్చుకోవాలనే విషయం కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నది. అలాగే యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని తెలంగాణ తిరుపతిగా అభివృద్ధి చేయడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు బ్రహ్మాండంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. యాదగిరిగుట్ట అభివృద్ధి మండలి

త్వరలోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టబోతున్నది. అలాగే వేములవాడ రాజరాజేశ్వర దేవాలయ అభివృద్ధి కొరకు ఒక స్పెషల్ ఆఫీసర్‌ను నియమించడం జరిగింది. అలాగే భద్రాచలం దేవాలయ వ్యవస్థ సక్రమంగానే ఉంది. అక్కడ ఇంకా అభివృద్ధి జరగవలసి ఉంది. ముఖ్యమంత్రిగారు ఈ దేవాలయం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. అలాగే బాసర, కాళేశ్వరం, కీసర, కొండగట్టు వంటి ఎన్నో దేవాలయాలను అభివృద్ధి చేయవలసి ఉంది. CGF Fund కూడా తక్కువగా ఉంది. ప్రభుత్వ పరంగా కొంత బడ్జెట్‌ను కేటాయించినట్లయితే సగంలో నిలిచిపోయిన కొన్ని దేవాలయాల నిర్మాణం పూర్తి చేయడానికి అవకాశం ఉంది. ఈ విషయమై ముఖ్యమంత్రిగారిని కోరడం జరిగింది. వారి దగ్గర నుండి ఇంకా ఎటువంటి ఆదేశాలు మాకు అందలేదు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలలో విలువైన దేవాలయ భూములు అన్యాక్రాంతమైనట్లు సభ్యులు ఇచ్చిన సూచనను ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది.

మిస్టర్ ఛైర్మన్: Question No.9. సభ్యుడి కోరికమేరకు వాయిదా వేయడమయినది. దయచేసి సభ్యులు విషయాన్ని అర్థం చేసుకోవాలి. మనకు సమయం లేదు.

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్: అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం గురించి richest State అని మనమే చెప్పుకుంటున్నాము. దేవాలయాల దగ్గరకు వచ్చేసరికి డబ్బులు లేవంటున్నాము. ఆదాయం ఉన్న గుళ్లన్నీ ఆంధ్రాకి పోయినాయి, తెలంగాణలో ఉన్న దేవాలయాలకి ఆదాయం లేవంటున్నాము. కేవలం 50 గుళ్లకే ఆదాయం ఉంది, మిగిలిన దేవాలయాలకు ఆదాయం లేదంటున్నాము. నేను మంత్రిగారిని కోరేది ఏమిటంటే ఏ విధంగానైతే యాదాద్రికి ప్రత్యేకంగా ఫండ్స్ ఇచ్చి డెవలప్ చేస్తున్నారో, ఆ స్థాయిలో కాకున్నా, కొంచెం తక్కువైనా సరే, తక్షణమే ప్రభుత్వం రూ.400 కోట్లుగాని, లేదా రూ.1,000 కోట్లుగాని కేటాయించి, మిగిలిన 11,000 దేవాలయాలను ప్రభుత్వం తరపు నుండి నిర్మాణంలోగాని, డెవలప్‌మెంట్‌లోగాని సహకరిస్తే, వారు మళ్లిగలు కట్టుకొని, కిరాయిల ద్వారా ఆదాయం పెంచుకుంటారు. అభివృద్ధి కార్యక్రమాలకు మీరు ఫండ్స్ కేటాయిస్తే, వారు అప్పులు అడగకుండా ఆదాయం సమకూర్చుకుంటారు. CGFలో ఫండ్ లేదు కాబట్టి, గ్రాంట్ రూపంలో ఇవ్వండి.

### డిండీ లిఫ్ట్ ఎత్తిపోతల ప్రాజెక్టు

ప్రశ్న నెం.1269(19)

సర్వశ్రీ కర్నె ప్రభాకర్, కసిరెడ్డి నారాయణ్ రెడ్డి, ఎం.ఎల్‌.సి.లు.:- గౌరవనీయులైన సాగునీటిశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

ఎ) ఫ్లోరైడ్ ప్రభావిత నల్గొండ జిల్లా, మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాలు, మహబూబ్‌నగర్‌లోని కొన్ని మండలాలకు త్రాగునీరు, సాగునీటి ప్రయోజనాల కోసం నీటిని సమకూర్చే లక్ష్యంతో దిండి ఎత్తిపోతల సాగునీటి ప్రాజెక్టును చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా;

బి) అయితే, ఈ ప్రాజెక్టు క్రింద వర్తింపచేసే మొత్తం ఆయకట్టు, అందుకు అయ్యే అంచనా వ్యయం ఎంత;

సి) టెండర్లను ఖరారు చేయడమయిందా;

డి) ఈ ప్రాజెక్టు నుండి హైదరాబాదు నగరానికి త్రాగునీటి అవసరాలను తీర్చడానికి ఏదేని ప్రతిపాదన ఉందా;

ఇ) అయితే ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన సాగునీటి శాఖ మంత్రి (శ్రీ టి. హరీష్ రావు):- ఎ) అవునండీ.

బి) ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.6190 కోట్లు. మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలలో 3,50,000 ఎకరాల ఆయకట్టు కోసం సాగునీటి సదుపాయాలను కల్పించడానికి సదరు పనులను ప్రతిపాదించడమయింది.

సి) లేదండీ.

డి) సవివరమైన పరిశీలనలో ఉంది.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కర్నె ప్రభాకర్ (నామినేటెడ్): అధ్యక్షా, ముందుగా ఈ డిండీ ఎత్తిపోతల ప్రాజెక్టుని ప్రారంభిస్తామని

చెప్పినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ... మాది నల్గొండ జిల్లాలోని సంస్థాన్ నారాయణ పురం. హైదరాబాద్‌కి 50 కిలోమీటర్ల దూరం ఉంటుంది. అది మునుగోడు నియోజకవర్గంలో ఉంటుంది. ప్రపంచంలో ఎక్కడైనా, ఎవరైనా ఫ్లోరైడ్ గురించి మాట్లాడాలి అంటే మునుగోడు గురించి ఉదాహరణ చెప్పకుండా ఉండరు. మునుగోడు గురించి ప్రస్తావించకుండా ఉండలేము.

**11.40 ఉ.** అంత తీవ్రమైన బాధతో ఉన్న ఆ ప్రాంత పీడితులం మేము. ఫ్లోరైడ్‌కి సంబంధించి దాదాపు 14పిపియం ఉన్న విషతుల్యమైన నీళ్లను తాగుతూ, కాళ్లు వంకరపోయి, చేతులు వంకరపోయి దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారు మాప్రాంత ప్రజలు. అంగవైకల్యం గల వారిని ఢిల్లీకి తీసుకొనిపోయి గత ప్రధానుల టేబుళ్ల మీద పడుకోబెట్టిన సందర్భాలున్నాయి. గతంలో అధికారంలో ఉన్న వాళ్లు ఏనాడు కూడా ఈసమస్య పరిష్కారానికి ముందుకు రాలేదు. మానాయకుడు గత 14సంవత్సరాలుగా ఉద్యమ కాలంలో తిరగని గ్రామం లేదు, పడని బాధ లేదు. ఆ బాధలేమిటో తెలిసిన మా ముఖ్యమంత్రిగారు, గతంలో ఒక సామాజిక కార్యకర్తగా, ఒక ఉద్యమనేతగా, నేటి ముఖ్యమంత్రిగా, ఆ ఇంపార్టెన్స్ తెలుసు కాబట్టి, దేవరకొండ, మునుగోడు, నాగార్జునసాగర్, నల్గొండకి ఉపయోగకరమైన కిష్టరాయనిపల్లి, శివన్నగూడెం ప్రాజెక్టుల ప్రతిపాదన తీసుకురావడం చాలా సంతోషం అయినప్పటికీ ఎప్పటిలోగా టెండర్లు పిలుస్తారోనని మా ప్రాంత ప్రజలు, రైతులు ఎదురుచూస్తున్నారు.

మా ప్రాంత రైతుల ముఖాలలో ఆనందం కనబడుతోంది. అధ్యక్షా, మాకు ప్రత్యామ్నాయం లేదు. నిజానికి మా మునుగోడు పశ్చిమాన రాచకొండ గుట్టల వలయం ఉంటుంది. మా సమస్యకి పరిష్కారమంటే ఈ రెండు ప్రాజెక్టులు మాత్రమే. ఇక్కడి నుంచి నీళ్లు రావలసిందే. అది రెండు సంవత్సరాలు అవుతుందా, మూడు సంవత్సరాలు అవుతుందా? టెండర్లు ఎప్పటిలోగా పూర్తి చేస్తారు, భూసేకరణ ఎంత వరకు వచ్చిందోనని ఆతృతగా ఎదురు చూస్తున్నారు మాప్రాంతం రైతులు. భూసేకరణ రెవెన్యూకి సంబంధించి విషయం అయినప్పటికీ, మంత్రిగారు పేద వర్గాలకు సంబంధించిన కష్టనష్టాలు తెలిసిన వారు కాబట్టి, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి పేదలకు అభివృద్ధికి, రైతుల కళ్లల్లో ఆనందం చూసే ఆలోచన ఉన్న వారు కాబట్టి త్వరితగతిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాం. ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణలో భూములు కోల్పోయిన రైతులకు ఎక్స్‌గ్రేషియాను పెంచి ఇచ్చినట్లయితే వాళ్లంతా సంతోషపడతారు. ఇప్పటికే చాలా సందర్భాలలో ముఖ్యమంత్రిగారిని, మంత్రిగారిని అడిగారు. వారు కూడా సానుకూలంగా ఉన్నారు. ఈ సభ ద్వారా మన రైతాంగానికి ఒక భరోసా ఇవ్వవలసిన అవసరం ఉంది. రెవెన్యూ వాళ్లతో కలిసి రేటు పెంచే విషయం, టెండర్లు, ఎప్పటిలోగా పూర్తి చేస్తారు ఈ మూడు విషయాలకు సంబంధించి మాప్రాంత ప్రజలు మీ ఆన్సర్ కొరకు ఎదురుచూస్తున్నారనే విషయాన్ని దృష్టిలో పెట్టుకొని సమాధానం ఇవ్వవలసిందిగా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి (స్థానిక సంస్థలు, మహబూబ్‌నగర్): అధ్యక్షా, దిండి ప్రాజెక్టు నుంచి నల్గొండ జిల్లాకి నీళ్లు తీసుకపోవడాన్ని మా ప్రజల తరఫున నేను స్వాగతిస్తున్నాను. ఎందుకంటే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం క్రింద వెల్దండ, మాడుగుల మండలాలు టెయిలెండ్ అవుతాయి, అక్కడికి నీళ్లు రావని అంటున్నారు. నీళ్లు రాకపోవచ్చు, లేకపోతే బహుశా ప్రజల అపోహ కావచ్చు. దిండి నుంచి నల్గొండ జిల్లాకి నీళ్లు తీసుకపోతే, మా వెల్దండ, మాడుగుల మండలాలకి సాగునీరు అందుతుందా? చెప్పాలని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. వాస్తవంగా ఈరోజు అక్కడ మంచినీటికే చాలా కష్టంగా ఉంది. మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రతి ఇంచు భూమిని తడిపి వ్యవసాయం కోసం అందుబాటులోకి తీసుకొస్తామని ముఖ్యమంత్రిగారు మహబూబ్‌నగర్ యంపీ గా ఉన్నపుడు, అదే విధంగా మంత్రివర్యులు చెప్పినపుడు నేను విన్నాను. అన్ని ప్రాజెక్టులు వేగంగా పూర్తవుతున్నాయి. ఈ ప్రాజెక్టుకి సంబంధించి మాడుగుల మండలం, ఇరువెన్‌లో రిజర్వాయర్

వస్తుందని చెప్పారు.

అలాగే వెల్దండ మండలం జైపల్లిలో కూడా రిజర్వాయర్ వస్తుందని అంటున్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం క్రింద టెయిలెండ్ అవుతోంది కాబట్టి, దిండి ప్రాజెక్టుకు సంబంధించి ఈరెండు రిజర్వాయర్లు వస్తే మాడుగుల, వెల్దండ మండలాలకి నీరు అందుతుంది. దిండి నుంచి నల్గొండ జిల్లాకి నీళ్లు తీసుకెళితే, మొత్తం నీటిని అక్కడికే తీసుకెళతారా లేక ఈ రెండు మండలాల రైతులకు కూడా సాగునీరు ఇస్తారా అనే విషయంపై మాకు పూర్తి సమాచారం లేదు. మాడుగుల మండలం ఇరువెన్ ప్రాంతంలో మా భూములు పోతాయని అంటున్నారు ప్రజలు. అక్కడ భూసేకరణ జరుగుతుందా? జరిగితే వారికి ఏవిధంగా పరిహారం ఇస్తారో చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను. వాళ్లకి ఒక భరోసా ఇవ్వాలి. కూలీలు చేసుకోవడానికి ఎక్కడెక్కడికో వెళుతున్నాం, ఈనీళ్లు వస్తే ఇక్కడే ఉండి వ్యవసాయం చేసుకోవచ్చనే విషయాన్ని గ్రహించిన ఆ ప్రాంత ప్రజలు సంతోషంగా, ఆనందంగా ఉన్నారు. ఇంతవరకు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా మాకు నీళ్లు రావనే బాధ ఉండేది. దిండి ప్రాజెక్టు గురించి పత్రికల ద్వారా విషయం బయటకి వచ్చిన తర్వాత, మంత్రిగారు చెప్పిన తర్వాత విన్న తర్వాత ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారు. తొందరగా ఈప్రాజెక్టులు పూర్తయితే మా వెల్దండ, మాడుగుల మండలాలకు నీళ్లు వచ్చే అవకాశం ఉంది కాబట్టి వీటిని వీలైనంత వేగంగా పూర్తి చేయాలని కోరుతున్నాను.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి: అధ్యక్షా, ఈ దిండి లిఫ్ట్ ఇరిగేషన్‌కి సంబంధించి ముఖ్యమంత్రిగారికి, మంత్రిగారికి పూర్తి అవగాహన ఉంది. దిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకి సంబంధించిన డిపిఆర్ 15సంవత్సరాల క్రితమే తయారైంది. కాబట్టి మొదలు దీనికే టెండర్లు పిలవాలి. ఈమధ్య పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి టెండర్లు ఫైనలైజ్ చేశారు, ప్రైస్ బిడ్ కూడా ఓపెన్ చేశారు. దిండి ప్రాజెక్టుకి సంబంధించి మునుగోడు నియోజకవర్గంలో ముఖ్యమంత్రిగారు గతంలో ఫౌండేషన్ స్టోన్ వేశారు. 90శాతం భూసేకరణ కూడా పూర్తయింది. దీని క్రింద వచ్చే ఐదు రిజర్వాయర్లకు సంబంధించిన డిపిఆర్‌లు కూడా రెడీగా ఉన్నాయి. అయితే టెండర్లు పిలవడానికి ముందురోజు అకస్మాత్తుగా ఈ టెండర్ల ప్రాసెస్ ఆపేయమని పైనుంచి సమాచారం వస్తే ఆపేశారు. అదే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి టెండర్లు అయిపోయాయి. ప్రైస్ బిడ్ కూడా ఓపెన్ చేశారు. ఈ దిండి ప్రాజెక్టును పూర్తి చేసి మునగోడు, దేవరకొండ ప్రాంతాలలోని ఫ్లోరైడ్ బాధితులను కాపాడాలనే కమిట్‌మెంటు ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికైతే ఉంది. కానీ పబ్లిక్‌లో ఇప్పుడున్న వార్త ఏమంటే- పాలమూరు, రంగారెడ్డి జిల్లాలకు చెందిన నాయకులు ముఖ్యమంత్రిగారి మీద ఒత్తిడి తీసుకురావడం వల్ల దిండి ప్రాజెక్టు టెండర్లు ఆపేశారని అంటున్నారు. రెండు టియంసిలు డ్రా చేస్తే 1.5టియంసిలు పాలమూరు-రంగారెడ్డి పథకానికి, 0.5టియంసి దిండికి అని చెప్పి, 60రోజుల్లో 30టియంసిలు దిండికి, 90టియంసిలు పాలమూరు-రంగారెడ్డి పథకానికి వాడాలని నిర్ణయం చేశారు.

ఆ తర్వాత ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మరియు హైదరాబాదు తాగునీటికి సంబంధించి 0.5టియంసి పెంచి మొత్తం 65టియంసిలు కావలసి వచ్చింది కాబట్టి ఆ రెండు టియంసిల నుంచి 0.5టియంసి ఇవ్వలేమని మళ్లీ ఏవిధంగా తీసుకరావాలనే ఆలోచనలో ప్రభుత్వం పడిపోయింది. నేను కూడా ఒక నెల నుంచీ చాలా మంది ఇంజనీర్లతో మాట్లాడుతున్నాను. ఇప్పుడున్న సిస్టం ద్వారా 2.5టియంసిలు చేసి గతంలో అనుకున్నట్లుగా 1.5టియంసి హైదరాబాదుతో సహా పాలమూరు-రంగారెడ్డి పథకానికి ఇచ్చి, మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాలకు ఒక టియంసి తీసుకోవచ్చనే ఆలోచన ఉంది. ఇప్పుడు టెండర్లు పిలిచిన దాని ప్రకారం ఏదుల రిజర్వాయర్ నుంచి వాటర్ డైవర్ట్ చేస్తే ఈ దిండి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం నూటికి నూరు శాతం విజయవంతం అవుతుంది. 1.5టియంసి కాదు, రెండు టియంసిలు పాలమూరు-రంగారెడ్డి పథకానికి

కావాలని అంటున్నారు కాబట్టి ప్రత్యామ్నాయంగా డైరెక్టుగా ఒక టియంసి శ్రీశైలం ఆఫ్‌షోర్ నుంచి తీసుకొని, కొద్దిగా కాస్ట్ ఎక్కువైనా ఫర్వాలేదు, హైదరాబాదు మంచినీటితో ఇది ముడిపడి ఉన్న ప్రాజెక్టు కాబట్టి, దాని వల్ల 0.5టియంసి పెరిగింది కాబట్టి ఈ దిండి ప్రాజెక్టును వెంటనే టేకప్ చేయాలి. చేయకపోతే నాకున్న సమాచారం ప్రకారం – దిండి లిఫ్ట్ ఇరిగేషన్‌కి సంబంధించి టెండర్లు ఆగిపోయినందున నల్గొండ, మహబూబ్‌నగర జిల్లాల ప్రజలు, నాయకుల మధ్య వైషమ్యాలు పెరిగిపోయే అవకాశం చాలా ఉంది ప్రభుత్వం వెంటనే దిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకి సంబంధించి ఒక్కరోజు కూడా ఆలస్యం చేయకుండా టెండర్లు పిలవాలని ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిగారిని, మంత్రిగారిని మీద్వారా రిక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ సబావత్ రాములు నాయక్: అధ్యక్షా, ఏ ప్రాజెక్టు కట్టినా భూములు మాత్రం గిరిజన రైతులవే పోతున్నాయి. వారికి అన్యాయం జరుగుతోంది. నాగార్జునసాగర్ కట్టినప్పుడు గుంటూరుకి నీళ్లు పోయాయి కానీ వీళ్లకి ఇప్పటి వరకూ డబ్బులు రాలేదు. ఇప్పుడు దిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కడుతున్నారు. కట్టాలి, చాలా సంతోషం, కట్టకూడదని చెప్పడం లేదు. దీని క్రింద రైతుల భూమి 10200ఎకరాలు పోతోంది. అందులో పట్టా భూములు 7200ఎకరాలుంది. రెండు పంటలు బ్రహ్మాండంగా పండుతున్నాయి. యస్సీ యస్టీలకు చెందిన అసైన్డ్ ల్యాండ్ 1500ఎకరాలుంది. ఇంకొక 1500ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. బోర్ల దగ్గర, బావుల దగ్గర బ్రహ్మాండంగా రెండు పంటలు పండుతున్నాయి. భూములు కోల్పోయిన వారికి నాలుగోవంతు డబ్బులు ఇస్తామన్నారు. అక్కడ కమాండ్ ఏరియా డెవలప్‌మెంటు వారి లెక్కల ప్రకారం ఎకరం రూ.1.30లక్షలుంది. ఇటీవల జీ.ఓ.నెం. 123ని జారీ చేశారు. దాని ప్రకారం ఒక ఎకరానికి రూ.4.15లక్షలు ఇస్తామని కలెక్టర్‌గారు చెబుతున్నారు. నాలుగు రెట్లు ఇచ్చారు. రూ.1.30లక్షల నుంచి రూ.5.20లక్షలు అవుతుంది. ఈ ప్రతిపాదనను మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను. దేవరకొండ ప్రాంతం గిరిజన ప్రాంతం. దిండి ప్రాజెక్టు నిర్మాణం మూలంగా గిరిజనుల ఆయకట్టు భూములు పోతున్నాయి. ఏదైతే ఎకరానికి రూ.4.15లక్షలు ఇస్తామని అంటున్నారో దాన్ని పెంచాలని కోరుతున్నాను.

సాగునీరు, తాగునీటికి సంబంధించి ఇంకొక ప్రాజెక్టు కడుతున్నారు. దాని క్రింద గుడి తాండ, చింతచెట్టు తాండ, కారిబార్ తాండ.. ఈ మూడూ మునిగిపోతున్నాయి. దిండికి ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్న మల్లెపల్లిలో ఎకరం రూ.50లక్షలుంటుంది. ఇక్కడ కూడా ఎకరానికి ఐదారు లక్షలే ఇస్తామంటున్నారు. ఈ ప్రాజెక్టుల క్రింద భూములు కోల్పోయిన గిరిజన రైతులకు నష్టపరిహారం పెంచి ఇవ్వడంతోబాటు వాళ్లకుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్షా, కర్నె ప్రభాకర్ గారు మునుగోడు నియోజకవర్గం, సంస్థాన్ నారాయణ్‌పూర్ మండలం నుంచి వచ్చారు. మొదటి నుండి తెలంగాణ ఉద్యమంలో పాల్గొని మమ్మల్ని కూడా ఆ ప్రాంతాలకు తీసుకెళ్లి ఆ ప్రజల కష్టాలను, బాధలను దగ్గరగా చూపించిన వ్యక్తి. అందువల్లే ఆయనలో ఆ తపన. ఈ ప్రాజెక్టు పూర్తయితే మా నారాయణ్‌పూర్, మునుగోడు ప్రాంతాలకు నీళ్లు వస్తాయని ఆశిస్తున్నారు. మన గౌరవ హోం శాఖ మాత్యులు నాయిని నర్సింహారెడ్డిగారిది కూడా ఆ ప్రాంతమే. వారు కూడా మా దిండి ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుందని పదేపదే గౌరవ ముఖ్యమంత్రిగారిని అడుగుతుంటారు. వారు హైదరాబాదు నుంచి రెప్రజెంట్ చేసినా వాళ్లతాతలు, తండ్రుల ప్రాంతం కాబట్టి వారికి కూడా చాలా మమకారం ఉంది ఆ ప్రాంతం మీద.

అధ్యక్షా, ఇందులో ఎటువంటి అపోహలు, అనుమానాలకు తావులేదు. ఎందుకంటే గౌరవ ముఖ్యమంత్రిగారు ఉద్యమంలో ఉన్నపుడు వారు ఈ ఫ్లోరైడ్ ప్రాంతాలకు ప్రత్యేకంగా బస్సు యాత్ర పెట్టుకొని, ఆ ప్రాంతాలలో తిరిగి స్వయంగా తన కళ్లతో ఆ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చూసిన వ్యక్తి ఆయన.

అందువల్లే గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా మందితో, ఆర్గనైజేషన్స్‌తో, సంస్థలతో ఈవిషయంపై మాట్లాడారు. డబ్ల్యుహెచ్‌ఓ కూడా ఈమధ్యన ముఖ్యమంత్రిగారికి రిపోర్టు ఇచ్చింది. ఆ ప్రాంత ఫ్లోరైడ్ బాధ పోవాలంటే కేవలం తాగునీరు ఇస్తే కాదు, సాగునీరు కూడా ఇచ్చినపుడే, ఈ కృష్ణా నది నీరు ఆ ప్రాంత పంట పొలాలలో వరుసగా పారినప్పుడే, in the processs, కొద్దికొద్దిగా ఫ్లోరైడ్ తగ్గుతుంది. ఎందుకంటే అక్కడ మట్టి కూడా ఫ్లోరైడ్ అయిపోయింది. ఒకేసారి సాగునీరు ఇచ్చినా కాదు, వరుసగా కృష్ణా నది నీళ్లు ఆ భూముల్లో ప్రవహించినప్పుడే ఆ ప్రాంత ఫ్లోరైడ్ బాధను పూర్తి స్థాయిలో నిర్మూలించగలమని అప్పుడు ఉద్యమ సమయంలోనే గుర్తించారు ముఖ్యమంత్రిగారు. ఈ సమస్యను శాశ్వతంగా, దీర్ఘకాలికంగా పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో ఎన్ని వేల కోట్లు ఖర్చయినా వెనకడుగు వేయవద్దని ప్రభుత్వం ఆలోచించింది. ప్రాజెక్టులు కడితే కేవలం లిఫ్ట్ మీద, మోటార్ల మీద ఆధారపడకుండా రిజర్వాయర్లు పెట్టుకొని వర్షా కాలంలో స్టాక్ పెట్టుకుంటే తప్పకుండా ఆయకట్టుకి నీరు ఇవ్వగలుగుతామని ఈరోజు దాదాపు 22.47టియంసిల సామర్థ్యం గల రిజర్వాయర్లను ఈ డిండి లిఫ్ట్ క్రింద రూపొందించడం జరిగింది. సింగరాయపల్లిలో 0.8టియంసిలు, ఎర్రపల్లిలో 0.5టియంసిలు, గొట్టిముక్కలలో 1.775టియంసిలు, చింతపల్లిలో 1.117టియంసిలు, కిష్టరాయపల్లిలో 6.150టియంసిలు, శివన్నగూడెంలో దాదాపు 11టియంసిల సామర్థ్యంతో రిజర్వాయర్లు పెట్టడం వల్ల శాశ్వతంగా ఫ్లోరైడ్ ప్రాంతాలైన దేవరకొండ, మునుగోడు, నాగార్జునసాగర్, నల్గొండ నియోజకవర్గంలోని ప్రాంతాలకు నీరు ఇవ్వాలని ప్రభుత్వం ప్రతిపాదించింది.

ఈవిషయం మీద చాలా మంది సభ్యులు మాట్లాడారు. కసిరెడ్డి నారాయణరెడ్డిగారు మాట్లాడుతూ – వెల్దండ, మాడుగుల మండలాలకి నీళ్లు వస్తాయా, మా పరిస్థితి ఏమిటని అడిగారు. శివన్నగూడెంకు వెళ్లే కెనాల్ సిస్టం ఏదైతే ఉందో అది ఈ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము టెయిలెండ్ నుంచే పోతుంది. కల్వకుర్తి లిఫ్ట్ నుంచి టెయిలెండ్‌కి నీళ్లు రాకపోతే దీన్ని సప్లిమెంట్ చేయడానికి ప్రొవిజను పెట్టమని చెప్పాం. దానికి అనుగుణంగా సర్వే వర్క్ జరుగుతోంది. కల్వకుర్తి లిఫ్ట్ టెయిలెండ్‌లో ఉన్న వెల్దండ, మాడుగులకు నీళ్లు వస్తాయా రావా అనే అనుమానం అవసరం లేదు. ఏదైతే గ్యాప్ ఆయకట్టుందో, స్టెబిలైజేషన్ ఉందో, దానికి అవసరమైన సప్లిమెంటేషన్ జరుగుతుందని తెలియజేస్తున్నాను.

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే డిపిఆర్ అయి పోయిందని సభ్యులు రాజగోపాల్‌రెడ్డిగారు అన్నారు. అయిన మాట వాస్తవమే. నల్గొండ జిల్లా కాంగ్రెస్ నాయకులు అనేకసార్లు అప్పటి ముఖ్యమంత్రుల దృష్టికి తీసుకెళ్లినా పక్కన పెట్టేశారు తప్ప పట్టించుకున్న పరిస్థితి లేదు. వాళ్లు చెప్పింది వాస్తవం. డిపిఆర్స్ తయారైనా అప్పటి ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయి, పట్టించుకోలేదు. ఇప్పుడు మన తెలంగాణ వచ్చింది కాబట్టి దీన్ని పూర్తి చేయాలనే ఒక సత్‌సంకల్పంతో ముఖ్యమంత్రిగారు చేపట్టారు. నేరుగా ఒక టియంసి ని శ్రీశైలం ఆఫ్‌షోర్ నుంచి తీసుకుంటే బాగుంటుందని, అపోహలున్నాయి, ప్రజలు కన్ఫ్యూజ్ అవుతున్నారనే మాట రాజగోపాల్‌రెడ్డిగారు మనవి చేశారు. ఎటువంటి అపోహలు, అనుమానాలు పెట్టుకోవలసిన అవసరం లేదు. ఫైనల్ డిపిఆర్ బహుశా మూడు, నాలుగు వారాలలో ప్రభుత్వం చేతికి వస్తుంది. ఒకసారి ఫైనల్ డిపిఆర్ రాగానే వెన్వెంటనే టెండర్లు పిలిచి, యుద్ధ ప్రాతిపదికన పనులను ముందుకు తీసుకెళతామని మనవి చేస్తున్నాను. ఇది అవుతుందా కాదా అనే అనుమానం అవసరం లేదు. ఇది స్వయంగా ముఖ్యమంత్రి గారే రూపొందించిన ప్రాజెక్టు. కేవలం పంపింగ్ సిస్టం మీదే ఆధారపడితే బాగుండదని రిజర్వాయర్లను నిర్మిస్తున్నాం. 16లక్షల ఎకరాల ఆయకట్టు కలిగిన ప్రాణహిత ప్రాజెక్టులో గతంలో పెట్టిన రిజర్వాయర్లకెపాసిటీ కేవలం 11టియంసిలు. కానీ ఇప్పుడు మన డిండి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము క్రింద పెట్టిన రిజర్వాయర్ల కెపాసిటీ 22టియంసిలు. 16లక్షల ఎకరాలకు 11టియంసిలు పెడితే, 2.5లక్షల ఎకరాలకు 22టియంసిల సామర్థ్యం గల రిజర్వాయర్లను పెట్టిందంటే, ఈ ప్రభుత్వం ఎంత నిజాయితీతో, ఎంత చిత్తశుద్ధితో, ఏరకంగా పని చేస్తోందో గుర్తించాలని కోరుతున్నాను.

ఎంత భూమి సేకరించారని ప్రభాకర్ గారు అడిగారు. ఇప్పటికే 2300ఎకరాల భూమిని జీ.ఓ.నెం. 123క్రింద రైతుల కాన్సెంట్‌తో సేకరించడం జరిగింది. ఫైనల్ డిపిఆర్ రాగానే ఇంకా యుద్ధప్రాతిపదికన ముందుకు తీసుకెళతాం. కలెక్టర్‌గారి దగ్గర డబ్బులు పెట్టాం. గతంలో లాగా భూసేకరణ అంటే రోజుల తరబడి, సంవత్సరాల తరబడి, పైరవీకారుల చుట్టూ, అధికారుల చుట్టూ, కోర్టుల చుట్టూ తిరగవలసిన అవసరం లేదు. ఆ అవసరం లేకుండా రెవెన్యూ అధికారులను, ఇరిగేషన్ అధికారులను, రిజిస్ట్రేషన్ అధికారులను వాళ్ల గ్రామాలకే పంపిస్తున్నాం. వాళ్లు కనీసం ప్రక్క గ్రామానికి రిజిస్ట్రేషన్‌కి వెళ్లవలసిన అవసరం లేకుండా వాళ్ల స్వగ్రామానికే వెళ్లి అక్కడే రిజిస్ట్రేషన్ చేసుకొని అక్కడే వాళ్లకి అధికారులు చెక్కు ఇచ్చే ప్రాసెస్‌ని జీ.ఓ.నెం.123 క్రింద తెచ్చాం. ఇంకా వేగవంతం చేస్తాం. నల్గొండ జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ చాలా చురుకుగా భూసేకరణలో పాల్గొంటున్నారు. కలెక్టర్ దగ్గర ఇప్పటికే రూ.80కోట్లు డిపాజిట్ చేశాం, ఆ డబ్బులు అయిపోయాయని కలెక్టర్ గారు చెబితే మరో రూ.50కోట్లు విడుదల చేసి ఈ భూసేకరణ వేగవంతం చేశాం. ఇప్పటికే 2300ఎకరాలు తీసుకున్నాం, మిగతా భూసేకరణ జరుగుతోంది కాబట్టి ఇది అవుతుందా కాదా అనే అనుమానాలు, అపోహలు ఉండవలసిన అవసరం లేదు. హైదరాబాదుకు తెచ్చే నీళ్లు శివన్నగూడెం నుంచి తీసుకుంటే బాగుంటుందా లేక ఉద్దండాపూర్ నుంచి తీసుకుంటే బాగుంటుందా అనే దాన్ని ప్రభుత్వం ఇంకా పరిశీలిస్తోంది. ఇబ్రహీంపట్నం, మహేశ్వరం నియోజకవర్గాలలో ఎక్కడా కూడా ఆయకట్టు లేదు. ఐదు వందల అడుగుల వరకు బోరు వేసినా నీళ్లు రావడం లేదని మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి గారు చాలాసార్లు ముఖ్యమంత్రిగారికి రెప్రజెంట్ చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మంచాల తీవ్ర నీటి ఎద్దడి ఎదుర్కొంటోందని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిగారు చెప్పారు. దానికి కూడా గ్రావిటీ ద్వారా శివన్నగూడెం ద్వారా నీళ్లు తెచ్చుకునే అవకాశం ఉంది.

12.00 మ. ఇబ్రహీంపట్నం మరియు మహేశ్వరం నియోజకవర్గాలను దీనిలో ఇన్‌క్లూడ్ చేయడానికి కూడా ఎగ్జామిన్ చేయమని చెప్పాము. ఒకవేళ అలా ఇన్‌క్లూడ్ గనుక అయితే దీనిలో నీళ్లు తగ్గుతాయో, ఏమో అనే అనుమానం అవసరం లేదు. ఆయకట్టు ఎంత, త్రాగునీటి అవసరాలు ఎంత, అనే విధంగా ఆలోచించి తదనుగుణంగానే లిఫ్టు, పంపులు, రిజర్వాయరు ఏర్పాటు చేసుకుంటాము. అలా అందరి అవసరాలను దృష్టిలో పెట్టుకొని పూర్తి చేస్తాము తప్ప, గతంలో మాదిరిగా 15000ఎకరాలకు ఒక టిఎంసి అని, స్ప్రింక్లర్లు, డ్రిప్ పెట్టుకుందామని ఎటు కాకుండా చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదు.

హైదరాబాద్ మంచినీటి అవసరాలు, ఇబ్రహీంపట్నం, మహేశ్వరం నియోజకవర్గ అవసరాలు వీటన్నింటిని దృష్టిలో పెట్టుకునే సర్వే detailed గా జరుగుతుంది. అందుగురించే కొంత ఆలస్యం అవుతుంది తప్ప, ఇందులో వేరే ఉద్దేశ్యం ఏమి లేదు. ఎవరో ఒత్తిడి చేస్తేనో, చెబుతేనో ప్రాజెక్టు ఆగిపోతది అనుకోవడం పూర్తి అపోహ మాత్రమే తప్ప ఇంకోటి ఏమి లేదు. డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్, కెనాల్ అలైన్‌మెంట్ ఎలా ఉండాలనే ఆలోచనతో ఫైనల్ దశలో ఉన్నాయి. బహుశా మూడు, నాలుగు వారాల్లోనే ప్రభుత్వానికి సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డిపిఆర్) వస్తుంది. అది రాగానే వెంటనే టెండర్లు పిలిచి ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తాము. ప్రాజెక్టుకు కూడా అవసరమైనంత బడ్జెట్ కేటాయించి దాదాపు రెండున్నర, మూడు సంవత్సరాల్లో పూర్తి చేయలనే కృతనిశ్చయంతో ప్రభుత్వం ఉంది.

మిస్టర్ ఛైర్మన్ : సమయాభావం వల్ల మిగతా ప్రశ్నలు వాయిదా వేయడమయింది Now the House is adjourned for Tea Break for ten minutes.

(The House then adjourned at 12.01 P.M. for Tea Break for ten minutes)

12.20 మ. **THE HOUSE RE-ASSEMBLED AT 12:21 P.M.**

**(HON'BLE CHAIRMAN IN THE CHAIR)**

آپ ان کی چھت کے بارے میں سوچ رہے ہیں تو بہت اچھی بات ہے۔اور دوسری چیزیں آپ ساتھ میں کرنا چاہتے ہیں، ہمارا حکومت کے ساتھ پورا support رہے گا۔آنے والے دنوں میں جہاں پر بھی آپ کو ہماری ضرورت ہوگی، ہمارے support کی ضرورت ہوگی، اس ترقی کے کام میں ہماری پارٹی ضرور آگے آئے گی ،اور پھر شہر حیدرآباد میں حالیہ دنوں میں GHMC elections ہوئے ، آپ سب نے اچھا perform کیا، میں آپ کو مبارکباد دیتا ہوں۔ GHMC elections میں خاص طور پر KTR صاحب کی لیڈرشپ میں آپ لوگوں کو بہت بڑی کامیابی ملی۔اس کے لئے میں اپنی پارٹی کی طرف سے بھی آپ کو مبارکباد دیتا ہوں اور ساتھ ہی یہ بھی کہنا چاہتا ہوں کہ آج GHMC limits میں اتنی بڑی population رہتی ہے، آج آپ کو infrastructure کو develop کرنے کی ضرورت ہے، آپ آج international city کے بارے میں بات کرتے ہیں، حیدرآباد کو international map پر رکھ کر دیکھ رہے ہیں، کہ آج ضروری ہے infrastructure کو اس میں ترقی دینی پڑے گی اور اس میں build کرنا پڑے گا۔ہم حیدرآباد کے اندر برسوں سے کئی چیزوں کے بارے میں کہہ رہے ہیں جن پر ابھی فوری توجہ دینے کی ضرورت ہے۔کئی ایسے علاقے ہیں، sewer lines کی re-modelling ہے، کئی ایسی جگہوں پر نالے ہیں کہ اگر بارش، مانسون اچھا ہو تو کئی localities میں over-flooding ہوتی ہے تو اس کی جہاں جہاں ضرورت ہے، de-silting ہونی چاہئے۔نالوں کی widening کرنا چاہئے، ان کو بڑا کرنا چاہئے تا کہ storm water جو ہوتا ہے، وہ نکل سکے۔اس سے ہٹ کر آج GHMC میں آپ نے سوچھ حیدرآباد کے تحت پروگرام چلایا، کافی اچھا پروگرام تھا، کئی علاقوں میں آپ کے جو گروپ لیڈرس تھے، ان کے ساتھ میں چھوٹی بڑی جگہوں پر ہم گئے تھے، عوام نے ہم کو point out کیا تھا کہ ہم کو ان چیزوں کی ضرورت ہے۔ان علاقوں میں، ان محلوں میں ان کاموں کو انجام دینا ہے، لیکن اس کے باوجود آپ کے جتنے bureaucrats, IAS and IPS Officers کو آپ نے depute کیا تھا، کئی ایسے کاموں کو آپ نے identify کر کے sanction بھی کیا تھا، لیکن میں آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہوں گا کہ کئی کام کافی حد تک مکمل نہیں ہوئے ہیں، ان کو فوری طور پر مکمل کرنا چاہئے۔اس سے ہٹ کر حیدرآباد میں road widening کئی جگہوں پر ضروری ہے، جس طرح سے ٹرافک بڑھ رہی ہے، کئی جگہوں پر traffic problem آرہا ہے، کئی جگہوں پر ہم دیکھتے ہیں کہ ambulance کو راستہ نہیں ملتا ہے، لوگ پریشان ہوتے ہیں تو آج کئی جگہوں پر road widening کی ضرورت ہے ،اور آپ دیکھئے کہ کئی جگہوں پر road widening ہو چکی ہے ، لیکن ڈپارٹمنٹس کا co-ordination نہیں ہونے کی وجہ سے آج بھی کئی جگہوں پر بیچ میں electric poles ویسے ہی لگے ہوئے ہیں، road widening ہونے کے باوجود street lighting کے poles ویسے ہی لگے ہوئے ہیں۔ٹرافک کے جو vehicles ہوتے ہیں وہ روڈ کو پورے طریقہ سے صحیح استعمال نہیں کرسکتے اور پھر ان چیزوں کو آپ مختلف ڈپارٹمنٹوں کے بیچ میں آپ co-ordination committee بٹھائیے تا کہ شہر کو بہتر بنایا جا سکے۔اس سے ہٹ کر پانچ روپے کی جو اسکیم شروع کی گئی تھی، Five Rupees for a Meal ، ایک وقت کا کھانا GHMC کی طرف سے، یہ جب ہم بلدیہ میں تھے، ہمارا میئر تھا، ہم نے اس کو MIM کی طرف سے شروع کیا تھا، یہ بہت successful scheme ثابت ہوئی کہ ایک غریب کو شہر میں پانچ روپے میں ایک وقت کا اچھا کھانا ملتا ہے تو میں آپ سے کہوں گا کہ آپ اس اسکیم کو اور زیادہ ترقی دیجئے۔اس میں بڑھاوا کیجئے، کئی ایسے علاقے ہیں، کئی اس کے اسٹالس لگا سکتے ہیں، دوپہر کے وقت میں ایک وقت کا کھانا غریب پانچ روپے میں پیٹ بھر کے کھا سکتا ہے۔اس سے ہٹ کر property tax کو بڑھانے کی بات کی جارہی ہے۔آج آپ دیکھئے property taxes اور دوسری چیزیں، آج مہنگائی بڑھتی جارہی ہے، تو اگر آپ property tax کو بڑھائیں گے تو یہ ایک additional burden ہوگا عوام پر۔آپ property tax کو ویسے ہی رکھئے، میں اپنی پارٹی کی طرف سے مطالبہ کرتا ہوں ،اور دوسری چیز یہ ہے کہ ہمارے پاس واٹر بورڈ ہے ، Summer Contingency Plan ہمیشہ لیا جاتا تھا۔اس سے پہلے اس کے تحت گرما آنے سے پہلے کئی ایسے کام رہتے تھے جن کو immediate take up کرتے تھے لیکن اس بار ابھی تک اس پر کچھ بھی نہیں کیا گیا۔کئے ایسے علاقے ہیں جہاں پر پانی کی سپلائی کی کافی مشکل ہو رہی ہے۔شہر میں کافی ایسی جگہیں ہیں جہاں پر ٹینکر کے ذریعہ پانی نہیں پہنچ سکتا۔چھوٹے چھوٹے lanes and bylanes رہتے ہیں اور اتنی دھوپ میں عورتوں کو باہر نکل کر پانی لینے میں مشکل ہوتی ہے۔تو اس میں میں یہ کہنا چاہوں گا کہ آپ اس میں کوشش کریں۔ایسی جو جگہیں ہیں، چھوٹی چھوٹی بستیاں ہیں، وہاں پر پاور بورڈ کا انتظام کریں، وہاں پر ایک ٹینک لگائیں ان کے قریب پانی مل سکتا ہے، اور دوسری چیز یہ ہے صاحب، ایرٹیک مشین، آپ شہر میں overlines desilting ہونے سے پہلے استعمال کرتے ہیں، بالکل تھوڑے سے مشینس ہیں، دو دو، تین تین ایم ایل اے کی constituency میں ایک ہی مشین ہے۔تو میں کہوں گا واٹر بورڈ کو اور نئی مشینس خریدنی چاہئیں تا کہ ان lines کو clear کیا جا سکے۔اس سے ہٹ کر ہمارے پاس ایک اور اسکیم جو minorities کے لئے ایک اسکیم لی گئی تھی جو bankable اسکیم ہے لونس کے لئے ،یہ بھی بہت successful scheme ہوئی ہے اس بار ڈیڑھ لاکھ کے قریب لوگ اس میں apply کر چکے ہیں۔لیکن ان لوگوں کو کس طریقہ سے حکومت لون دے گی، subsidy دے گی، مجھے سمجھ میں نہیں آتا ،اسی لئے اگر پورے ڈیڑھ لاکھ لوگوں کو سبسڈی دی جائے تو اس میں قریب ڈھائی سو کروڑ لگتے ہیں، جو beneficiaries کو select کیا جائے گا، وہ کس طرح سے کیا جائے گا، میں حکومت سے جاننا چاہوں گا۔اور اس سے ہٹ کر اس سے پہلے ہمارے پاس overseas scholarships کی اسکیم شروع کی گئی تھی۔تو یہ بہت ہی اچھی اسکیم ہے، کافی بچے یہاں سے باہر جا کر باہر کی یونیورسٹیز میں پڑھ رہے ہیں Higher Education کے لئے ،لیکن اس میں second instalment نہیں دیا گیا ہے۔یہ financial year ختم ہو رہا ہے، میں کہنا چاہوں گا کہ اسی سال میں financial year ختم ہونے سے پہلے ان کی دوسری قسط release کی جائے۔کافی بچے آج امریکہ اور لندن میں پڑھ رہے ہیں، انہوں نے ہم سے contact کیا کہ صاحب ہم کو آنے والے semister میں فیس بھرنا ہے، ہم کو یہاں پر کافی پریشانی ہو رہی ہے تو میں کہوں گا کہ حکومت جلد سے جلد اس بات پر توجہ دے، ان کا second instalment جلد سے جلد release کرے۔صاحب، اس سے ہٹ کر جہاں تک اوقافی جائیدادوں کا تعلق ہے، تلنگانہ اسٹیٹ وقف بورڈ بن چکا ہے۔پچھلے دو سال سے elected Wakf Board نہیں ہے جو حکومت کے تحت چل رہا

ہے،دو سال سے Wakf Tribunal جہاں پر اوقافی جائیدادوں کے کیس چلتے ہیں،وہاں پر Permanent Judge نہیں ہے،قریب ڈیڑھ سال تک Temporary Judge دیکھ رہے ہیں،کوئی کیسس آگے نہیں بڑھ رہے ہیں۔پورا کام pending ہے،ایک جج صاحب کو لائے تھے retirement کے قریب،دو مہینہ کام کئے اور retired ہو گئے،پھر سے ایک انچارج جج ہے۔میں مطالبہ کروں گا حکومت سے کہ وہاں پر جلد سے جلد جج کا تقرر کیا جائے تا کہ اوقافی جائیدادوں کا تحفظ ہو سکے۔صاحب! Grant in Aid میں پچھلے سال 53 کروڑ روپے حکومت نے درگاہوں کے،مسجدوں کے اور آشور خانوں کے maintenance کے لئے دئے تھے،اس میں بھی کئی جگہوں پر آج تک یہ فنڈس استعمال نہیں ہوئے ہیں۔کام نہیں ہوا ہے،میں حکومت کی توجہ ادھر بھی دلانا چاہتا ہوں۔ہمارے سی ایم صاحب نے ہماری پارٹی کے فلور لیڈر ادھر اسمبلی میں مطالبہ پر انیس الغرباء جو ریاست میں ایک ہی یتیم خانہ ہے،وہ road widening میں چلا جا رہا تھا۔ہمارے سی ایم جناب چندر شیکھر راؤ 4,000 Sq.yds. نامپلی میں،heart of the city میں جہاں پر انیس الغرباء ہے،وہاں پر اس Orphanage کو زمین دی،ہم بہت بہت شکر گزار ہیں سی ایم صاحب کے کہ یتیم بچوں کے لئے زمین دی،وہاں پر R&B کا جو آفس تھا،وہ انیس الغرباء کو دئے،اور پھر یہاں پر کئی ایسی چیزیں ہیں،وقف بورڈ کی property ہے،metro rail کے لئے acquisition میں acquire کی گئی اور پھر اس کا compensation زیر التوا ہے۔وقف بورڈ کو قریب 400 کروڑ روپے land acquisition کے تحت road widening کے سلسلہ میں آنا ہے۔مختلف حکومت کے اداروں کو گئی ہے۔میں کہوں گا کہ حکومت جتنا جلد ہو سکے،تلنگانہ وقف بورڈ کو compensation کا یہ amount جلد سے جلد دیں تا کہ تلنگانہ وقف بورڈ stable ہو سکے،مستحکم ہو سکے۔اور آخر میں میں یہی کہوں گا کہ آپ یہ جو تمام اسکیموں کو رکھے ہیں،آپ اس کو implement کرنے کے لئے جتنا جلدی ہو سکے،کوشش کیجئے کیونکہ آج ہمارے پاس Minorities Department میں وہاں پر اسٹاف کی کمی ہے،وہاں پر appointments کی ضرورت ہے،جتنا جلدی ہو سکے،وہاں پر appointments کئے جائیں اور جو بجٹ اقلیتوں کو 1100 کروڑ کا دیا گیا تھا،اس بجٹ کو نہ utilize کیا جا رہا ہے،نہ اس میں فوری طور پر release کیا جا رہا ہے۔آج scholarship ہے،fees reimbursement ہے،قریب 500 کروڑ روپے pending ہیں،اگر وہ release کئے جائیں تو بہتر ہوگا کیونکہ professional colleges میں students جب تک فیس نہ دیں،ان کو امتحان میں بیٹھنے نہیں دیا جاتا۔کئی ایسے لوگ ہیں، Engineering or Medicine مکمل کر چکے ہیں،لیکن ان کے Certificates نہیں مل رہے ہیں کیونکہ ان کی فیس ادا کرنا ہے۔یہ جو پچھلے سال کی backlog fees ہے،یہ قریب پانچ سو کروڑ ہو چکا ہے،اس کو release کیجئے صاحب۔ان بچوں کے accounts میں دئے جائیں۔اور میں پھر سے آپ کا شکریہ ادا کرتا ہوں کہ آپ نے مجھے گورنر کے خطبہ پر اظہار خیال کرنے کا موقع دیا۔شکریہ صاحب۔

**12.40 మ.** శ్రీ మహమ్మద్ ఆలి షబ్బీర్: అధ్యక్షా, ఇక్కడ మినిస్టర్స్ ఎవరూ లేరు. మేము చెప్పే విషయాలు ఎవరు రాసుకుంటున్నారో తెలియదు. నిన్న ఒకరున్నారు, ఈ రోజు మరొకరు ఉన్నారు. గంటగంటకు ఒకరు మారిపోతున్నారు. ఆఫీసర్స్ లాబీలో ఏ ఒక్క ఆఫీసర్ లేరు. ఇంత చిన్న చూపా కౌన్సిల్ అంటే ? పెద్దల సభను ఇంత చిన్న చూపు చూస్తే ఎలా?

మిస్టర్ డెప్యూటి ఛైర్మన్: సి.ఎం.గారు వస్తారు. మిగతా అందరు మంత్రులు వస్తారు. సమాధానాలు చెప్తారు.

శ్రీ మహమ్మద్ ఆలి షబ్బీర్: నేను చెప్పేది అది కాదు. సి.ఎం. గారు తప్పకుండా వస్తారు, సమాధానం చెబుతారు.

کل کوئی اور منسٹر لکھ لئے،آج آپ لکھ لے رہے ہیں،کل والوں کا لکھ لئے،آج والوں کا۔۔۔

శ్రీ బలసాని లక్ష్మీనారాయణ ః అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు మీకు నా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. అదే విధంగా రెండవసారి ఈ శాసన మండలిలో మీ ముందు మాట్లాడే అవకాశం కల్పించిన మన గౌరవ ముఖ్యమంత్రిగారికి, మా జిల్లా మంత్రివర్యులకి, మా జిల్లా ప్రతినిధులందరికి కూడా నా కృతజ్ఞతలు. గత 21 నెలల కాలంలో తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత, ఉద్యమ నాయకుడే ముఖ్యమంత్రి అయిన తరువాత, భారతదేశంలో ఉన్నటువంటి 29వ రాష్ట్రం అయినటువంటి తెలంగాణ రాష్ట్రం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రక్క రాష్ట్రాలే కాదు, దేశం యావత్తు మనకేసి చూస్తున్నది. ప్రజారంజకమైనటువంటి పరిపాలన సాగిస్తూ, అన్ని వర్గాల ప్రజల మనసులను చూరగొన్న మహా నేత మన ముఖ్యమంత్రి. ఏ ఒక్క వర్గంలోనూ ప్రభుత్వం పట్ల వ్యతిరేకత అన్నది లేదు అంటే అది మామూలు విషయం కాదు. ఎవరు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా ప్రజాస్వామ్యంలో ప్రజలే న్యాయనిర్ణేతలు. 49 ఓట్లు వచ్చిన వాళ్లు అవతల, అంటే ప్రతిపక్షంలో ఉంటే, 50 ఓట్లు వచ్చిన వాళ్లు ప్రభుత్వం లోపల ఉంటారు. ప్రజల తీర్పును గౌరవించి వచ్చినటువంటి వాళ్లు. అందుకే ముఖ్యమంత్రి గారి పరిపాలనను చూసిన ప్రజలు టిఆర్ఎస్ పార్టీకి పట్టం కడుతున్నారు. భారతదేశంలో అనేక రాష్ట్రాలు, అనేక ప్రభుత్వాలు, అనేక పార్టీలు ఉన్నాయి. ఆయా చోట్ల ఎన్నికలు జరిగినప్పుడు వ్యతిరేకంగా ఫలితాలు వస్తుంటాయి. కానీ, మన దగ్గర మాత్రం గడచిన 21 నెలల కాలంలో జరిగిన ఏ ఎన్నికలు చూసినా తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి నాయకత్వానికి మద్దతు తెలుపుతూ, ప్రజలు తమ తీర్పును

చాలా స్పష్టంగా తెలిపారు. దానికి మనం అందరం వారిని అభినందించాలి. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తరువాత ముఖ్యమంత్రి తీసుకున్న గొప్ప నిర్ణయాలు వారికి ఈ విజయాన్ని సాధించిపెట్టాయి. కార్మికులు, ఉద్యోగులు, కర్షకులు, ఇలా అన్ని వర్గాలు, కులాలు, మతాలను కలుపుకుపోతూ, ఏ ఒక్క వర్గపు ప్రజలను దూరం చేసుకోకుండా వారి సంక్షేమం కోసం ఆలోచించే వ్యక్తి మన ముఖ్యమంత్రిగారు.

ఒక ఆటో డ్రైవర్ ఉంటే అతని ఆరోగ్యం, ఆర్థిక పరిస్థితిని గురించి ఆలోచించి, వారికి వెహికల్ టాక్స్ రద్దు చేసి, రూ.5లక్షలు ఇన్సూర్యరెన్సు సౌకర్యం కల్పించారు మన ముఖ్యమంత్రిగారు. అలాగే ఉద్యోగస్థులు PRC కొరకు ధర్నాలు చేస్తే, వారికి వెంటనే ఫిట్‌మెంట్ 43 శాతం ప్రకటించారు. వయోవృద్ధుల కోసం ఆసరా పింఛన్‌లు, వికలాంగులకు ఆనాడు రెండువందల రూపాయలు ఉండే పింఛన్‌ని ఈనాడు ఎంతకు పెంచారు? పదిహేను వందల రూపాయలు. ఆనాడు బడ్జెట్ 800 కోట్ల రూపాయలు, మరి ఈనాటి బడ్జెట్4,800 కోట్ల రూపాయలు. ఆనాడు 22 లక్షల మందికి పింఛన్లు ఇస్తే , ఈనాడు 32 లక్షల మందికి ఇస్తున్నాం. ఇంకా ఇవ్వవలసిన వారికి ఇస్తాం. వితంతువులకు ఏ రోజు దరఖాస్తు పెట్టుకుంటే ఆ నెలలోనే వారికి ఫించను ఇచ్చేటువంటి అవకాశం కల్పిస్తున్నాం. గతంలో 2 నెలలలో, 6నెలలలో, సంవత్సరానికో ఎన్నికలు వస్తేనే వృద్ధ్యాప్య పింఛన్‌లు ఇచ్చేవారు. మరి ఇప్పుడు 60 సంవత్సరాలు నిండి, వారికి అర్హత వచ్చిన వెంటనే ఎలాంటి గడువుతేదీ పెట్టకుండా, సంవత్సరం అంతా పింఛను ఇవ్వడానికి అవకాశం కల్పించింది. అలాంటి పథకాలే కాకుండా, మొన్న ఖమ్మంలో ముఖ్యమంత్రిగారు పంపింగ్‌వెల్ రోడ్ మీదగా వెళుతుంటే, అక్కడ మురికికాలువలు చూసి, కారులో నుండి దిగి అక్కడ ఉన్న కొందరు మహిళలతో మాట్లాడారు. అందులో వడ్డెర కులానికి చెందిన ఒక మహిళ ఈ విధంగా అడిగింది. "అయ్యా మేము మీ ప్రభుత్వంలో ఏం తప్పు చేసినాము, మాకు ఎందుకు అన్యాయం చేసారు" అని అడిగింది. దానికి ముఖ్యమంత్రిగారు ఆశ్చర్యపడి, మేము ఏం అన్యాయం చేశామమ్మా అని అడిగారు. అందుకు ఆ మహిళ ఆసరా పింఛన్‌లు, వృద్ధ్యాప్య పింఛన్‌లు, వికలాంగుల పింఛన్‌లు ఇచ్చారు, మరి కళ్యాణ లక్ష్మీ అనేది SC, ST లకు ఇచ్చారు, మేము చేసిన తప్పు BC లుగా పుట్టడమేనా అని అడిగింది. దానికి ఆలోచిస్తా అని చెప్పిన ముఖ్యమంత్రిగారు ఖమ్మం నుండి హైదరాబాద్ వచ్చేలోపలే ఆలోచించి, మరుసటి రోజు మీటింగ్ పెట్టి, ఎవరైతే అణగారిన, బలహీన, వర్గాల వారున్నారో వారికి వెనుకబడిన వర్గాల వారితోపాటు, తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి పేదవారికి కళ్యాణ లక్ష్మీ పథకం అమలు చెయ్యాలని చెప్పిన గొప్ప మానవతా మూర్తి. ఒక ముసలావిడ అడిగితే వెంటనే స్పందించిన వ్యక్తి. ఈ రాష్ట్రంలో ఉన్న సుమారు ఎనభై లక్షల మంది తెల్లరేషన్‌కార్డు వాళ్లందరికీ అవకాశం కల్పించారు.

ఈ రోజు ఇరిగేషన్ గురించి చాలా మంది పెద్దలు మాట్లాడారు. ప్రాజెక్టుల విషయంలో మనం ఎందుకు వెనుకబడి ఉన్నట్టు? ఒక ప్రక్క గోదావరి, మరొక్క ప్రక్క కృష్ణా నదులు పారుతున్నా, మనకు నీరు వచ్చే పరిస్థితి లేదు. దీనికి కారణము 66 సంవత్సరాలు పరిపాలించిన పాలకుల పథకాలు. ఈనాడు కాళేశ్వరం, ప్రాణహిత, పెనుగంగ, దిండి గురించి మాట్లాడుతున్నాం. ఇంతకు ముందు పాలకవర్గంలో మనం లేమా! అప్పుడు మనం ఈ సభలో లేమా? ఇంతకు ముందు పాలకులు చెయ్యలేని పనిని మన ముఖ్యమంత్రిగారు చేశారు. ఒకటిన్నర సంవత్సర కాలంలో భారతదేశంలో ఉన్న మేధావులను, రాష్ట్రంలో ఉన్న నిపుణులను సంప్రదించి అనేక maps, google చూసి, వ్యాప్కోస్ సంస్థను కూడా ఇక్కడికి తీసుకొచ్చింది. ఆయనకు పని చేయాలనే కోరిక ఉన్న మనిషి, ప్రజలందరికి కనీసం సాగునీరు, త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో ఈనాడు మహారాష్ట్రతోటి మహా ఒప్పందం చేసుకున్న పరిస్థితి మనం చూశాం. ఇంకా దీనిలో మార్పులు, చేర్పులు జరగవచ్చు. దిండి ప్రాజెక్టుకు టెండర్స్‌ను కూడా పిలవడం జరిగింది. భద్రాచలం లో ఉన్న శ్రీరామ సాగర్ ప్రాజెక్టు, దుమ్ముగూడెం,

మేము అనేక సార్లు చెప్పాం ఇందిరాసాగర్, రాజీవ్ సాగర్ ప్రాజెక్టులకు ఫీజిబిలిటీ లేదని చెప్పాము. నాగార్జున సాగర్ టేల్‌పాండ్ ఉంది. ఇది అవసరం లేని ప్రాజెక్టు, మీరు దుమ్ముగూడెం నుండి తీసుకుపోయి నాగార్జున సాగర్ లో కలపడం కరెక్టు కాదు అని. అప్పటికే దీనిపై వెయ్యి కోట్లు ఖర్చు పెట్టారు. ఐనా ప్రభుత్వం వినలేదు. ముగ్గురు ముఖ్యమంత్రులు మారారు. కాని ఎవరూ ప్రజాప్రతినిధులకు గౌరవం ఇవ్వలేదు. మీరు చెప్పిన తరువాత కూడా వెయ్యి కోట్లు గంగలో కలిపారు. ఇప్పుడు ఇందిరా సాగర్‌కు పెట్టినటువంటి రూ.1500 కోట్లకి కూడా ఫీజిబిలిటీ లేకుండా పోయింది. పోలవరం ముంపు ప్రాంతంలో ఉండడం వల్ల, పనికిరాకుండా పోయింది. రాజీవ్‌సాగర్ ప్రాజెక్టుకు తల ఒక చోట, తోక ఒక చోట పెట్టి, ఒక్కటి అన్నా హెడ్ వర్క్స్ లేకుండా రూ.14,15 వందల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేశారు.

నేటి మన గౌరవ ముఖ్యమంత్రిగారు ఖమ్మంజిల్లా పాలేరు నియోజక వర్గం ఎడారిలా ఉందన్న విషయం దృష్టిలో పెట్టుకుని, రూ.100 కోట్లతో భక్త రామదాసు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుని మంజూరు చేయడమే కాదు, వెంటనే టెండర్లు పిలిచి, నిన్నటినుండి పనులు కూడా మొదలుపెట్టించారు. పది ఎకరాల భూమి అవసరమైతే, మొన్ననే లాండ్ ఎక్విజిషన్ ప్రక్రియ కూడా పూర్తిచేయించారు. అరపై ఐదు వేల ఎకరాలకు మూడు నెలల్లో నీళ్లు ఇవ్వాలని చెప్పారు. అందువల్ల పాలేరు పరిధిలో ఉన్న వర్ల మండలం గాని, కూసుమంచి, తిరుమలాయపాలెం ఈ మూడు మండలాల పరిధిలో ఉన్న పంటపొలాలకు నీటి వసతి లభించబోతున్నది. ఇటువంటి మంచి పనులు ఆలస్యం లేకుండా జరుగుతున్నందుకు మనం వారిని అభినందించవలసిన అవసరం ఉంది. ఆ రోజున జలయజ్ఞం, ధనయజ్ఞం అని రకరకాల పనులు జరిగినటువంటి పరిస్థితి మనం చూసాము. అందుకు భిన్నంగా ఈ రోజు ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అనేకం జరుగుతుంటే మనం ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. ప్రతిపక్షాలు ఆ పని చేయలేకపోయినా, తెలంగాణ రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రిగారికి అండగా నిలబడి ఉన్నారు. తమ మద్దతు సంపూర్ణంగా తెలుపుతున్నారు. మెన్నుతట్టి ముందుకు వెళ్లండి, మేమంతా మీవెంట ఉన్నామని చెబుతున్నారు. అందుకు నిదర్శనమే ప్రతి ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి భారీ మెజారిటీతో పట్టం కడుతున్నారు. ఖమ్మం జిల్లాలో టిఆర్ఎస్ అంత బలమైన పార్టీ కాకపోయినా, మొన్న జరిగిన ఎం.ఎల్.సి. ఎన్నికల్లో గాని, నిన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లోగాని టిఆర్ఎస్ పార్టీ ఘనవిజయం సాధించగలిగింది.

ప్రతి ఇంటికి నీరందించే మిషన్ భగీరథ పథకం కానివ్వండి, చెరువులను పునరుద్ధరించే మిషన్ కాకతీయ పథకం కానివ్వండి ఇతర రాష్ట్రాలు సైతం ప్రశంసలు కురిపిస్తూ, ఆ పథకాలను వారు కూడా అమలుచేయడానికి ముందుకు వస్తున్నారు. అలాగే ప్రభుత్వం రూపొందించిన నూతన పారిశ్రామిక విధానం వలన పెట్టుబడులు పెట్టడానికి పెద్ద ఎత్తున పారిశ్రామికవేత్తలు ముందుకు రావడం జరుగుతున్నది. అలాగే పంచాయతీ రాజ్ గాని, ఆర్ & బి రోడ్లు కానివ్వండి. నేను ముప్పై సంవత్సరాలనుండి చూస్తున్నాను. ఏ రాజకీయ పార్టీ అధికారంలో ఉంటుందో వారి నియోజక వర్గాలలోనే పనులు చేపట్టేవారు. కాని ఈ ప్రభుత్వం రాజకీయాలకు తావు లేకుండా, రూ.10,000 వేల కోట్ల ఖర్చుతో రాష్ట్రంలో ఉన్న అన్ని రోడ్లను పునరుద్ధరించారు. అధికార పక్షమా, లేక ప్రతిపక్షమా అని చూడలేదు. ప్రజా ప్రతినిధులు అడిగినా, అడగకపోయినా అన్ని రోడ్లను రెన్యువల్ చేసినటువంటి ఒకమంచి, మానవతా దృక్పథంతో ముందుకు పోతున్న నేత మన ముఖ్యమంత్రిగారు.

ఇతర పార్టీల నుండి టిఆర్ఎస్‌లోకి కొంతమంది ప్రజాప్రతినిధులు చేరుతుంటే, కొంతమంది నాయకులు దానిగురించే మాట్లాడుతున్నారు. మిషన్ కాకతీయ పోయింది, మిషన్ భగీరథ పోయింది, ఇరిగేషన్ ప్రాజెక్టులు పోయినయి, ఆసరా పించన్లు పోయినయి. వాటినన్నిటినీ వదిలివేసి, ముఖ్యమంత్రిగారికి వేరే పని లేదు, ఎమ్మెల్యేలను చేర్చుకోవడం తప్ప అంటూ మాట్లాడుతున్నారు. అసలు

దీనికి ఒక చర్చ పెట్టుకోవలసిన అవసరం ఉంది. ఈ "ఆకర్ష్ ఆపరేషన్" పథకం ఎవరు మొదలుపెట్టారు? ఈ ఫిరాయింపుదారులను ప్రోత్సహించింది ఎవరు? ఏ పార్టీ ? ఆసరా పథకం వెయ్యి రూపాయలతో కెసిఆర్‌గారు ప్రారంభించారు. రాజశేఖర రెడ్డిగారు ఆరోగ్య శ్రీ పథకం పెట్టారు. చంద్రబాబు నాయుడుగారు జన్మభూమి పథకం పెట్టారు, ఎన్టీఆర్ గారు కిలో రెండు రూపాయల బియ్యం పథకం ప్రవేశపెట్టారు. ఇలా వారు తలా ఒక పథకాన్ని అమలులోకి తెచ్చారు. అలాగే ఆపరేషన్ ఆకర్ష పథకం ఎవరు ప్రారంభించారు? నాందీ ఎవరు పలికారు? ఆ పథకం పెట్టిన వ్యక్తులే నేడు మాట్లాడుతుంటే జనం నవ్వుకుంటున్నారు. 2004లో టిఆర్ఎస్‌ను చీల్చింది ఎవరు? ఈ రోజు ఆంధ్రలో జరుగుతున్నది ఏమిటి? కేంద్రంలో మీ పదవులు కాపాడుకోవడానికి పార్లమెంట్‌లో చేసింది ఏమిటి? అందుకని చట్టసభలలో ప్రసంగాలు చేసేటప్పుడు ఆలోచించి మాట్లాడాలి. వాస్తవమే మాట్లాడాలని కోరుకుంటూ, నాకు ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ, ఇంతటితో నా ప్రసంగాన్ని ముగిస్తున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, రాజ్యాంగ ప్రతినిధి, రాజ్యాంగ పరిరక్షకుడు, ప్రజాస్వామ్య విలువల సంరక్షకుడు అయిన గవర్నర్ గారి పట్ల, ఆ యొక్క వ్యవస్థ పట్ల ఎంతో గౌరవం నాకు ఉన్నప్పటికీ, వారు ఉభయసభల నుద్దేశించి చేసిన ప్రసంగం వాస్తవానికి విరుద్ధంగా, చక్కటి మాటల గారడీతో తయారు చేసి, ప్రజల ముందు పెట్టారని చెప్పడానికి నేను వెనుకాడడం లేదు. ఇది చాలా శోచనీయమైనటువంటి విషయం. టక్కుటమార, గోకర్ణ, గజకర్ణ విద్యలన్నీ ప్రదర్శించారు.

ప్రముఖ కవి శ్రీ కాళోజీగారు ఏమన్నారంటే...

"అభ్యర్థి ఏ పార్టీ వాడని కాదు, ఏ పాటి వాడో చూడు,
ఎన్నుకుంటే వెలగబెట్టడం కాదు, ఇప్పటిదాకా ఏమి చేశాడో చూడు,
అతను పెట్టుకున్న టోపీని చూడకు,
అతను పెట్టిన టోపీలను చూడు.."

ఈ ప్రసంగం దాన్ని గుర్తు చేస్తున్నది.

అధ్యక్షా, నేను ఎప్పుడూ పాజిటివ్‌గానే మాట్లాడతా. వాస్తవాలే చెబుతా. అలాగే వాస్తవ విరుద్ధమైన విషయాలుంటే దాపరికం లేకుండా బయటపెడతాను. ఒక వైపు వరుస కరవులు, మరొక పక్క వర్షాభావంతో ఖరీఫ్, రబీ అన్ని పంటలూ దెబ్బతిన్నాయి. పత్రికల్లో వార్తలు చూడడం కాదు. మేమంతా గ్రామస్థాయి నుండి వచ్చినవాళ్లము. మా జిల్లాలో వెంకటాపురం ప్రాంతం గురించి మా సోదరులు బలసానిగారికి తెలుసు. ఈ రోజు సాగు నీరు ఎలాగూ లేదు. పశువులకు తాగు నీరు లేదు. ఏ గ్రామంలో చూసినా భయంకరమైన పరిస్థితులు ప్రజలను కృంగదీస్తున్నాయి.

ఇలాంటి నేపథ్యంలో చర్చలు జరుగుతుంటే, అరవై సంవత్సరాల కాలంలో మీరు చేసిన పాప ఫలితం అంటూ ఒకే ఒక్క ట్యాగ్ లైన్ చెబితే సమస్య పరిష్కారం కాదు. ప్రతి మాట ఆలోచించి, ఆచితూచి మాట్లాడాలి. తప్పించుకోవడం కొరకు రకరకాల మాటలు చెప్పవచ్చు. "I do swear in the name of God that I will bear true faith and allegience to the Constitution of India by Law established" అని మనం ప్రమాణం చేశాము.

ప్రభుత్వం అంటే చట్టం, న్యాయం, ధర్మం. ఈ ముక్కాలి పీటపై నిలబట్టం కూడా చాలా కష్టం. దానికి దిల్ ఉండాలి, ధైర్యం కావాలి. నిన్న ఒక మంత్రిగారు రాజ్యాంగ విరుద్ధంగా ఏదన్నా ఒక్కటి చెప్పు అన్నారు. నేను కోకొల్లలు చెప్పగలను. ఈ రోజు నేషనల్ ఏవరేజ్ కంటే గ్రోత్ ఎక్కువ అని సభ ప్రారంభంలో చెప్పారు. పాజిటివ్‌గా ఉండటం మంచిదే. 2015-16వ సంవత్సరానికి 11.7% State expected growth rate అని చెప్పారు. GSDP అంటే Gross State Domestic Product National Growth Rate 8.6% ఉంది.

1.00 మ. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న రూ.148622 కోట్ల అప్పులలో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత 01.06.2014న మన తెలంగాణ వాటా క్రింద రూ. 61711.50 కోట్ల అప్పు వచ్చింది. పర్ కేపిటా ఇన్‌కమ్ చెప్పినపుడు పర్ కేపిటా డెట్ ఎంతో కూడా చెప్పాలి. ఇది

నా జేబు నుంచో, కేసిఆర్ గారి నుంచో రాదు, ఇది అల్టిమేట్‌గా ప్రజల ట్యాక్స్ మనీ. ప్రజలు చట్టాలను గౌరవించాలంటే చట్టాలలో లోపాలు ఉండకూడదు. లోపరహితమైన చట్టాలు చేయడం, అమలు చేయడం రాజు విధి అనుకుంటే చాలా అన్యాయం. గతంలో చాణక్యుడు చెప్పిన రాజనీతి ప్రకారం రాజుకి సత్యంతో పని లేదు, అబద్ధాలను నిజాలుగా చెప్పే ప్రతిభ ఉంటే చాలు. తీయని మాటలు రుచించినంతగా నిజాలు రుచించవు. తీయని మాటలతో నిజాన్ని కప్పిపుచ్చే వారిని పట్టుకోవడం కష్టం. మాటలు కోటలు దాటుతున్నాయి కానీ చేతలు గడప దాటడం లేదు. అదీ పరిస్థితి. సహృదయంతో అర్థం చేసుకుంటారని అనుకుంటున్నాను. మావైపు నుంచి constructive criticism ఉంటుంది. మీరు చేసే మంచి కార్యక్రమాలను బరాబర్‌గా చెబుతాం.

శ్రీ కొంపల్లి యాదవరెడ్డి: గౌరవ సభ్యులు జియస్‌డిపి, గ్రోత్ రేటు గురించి మాట్లాడారు. నిజమే, ఉమ్మడి రాష్ట్రంలో రూ.1486022కోట్లలో మన వంతుగా, మన వాటాగా రూ.61వేల కోట్ల అప్పు వచ్చింది. ఆ తర్వాత మనకి అప్పుల భారం పెరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో వాళ్లు ఏ రంగానికి ఖర్చు పెట్టకుండా తెలంగాణాని నిర్లక్ష్యం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఒక్క పవర్ సెక్టారులోనే రూ.91వేల కోట్ల పెట్టుబడి పెట్టాం. ఇంకా వాటర్‌గ్రిడ్, ఇరిగేషన్‌లో మనం ఖర్చు చేశాం. ఈ అప్పుల భారం ఎలా పెరిగిందో చూడాలి. పవర్ లేదు కాబట్టి దాన్ని తీసుకురావడానికి రూ.91వేల కోట్ల పెట్టుబడి పెట్టవలసి వచ్చింది. ప్రగతిశీల రాష్ట్రంలో అప్పులు తప్పవు.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: సార్, యాదవరెడ్డిగారు చాలా సీనియర్ సభ్యులు, ఈసభకి ఆయన మూడుసార్లు ఎన్నికయ్యారు. రూ.91వేల కోట్లను కేవలం పవర్ సెక్టారులో పెట్టామని చెప్పారు. తమరి ద్వారా వారిని కోరేదేమంటే – మీరు ఈవిషయాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారికి చెప్పండి. మేము పదేపదే చెబుతున్నాం. బైఫరకేషన్ యాక్ట్ ప్రకారం మనకు యన్‌టిపిసి నుంచి నాలుగువేల మెగావాట్లు, ఒక్కొక్క మెగావాట్ రూ.6వేల కోట్లయితే రూ.24వేల కోట్లతో మనకు పవర్ వస్తుంది, అది కూడా తక్కువ రేటులో దొరుకుతుంది. ఇప్పటికే 21మాసాలు పూర్తయింది. ప్రక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వాళ్లు కేంద్రాన్ని అడిగి ఐఐటి, ఐఐఐటి, ఎయిమ్స్, పెట్రోలియం యూనివర్సిటీ తెచ్చుకున్నారు. మనం కేంద్రాన్ని అడిగింది రెండే రెండు. అవి ఒకటి – ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకి జాతీయ హోదా కల్పించాలని, రెండు – యన్‌టిపిసి ద్వారా నాలుగువేల మెగావాట్ల విద్యుత్ ఇవ్వాలని. యన్‌టిపిసి ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్ యూనిట్‌కి రూ.2లు లేదా రూ.2.40పైసలు పడుతుంది, అదే ఇంపోర్టెడ్ కోల్‌తో తయారైన విద్యుత్ యూనిట్‌కి రూ.5 నుంచి రూ.6లు అవుతుంది. ఇది చాలా భారం అవుతుంది. ఇక్కడ ఉన్న సభ్యులమంతా కలిసి గౌరవ ముఖ్యమంత్రిగారికి చెబుదాం, let us first concentrate on NTPC.

(సభ్యులు శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి నుంచి అంతరాయం)

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, మీరు మా రెస్క్యూకి రావాలి. ఇది మంచి సాంప్రదాయం కూడా కాదు. మనిషికి సత్యం కావాలి, అసత్యం అనుభవంలోకి రావాలని అంటారు. నిన్న రాజ్యాంగం గురించి ఒక సభ్యుడు మాట్లాడారు. ఏ సమయానికి ఏమి చేయాలో గొప్ప కార్య నిర్వహణ చెప్పారు. మనిషిచేసే పనిలో నిజాయితీ అవసరం. వాళ్ల అంతరాత్మ సాక్షిగా ఏమి జరుగుతోందో వాళ్లకి కూడా తెలుసు.

కరువు, తాగునీరు, వ్యవసాయం ...గవర్నర్ ప్రసంగంలో కరువు నివారణ చర్యల గురించి చెప్పలేదు. ఈరోజు ప్రజలు ఆశిస్తున్నారు. కేంద్రం కూడా శీతకన్ను వేసింది. కేంద్రానికి వీళ్లిచ్చిన నివేదికలో రూ.300కోట్లు, లేదా రూ.400కోట్లు అడిగినట్లున్నారు. అది ఏవయాలకో తెలియదు. రూ.50కోట్లో, రూ.80కోట్లో తాగునీటికి ఇచ్చారు. ఈరోజు వ్యవసాయం కుదేలైపోయింది. రైతులకు మొత్తం ఎన్ని అప్పులున్నాయో తేల్చడానికి నాగిరెడ్డి కమిటీ వేశారు. వాస్తవ లెక్కల ప్రకారం అవి రూ.23480కోట్లు, బంగారం

తాకట్టుపెట్టి తెచ్చుకున్న అప్పులు, ఇతరత్రా అన్నీ కలుపుకొని. అయితే అవి మొత్తం రూ.17047.53కోట్లని అంటున్నారు. ఇప్పుడు ఒకేసారి మాఫీ చేసే పరిస్థితి లేదు. మూడో దశ రుణమాఫీ ఇప్పుడు ఇస్తామని చెబుతున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఒకేసారి రుణాలను మాఫీ చేస్తే రైతులకు కొంత రిలీఫ్ ఉంటుంది.

రైతులకు పంట రుణాల క్రింద ఇంకా రూ.11వేల కోట్లు ఇవ్వవలసి ఉంది. టార్గెట్ రీచ్ కాలేదు. పంట రుణాల క్రింద రైతులకు ఇవ్వవలసిన రూ.27999కోట్లలో రూ.16వేల కోట్లు మాత్రమే ఇచ్చారు. ఈ రుణ మాఫీ లబ్ధిదారులు మొత్తం 35.82లక్షల మంది రైతులు. నిధులు దుర్వినియోగం అవుతున్నాయని, ఒకేసారి రుణాలు మాఫీ చేయకపోతే రూ.1700కోట్లు మిగులుతాయని అధికారులు ఇచ్చిన నివేదికల ప్రకారం మీరు చేయడం చాలా అన్యాయం. లక్ష కోట్ల బడ్జెటు పెడుతున్న సందర్భంలో రైతుల గురించి ఆలోచించండి. వ్యవసాయదారుడైన ఒక ముఖ్యమంత్రి హయాంలో, ఫార్మ్ హౌస్ నిర్వహిస్తున్న ఆయనకి రైతు ఆదాయ వనరులు ఏమిటో తెలుసు. ఆయన దయార్ద్రహృదయుడని మీరేదైతే అనుకుంటున్నారో మేము కూడా అలాగే భావిస్తున్నాం. గతంలో కూడా అప్పీల్ చేశాం, వ్యవసాయశాఖ మంత్రి గారు కూడా రైతే. ఒకేసారి రుణాలను మాఫీ చేస్తామని, అతి తొందర్లో చేస్తామని ఈసభలో మీ సమక్షంలోనే అస్యూరెన్స్ ఇచ్చారు అధ్యక్షా. ఆ విషయంపై మాట్లాడిన పాపానికి ఆ హౌస్‌నుంచి, ఈ హౌస్ నుంచి మమ్మల్ని బయటకి పంపించారు ఆనాడు. ఇప్పటికైనా సరే ఈ బడ్జెటులో ఒకేసారి రైతు రుణాలను మాఫీ చేయాల్సిన అవసరం ఉంది. మూడు దశల్లో చేస్తామని గవర్నర్ ప్రసంగంలో చెప్పారు, మేము దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.

ఉపాధి హామీ పథకం చాలా ముఖ్యమైనది. ఉపాధి లేక మహబూబ్ నగర్ జిల్లాలో బాంబేకి వలసపోతున్నారు. తెలంగాణ మొత్తంలో 5601171 జాబ్‌కార్డులుంటే, బిసి జనాభా 51శాతం, యస్సీ జనాభా 24శాతం, మిగిలిన వాళ్లు యస్టీలున్నారు. కేంద్ర బడ్జెటులో ఉపాధి హామీకి రూ.38500కోట్లు ఇచ్చారు. స్టేట్ కాంపోనెంట్ క్రింద ఇవ్వవలసిన రూ.300 కోట్లు పెండింగులో ఉంది. ఉపాధి హామీ క్రింద కూలీలకు ఇవ్వవలసిన రూ.300కోట్ల బిల్స్ పెండింగులో ఉన్నాయి. అది కూడా గవర్నర్ ప్రసంగంలో మెన్షన్ చేయలేదు. చాలా అన్యాయం. కరువు విలయతాండవం చేస్తున్న పరిస్థితుల్లో వారు సహృదయంతో అర్థం చేసుకోవాలి. రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల మండలం, ఆలూరులో గతంలో ప్రధానమంత్రి ఈ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించారు. ఒక్క రంగారెడ్డి జిల్లాలోనే రూ.35కోట్ల పెండింగు బిల్స్ ఉన్నాయి. ప్రజలు ఉపాధి లేక వలసపోతున్నారు. మెటీరియల్ కాంపోనెంట్ 40శాతం, లేబర్ కాంపోనెంట్ 60శాతం ఉంటుంది. దయచేసి ఆలోచించాలి.

ఇక ఇరిగేషన్ విషయానికి వస్తే – పోలవరం ప్రాజెక్టు రీడిజైనింగ్ గురించి రెండు సభలలో తీర్మానం చేసుకున్నాం. హనుమంతరావు గారు లాంటి నిపుణులు ఇచ్చిన నివేదికలున్నాయి. చాలా మంది చెప్పారు. సార్, ఇప్పుడున్న పోలవరం డిజైనుతో మా ఖమ్మం జిల్లా ఇంకా మునిగిపోతుంది, భద్రాచలం టౌను ఉండదు, దుమ్ముగూడెం ఉండదు, బ్యారేజీలు కట్టాలన్నారు. ఏడు మండలాలను అన్యాయంగా కలిపేసుకున్నారు, బుల్డోజ్ చేశారు. మూడు, నాలుగు లక్షల గిరిజనుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. తాగునీరు, వైద్యం, బేసిక్ రెవెన్యూ సర్టిఫికేట్లు లేవు, అసలు అక్కడ పాలనే లేదు. ఆ రాష్ట్రంలో కలిపేశారు, టెక్నికల్‌గా ఆ ప్రభుత్వమే పాలన అందించాలి అక్కడ. కానీ ఈ ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆరువవాసాలు సహాయం చేసింది. ముఖ్యమంత్రిగారికి మేము రిప్రజెంట్ చేస్తే వాళ్లు సెటిల్ అయ్యేంత వరకు కొన్ని అత్యవసర సేవలు అందించమని చెప్పారు. మొన్నటి వరకు మనతో కలిసి ఉన్నారు కాబట్టి వీలైనంత వరకు సదుపాయాలు కల్పించమని చెప్పారు. కొంతవరకు మేలు జరిగినా చింతూరు నుంచి అనేక రిప్రజెంటేషన్స్ వచ్చాయి. మేము అక్కడ ఉండం, మాప్రాంతమైన భద్రాచలానికి తీసుకొచ్చి మీలో కలుపుకోండి,

మేము ఈ దుర్భరమైన బతుకులు గడపలేమని చెబుతున్నారు.

అలాంటి పరిస్థితుల్లో పోలవరం రీడిజైనింగు గురించి ఆలోచించవలసిన అవసరం ఉంది. దాని గురించి గవర్నర్ ప్రసంగంలో ఒక్క మాటంటే ఒక్క మాట కూడా చెప్పలేదు, ప్రభుత్వం సూచించిందే అందులో చెబుతారు కాబట్టి ప్రభుత్వ దృక్కోణం ఏమిటో చెప్పలేదు. కనీసం పోలవరం రీడిజైనింగు గురించి కేబినెట్‌లో చర్చిస్తారని అనుకున్నాం. ఇది నిజంగా రాజ్యాంగానికి అవమానమా కాదా? ఈ చట్టసభలో తీర్మానం చేసి, స్వయంగా ముఖ్యమంత్రిగారే ప్రధానమంత్రి దగ్గరకు డెలిగేషన్ లీడ్ చేస్తామని చెప్పిన తర్వాత ఈవిధంగా చేస్తే ఇది దేని కిందకు వస్తుంది? మన హౌస్‌కి గౌరవం లేదా? ఆ హౌస్‌కి గానీ, ఈహౌస్‌కి గానీ గౌరవం లేదా? ఇప్పుడున్న డిజైన్ ప్రకారం ప్రాజెక్టు నిర్మాణం చేస్తే చాలా ఇబ్బంది అవుతుంది, దాన్ని రీడిజైన్ చేయండని కోరుతూ యునానిమస్‌గా తీర్మానం చేసి ప్రధానమంత్రి దగ్గరకి అఖిలపక్షం పోదామని సాక్షాత్ ముఖ్యమంత్రిగారే చెప్పారు. రికార్డు చూడండి, అందులో ఉంది. గవర్నర్ ప్రసంగంలో పోలవరం రీ-డిజైనింగు గురించి మెన్షన్ చేయకపోవడం చాలా అన్యాయం. దాని మీద దృష్టి పెట్టవలసిన అవసరం ఉంది. గౌరవ హోంశాఖ మంత్రిగారు ఇక్కడ ఉన్నారు కాబట్టి చెబుతున్నాను. అక్కడ చాలా డిస్టర్బెన్సెస్ ఉన్నాయి.

ఖమ్మం జిల్లా సభ్యులు బలసాని లక్ష్మీనారాయణ ఇంతకు ముందు ఆపరేషన్ ఆకర్ష్, మోరల్‌వ్యాల్యూస్ గురించి చెప్పారు. ఇక్కడి నుంచి అక్కడికిపోయి 60 సంవత్సరాలలో ఏమి జరిగిందో చెప్పేవాళ్లు వాళ్లే. తెలుగుదేశం ప్రభుత్వంలో ఉండి, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉండి, 60 సంవత్సరాల ట్యాగ్‌లైన్ వీళ్లు చెబితే మాకు ఆశ్చర్యంగా ఉంది. ఇది మీ పాపమే, మీ పాపాన్ని కడుగుతున్నాం, ఎలక్షన్స్‌లో గెలిచాం, ఓడిపోయినా మీకు బుద్ధి రాలేదు అంటున్నారు. అలాంటి మాటలు చట్టసభలలో వినడం దురదృష్టకరం. ఉద్యమ సమయంలో నానుంచి కూడా అలాంటి మాటలు వచ్చి ఉండవచ్చును గానీ ఇలాంటి మాటలు చట్టసభలకి గౌరవం కాదు.

సార్, మామూలుగా వర్షాకాలం, ఎండాకాలం, శీతాకాలమని మూడు కాలాలు ఉంటాయి. నాలుగో కాలంగా కెసిఆర్ కాలం నడుస్తోందని అనుకుంటున్నాం. ప్రకృతి ధర్మం, సైకిల్ తిరుగుతూనే ఉంటుంది. ముఖ్యమంత్రిగారు ఒక మంచి మాట చెప్పారు. ఆయన ఏమన్నారంటే .. ఈ గెలుపుకి పొంగిపోవద్దు, ఇంకా మన బాధ్యత పెరిగిందని చెప్పారు. ముఖ్యమంత్రిగారు చెప్పిన దాన్ని స్వీకరిస్తున్నాం. మాట్లాడితే మేము గెలిచాం, మేము గెలిచాం, మీరు ఓడిపోయారని అంటున్నారు. మరి మీరు ఓడిపోయినప్పుడు? అధ్యక్షా, గెలుపు ఓటములు సహజం. అదే ప్రామాణికంగా పెట్టుకోవడం చాలా అన్యాయం.

విద్యా హక్కు మిథ్య. యుపిఏ-1, 2లో సోనియాగాంధీ గారి నేతృత్వంలో చాలా చట్టాలు తీసుకొచ్చాం. సమాచార హక్కు చట్టం, ఆహార భద్రతా చట్టం ఈవిధంగా ఎన్నో రకాల చట్టాలు తెచ్చాం. కాకపోతే అంత టెక్నాలజీ, ఆర్ట్ మాకు లేదు. మాకు మంచి ఆర్ట్ ఉండి ఉంటే మేము ఇక్కడెందుకు కూర్చుంటాం, వాళ్లెందుకు అక్కడ కూర్చుంటారు? తెలంగాణ ఇచ్చిన తర్వాత వాళ్ల స్పీడులో పది శాతం చెప్పుకున్నా తెలంగాణ ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించేవాళ్లేమో! Any way, ప్రజలు ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్యంలో ఆమోదించాల్సిందే. చాలా సంతోషం, సోనియాగాంధీగారే తెలంగాణ ఇచ్చారని హోం మినిస్టర్ ఆన్ రికార్డు చెబుతున్నారు, ఓ.కె., ఇక్కడ బాగా చెబుతున్నారు.

ఈటల రాజేందర్‌గారు ఇదే సభలో చెప్పారు, ఒక లక్షా ఏడువేల ఉద్యోగాల ఖాళీలున్నాయని చెప్పారు. ఇప్పుడు అన్నీ కలిపి 56150 మాత్రమే ఉన్నాయని అంటున్నారు, కాంట్రాక్ట్ ఉద్యోగాలను క్రమబద్ధీకరించిన విషయాన్ని ఇందులో కలిపారు. ఇవన్నీ కలిపితే 56150 ఖాళీలున్నాయని అంటున్నారు. నిరుద్యోగులు చూస్తున్నారు. మన నీళ్లు, మన భూములు, మన ఉద్యోగాలు అని చెప్పి రాష్ట్రాన్ని సాధించుకున్నాం. మన ప్రభుత్వం వచ్చింది, దయచేసి ఆలోచించండి. ఇది చాలా అన్యాయం. ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వవలసిన అవసరం ఉంది. టెట్‌కి ఈరోజు

నోటిఫికేషన్ ఇస్తున్నారు. ఊరించి, ఊరించి ఇచ్చారు, ఇంతకాలం కోచింగు సెంటర్లను పెంచి పోషించారు. ఎన్ని డేట్లు ఇచ్చారండీ? అక్టోబర్ నుంచి పదిసార్లు ప్రకటించారు. లక్షలాది మంది ధర్నాలు చేశారు, ఈ టెట్, డియస్సీకి సంబంధించి నేను కూడా ఇందిరాపార్కు దగ్గర ధర్నాకు వెళ్లాను.

ఇరిగేషన్ విషయంలో చాలా ఆరోపణలు వస్తున్నాయి. రీడిజైనింగ్, రీఇంజనీరింగ్‌కి సంబంధించి సెపరేటుగా మీటింగు పెడతామన్నారు. సార్, ఒక ఉదాహరణ చెబుతున్నాను. ఒక సెల్‌ఫోను రూ.100లు అనుకుంటే, ఎస్టిమేట్ చేసే సంస్థ దాన్ని రూ.200లుగా బూస్టప్ చేస్తుంది. టెండరు పిలుస్తారు, లోయస్ట్ టెండర్ రూ.150లని అంటారు. ప్రజల దృష్టిలో లోయస్ట్, కాని ఒర్జినల్ కాస్ట్ రూ.100లు మాత్రమే. ఆ రకంగా ఇరిగేషన్‌లో జరుగుతోందనే అనుమానాలు బయట ఉన్నాయి. అలా జరగకుండా ఉండాలన్నదే మాకోరిక. ఎవరైతే తెలంగాణాని అడ్డుకున్నారో, ఎవరైతే శ్రీకృష్ణ కమిటీ రిపోర్టును ఉల్టా చేసి రాయించారని మీరు ఆరోపణ చేశారో, నాగార్జునసాగర్ మోడ్రనైజేషన్ పనుల్లో కుంభకోణాలకు పాల్పడినపుడు విజిలెన్స్ కమిటీ ఎవరిమీదైతే రూ.7కోట్లు, రూ.8కోట్లు పెనాల్టీ వేశారో ఆ సంస్థలే ఇప్పుడు టెండర్‌కి వస్తున్నాయి. రావద్దని అనడం లేదు. కానీ మన తెలంగాణాకి చెందిన కాంట్రాక్టర్లు ఇచ్చిన రెప్రజెంటేషన్స్ నా ఫైలు నిండా ఉన్నాయి. అయ్యా, మాకు అన్యాయం జరుగుతోంది, తెలంగాణ వచ్చిన తర్వాత రూ.10కోట్ల లోపే పెట్టారు. 2ఎయన్‌బి బిడ్‌ని తీసేసి 3ఎయన్‌బి చేశారు. రెండువేల కెపాసిటీ ఉన్న వాడికి ఇరవైవేలు ఇస్తున్నారు. వాడు మధ్యలో వదిలిపెట్టి పోతే ఎవరు బాధ్యులు. మళ్లీ ఎస్కలేషన్స్, మళ్లీ డిలే అయ్యే పరిస్థితి ఇరిగేషన్‌లో ఉంది. గౌరవ మంత్రివర్యులుంటే ఈవిషయాలు ఆయనకి చెప్పేవాడిని. దయచేసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లండి.

జూనియర్ కాంట్రాక్ట్ లెక్చరర్స్, సీనియర్ కాంట్రాక్ట్ లెక్చరర్స్‌ని రెగ్యులరైజ్ చేయడానికి యుజిసి నిబంధనలు అడ్డు వస్తాయేమో దయచేసి చెక్ చేసుకోవాలి. ఎడ్యుకేషన్ మినిస్టర్ సభలో లేరు కాబట్టి ఇతర మంత్రులు నోట్ చేసుకోవాలని కోరుతున్నాను.

(సభ్యులు శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి నుంచి అంతరాయం)

యుజిసి నిబంధనలు అడ్డు వస్తాయేమోననే అనుమానం ఉందని చెప్పాను. మీరు కాంట్రాక్ట్ ఉద్యోగులకు అస్యూరెన్స్ ఇచ్చారు. చేసేటపుడు ఇటువంటివి కరెక్టుగా చేయమని చెబుతున్నాను. ప్రధానమంత్రి సింఛాయ్ పరియోజన పథకాన్ని కేంద్రం ప్రారంభించింది. మహారాష్ట్ర అంతర్రాష్ట్ర మండలి ఒప్పందం జరిగింది.

1.20 మ. ప్రభుత్వం టిఎస్ ఐపాస్ అనే industrial policy తీసుకువచ్చింది. చాలా బ్రహ్మాండంగా ఉందని అంటున్నారు. ఒక్క గజం కూడా అన్యాక్రాంతం కానివ్వమని చెప్పారు. చాలా విషయాలున్నాయి, పరిశ్రమల శాఖ మాత్యులుంటే వారికి కూడా చెప్పే వాడిని. Industrial Infrastructure Corporation allotment అయి విపరీతంగా బూస్టప్ అయ్యారు. కానీ, పరిశ్రమలు స్థాపించలేదు. హౌసింగ్ సొసైటీ విషయంలో ఇదే హౌజ్‌లో తీర్మానం చేయడం జరిగింది. చాలా బాధతో చెబుతున్నాను. ఫిల్మ్‌నగర్ హౌసింగ్ సొసైటీలో ఒక పార్కు కూడా కట్టారు. అది సుప్రీంకోర్టు జడ్జిమెంట్‌కి వ్యతిరేకంగా ఉంది. మేము అక్కడ పర్యటించి కూడా వచ్చాము. కానీ, ఏదో పేరుతో ఛైర్మన్ గారు అసలు హౌసింగ్ సొసైటీ సమావేశాలే ఏర్పాటు చేయడం లేదు. పనిచేసే కమిటీగా ఉంటాము, ఏదో పేరుకు మాత్రంగా ఉండమని ముందే చెప్పాము. గౌరవ ముఖ్యమంత్రి గారికి ఆరోజే చెప్పాను. ఒకవేళ హౌసింగ్ స్కాంలో మీరు రికవరీ గనుక చేస్తే, నాకున్న సమాచారం ప్రకారం రూ.5వేల నుండి రూ.10వేల కోట్ల వరకు రెవెన్యూ రికవరీ వస్తుంది. అంత అన్యాక్రాంతం అయింది. ఈరోజు మార్కెట్ వ్యాల్యూ ప్రకారం రికవరీ చేస్తే ఖమ్మం టౌన్‌లోని ఒక్క లకారం చెరువు నుండే రూ.500కోట్లు రెవెన్యూ రికవరీ చేయవచ్చు. అన్యాక్రాంతం ఏ ప్రభుత్వం హయాంలో జరిగినా అన్యాక్రాంతమైన వాటి మీద చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

ఫీజ్ రీ-యింబర్స్‌మెంట్ విషయంలో ప్రైవేటు వారి దోపిడీ విపరీతంగా ఉంది. గౌరవ విద్యాశాఖ మంత్రి గారికి అభినందనలు తెలుపాలి. ఎందుకంటే, 12 పాఠశాలలకి నోటీసులు పంపించారు. అది మామూలు దోపిడీ కాదు. కార్పొరేటు దోపిడి. దానిని నియంత్రణ చేయాల్సిన అవసరం ఉంది. విద్యా హక్కును ఉపయోగించుకోవడంలో మన రాష్ట్రం 0.1శాతంలో ఉంది. మొత్తం భారతదేశంగా చూసుకుంటే ఢిల్లీ నెం.1, ఆంధ్రప్రదేశ్-0, మనం 0.1లోనో, 0.5లోనో ఉన్నాము. ఎందుకంటే విద్యా హక్కు చట్టాన్ని తప్పనిసరిగా అమలుపరచాలి. ప్రైవేటు విద్యా సంస్థల్లో కూడా తప్పనిసరిగా 25శాతం సీట్లు ఇవ్వాలి.

ఆసుపత్రుల్లో చూసుకున్నా, విపరీతమైన దోపిడి ఉంది. కార్పొరేటు ఆసుపత్రుల్లో చాలా ఇబ్బందులున్నాయి. వాటిలో చాలా enactments తీసుకురావాలి. వీటి గురించి కూడా గవర్నర్ గారి ప్రసంగంలో పెట్టలేదు. బ్రహ్మాండంగా నాలుగు ఆసుపత్రులు నిర్మిస్తున్నామని అన్నారు. దానికి సంతోషం. కానీ, గతంలో రాజులు మారువేషంలో వెళ్లినట్లుగా గౌరవ ముఖ్యమంత్రి గారు సెక్యూరిటీ లేకుండా వెళ్లి గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులను సందర్శిస్తే, ఎలాంటి పరిస్థితులున్నాయో తెలుస్తుంది. అక్కడ కనీసం మంచినీళ్లు లేవు. నిమ్స్ ఆసుపత్రిలో మూడు షాపులుంటే మూడు మెడికల్‌షాపులు మూసివేశారు. ఒక్క ఔట్‌లెట్‌లో అత్యవసర మందులు దొరకడం లేదు. డాక్టర్లు కంప్లైంట్లు చేశారు. వీటన్నింటిని గౌరవ మంత్రి వర్యులు గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి సరిదిద్దాల్సిన అవసరం ఉంది.

మారుమూల ప్రాంతాల్లో కూడా ప్రైమరీ హెల్త్ సెంటర్ల పరిస్థితి బాగాలేదు. వాటిని కూడా సరిదిద్దాలి. ఎందుకంటే, National Rural Health Mission ద్వారా అనేక నిధులు వచ్చినా కూడా మనం ఉపయోగించుకోవడం లేదు. National Rural Health Mission (NRHM) నిధులు కొన్నిచోట్ల దుర్వినియోగం కూడా అయ్యాయి. వాటిని రెవ్యూ చేయాల్సిన అవసరం ఉంది.

ఈమధ్య గౌరవ ముఖ్యమంత్రి గారు కల్తీ పదార్థాల మీద రెవ్యూ చేసినట్లున్నారు. వారిని నేను అభినందిస్తున్నాను. పసుపులో, మసాలాల్లో, ఆయిల్, త్రాగే పాలల్లో కల్తీ. ఎక్కడా చూసినా కల్తీ. అంతా కల్తీ ప్రపంచం అయిపోయింది. ఈ కల్తీ ఆరోగ్యాల మీద చాలా విపరీతంగా చెడు ప్రభావం చూపిస్తుంది. కల్తీమీద హోంశాఖా మాత్యుల వారు కొరడా ఝులపకపోతే మంచిది కాదు. చట్టానికి పదును చేయాల్సిన అవసరం ఉంది. గౌరవ ముఖ్యమంత్రి గారు హార్టీ కల్చర్ శాఖకి నగర పరిసర ప్రాంతాల్లో food processing units పెట్టమని అప్పజెప్పినట్లుగా నేను చూశాను. food processing system కూడా యుపిఏ హయాంలో వచ్చింది. కొంతమంది డబ్బు సంపాదనే ధ్యేయంగా కల్తీ చేస్తున్నారు.

అలాగే బిసి సబ్ ప్లాన్ చేయాల్సిన అవసరం ఉంది. గవర్నర్ గారి ప్రసంగంలో మెన్షన్ చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎస్సీ/ఎస్టీ సబ్ ప్లాన్ ఎలాగైతే తీసుకువచ్చామో, ఆ రకంగా బి.సి., మైనార్టీ సబ్‌ప్లాన్ తీసుకురావాల్సిన అవసరం ఉంది. గత సంవత్సరంలో కేటాయించిన బడ్జెట్‌లో 45శాతం కూడా ఖర్చు పెట్టనట్లుగా తెలిసింది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ ప్రవేశపెట్టింది. మొత్తం రాష్ట్రంలో ఐదు వేల కోట్ల పైచిలుకు ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ రావాల్సిన అవసరం ఉంది. ఒక ఖమ్మం జిల్లాలోనే 51వేల మంది విద్యార్థులకి దరిదాపు రూ.200కోట్లు ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ రావాలి.

ముఖ్యమైనటువంటి త్రాగునీరు, సంక్షేమం, విద్యా, ఆరోగ్యం, మహిళా సంక్షేమం. మహిళా సంక్షేమం అధ్వాన్నం. వరంగల్‌లో శృతి incident ఎలా జరిగిందో తెలుసు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి గిరిజన బాలికలు ఇద్దరు అదృశ్యమయ్యారు.

Friendly Police అంటున్నారు. కానీ, పోలీసులకి కూడా ఇంకా కౌన్సిలింగ్ చేయాల్సిన అవసరం ఉంది. గోకుల్ చాట్ విక్టిమ్స్ గురించి గానీ, దిల్‌సుఖ్‌నగర్ విక్టిమ్స్ గురించి గానీ పట్టించుకోవడం లేదు. ఎందుకంటే రహీం అనే వ్యక్తి

పిల్లలు పెళ్లీడుకు వచ్చారు. అతనికి పెట్టుడు కన్ను విషయంలో కూడా లక్షల రూపాయలు ఖర్చు అయ్యాయి. ఈ విషయం ఇంతకుముందే గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువచ్చాను. హోంమంత్రి గారి దృష్టికి కూడా తీసుకువస్తున్నాను.

రబీలో నాట్లు 25శాతం వరకే అయ్యాయి. గ్రామజ్యోతి అనే ప్రణాళిక పెట్టారు. మన ఊరు–మన ప్రణాళిక అన్నారు. గ్రామీణాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం వారు నిధులు పెట్టినట్లున్నారు. ఆ రకంగా గ్రామాలను కూడా అభివృద్ధి చేయండి.

పునర్విభజన అమలు విషయంలో చిన్న చర్చ కూడా పెట్టుకుందాము. గవర్నర్ గారి ప్రసంగంలో ఏక్కడా కూడా ఇది అమలయ్యింది, ఇది అమలు కాలేదని చెప్పలేదు. నాలుగు వేల మెగావాట్ల విద్యుత్తు విషయం చెప్పలేదు. హైకోర్టు డివిజన్ ఎప్పుడో చెప్పలేదు. వెనుకబడిన ప్రాంతాలకి అస్యూరెన్స్ ఉంది. ఆ రాష్ట్రంలోని పోలవరానికి జాతీయ ప్రాజెక్టుగా ఇచ్చారు. మన దగ్గర ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టుని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించాలని చెప్పాము. అది కూడా ఊసే లేదు. గిరిజన విశ్వవిద్యాలయం, ఖమ్మంలో మైనింగ్ విశ్వవిద్యాలయం వీటన్నింటిలో దేనిని కూడా ప్రస్తావించలేదు.

గ్లోబల్ సిటీ హైదరాబాద్ అని, దానికి అరవై వేల కోట్లు అని చెప్పారు. అప్పులు తీసుకురావాల్సిన పరిస్థితి వస్తుంది. చేయండి, చేయవద్దని చెప్పడం లేదు. ప్రతిపక్ష పార్టీగా రాష్ట్రాభివృద్ధిలో కలిసి వస్తాము. అదేవిధంగా ఎంప్లాయిస్ విషయంలో పిఆర్సి ఎరియర్స్ పెండింగ్‌లో ఉంది. హెల్త్‌కార్డుల విషయం కూడా చూస్తే, హెల్త్‌కార్డులు ఏ ఆసుపత్రులు కూడా recognize చేయడం లేదు. ఇలాంటి అనేక విషయాలున్నాయి.

నతత్ర దేశే దుర్భిక్షునంచ దుఃఖహా ప్రవర్తతే
నకాలే బ్రియతే ఖచ్చుతా పూజతే యత్ర చండికా

గౌరవ ముఖ్యమంత్రి గారు చండీమాతకి చాలా పూజలు చేశారు. ఎక్కడ చండీ యాగం జరిగితే అక్కడ దుర్భిక్షం ఉండదు. దుఃఖం అనేది రాదు. అకాల మరణాలు ఉండవు రైతులతో సహా అని ఆశిస్తూ, మంచి జరగాలని కోరుకుంటూ, మీరిచ్చిన అవకాశానికి ధన్యవాదాలు.

మిస్టర్ ఛైర్మన్ : భోజన విరామం కొరకు సభను మధ్యాహ్నం మూడు గంటల వరకు వాయిదా వేయడమయినది.

( భోజన విరామం కొరకు సభను మ.1.30 ని.లకు వాయిదా వేయడమైనది )

**3.20 మ.** (మధ్యాహ్న భోజన విరామం అనంతరం మధ్యాహ్నం 3.33 నిమిషాలకు సభ పునః ప్రారంభమైంది. అధ్యక్ష స్థానంలో గౌరవ ఛైర్మన్ ఉన్నారు.)

మిస్టర్ ఛైర్మన్: గవర్నర్ ప్రసంగానికి, ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చకు, గౌరవ ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పవల్సిందిగా కోరుతున్నాను.

## III. గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగినచర్చకు ముఖ్యమంత్రిగారి ప్రత్యుత్తరము.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు : గౌరవ ఛైర్మన్ గారు, గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో, మన రాష్ట్రంలో శాసన మండలిలో చర్చలో పాల్గొన్న సభ్యులు, గౌరవనీయులు శ్రీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు, శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్, శ్రీ ఎన్. రామచంద్ర రావు, శ్రీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి, శ్రీ పురాణం సతీష్‌కుమార్, డా. ఆర్. భూపతి రెడ్డి, శ్రీ కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి, శ్రీ కసిరెడ్డి నారాయణ్ రెడ్డి, శ్రీ సుంకరి రాజు, శ్రీమతి ఆకుల లలిత, శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్, శ్రీ యం.యస్ ప్రభాకర్ రావు, శ్రీ యం. శ్రీనివాస్ రెడ్డి, శ్రీ నారదాసు లక్ష్మణరావు, శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి, శ్రీ టి. భానుప్రసాద్ రావు, శ్రీ సయ్యద్ అల్తాఫ్ హైదర్ రజ్వీ, శ్రీ బలసాని లక్ష్మీ నారాయణ, శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిగార్లు మొత్తం 20 మంది సభ్యులు చర్చలో పాల్గొనడం జరిగింది. సభ్యులందరికీ నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శాసన సభలో లేవనెత్తిన అంశాల్లో ఒకట్రెండు మినహాయిస్తే ఆల్మోస్ట్ సిమిలర్ పాయింట్స్ ఇక్కడ కూడా గౌరవ సభ్యులు చర్చకు పెట్టడం జరిగింది. కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రం. చాలా గొప్ప సూచనలు వస్తాయని, బాగా ఆశించడం జరిగింది. గౌరవ సభ్యుల నుండి అంత బాగా సలహాలు, సూచనలు రాలేదని నేను భావిస్తున్నాను. కొన్ని విషయాలను గౌరవ సభ్యులకు తెలియజేయాలని నేను భావిస్తున్నాను. సభలో కొంత మంది గౌరవ సభ్యులు మాట్లాడుతూ, గవర్నర్ గారి ప్రసంగం ప్రభుత్వం వ్రాసిచ్చిన స్క్రిప్టులాగా ఉందని, టిఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో లేదా కరపత్రంలాగా ఉందని, అక్కడ అసెంబ్లీలో, అలాగే ఇక్కడ కౌన్సిల్‌లో మాట్లాడారని పేపర్లో, టీవిలలో చూడడం జరిగింది.

ఎప్పుడు కూడా ప్రజాస్వామ్యంలో జరిగేదేమిటంటే, ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు పోటీ పడతాయి. మీరు అవకాశం ఇచ్చినట్లయితే, మేము అధికారంలోకి వచ్చిన తరువాత ఫలానా విషయాలు చేసి పెడతామని, ప్రజలకు హామీలు, వాగ్ధానాలివ్వడం జరుగుతుంది. ఆ పార్టీ ఎన్నికలలో పోటీ చేసి, సఫిషియెంట్ మెజారిటీ సాధించి, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకిచ్చిన వాగ్ధానాలను అమలు చేయవలసి ఉంటుంది. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉండేటటువంటి ప్రాక్టీస్. ఖచ్చితంగా టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఏదైతే చెప్పిందో, అదే చేస్తుంది. గవర్నర్ గారు కూడా అదే చెప్పారు. గౌరవ ప్రతిపక్షనాయకులు, మంత్రిగా పని చేసిన మహమ్మద్ ఆలి షబ్బీర్ గారికి కూడా తెలుసు. గవర్నర్ ప్రసంగమంటే, ఖచ్చితంగా క్యాబినెట్ ఆమోదించిందే, గవర్నర్ గారు చెప్పడం జరుగుతుంది. వేరే చెప్పడానికి గవర్నర్‌కి అధికారం లేదు. Governor means Cabinet. రాష్ట్రానికి రాజ్యాంగ అధిపతి అయిన, రాష్ట్ర కేబినెట్ చెప్పిందే, వారు చెబుతారు కానీ, వేరే చెప్పడానికి అవకాశం ఉండదు. అక్కడ పార్లమెంటులో కూడా రాష్ట్రపతి గారు కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన ప్రసంగాన్నే చదవడం జరుగుతుంది. గవర్నర్ ప్రసంగంలో అన్నీ విషయాలు ఉండవు. Broad outline. రేపు ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో ప్రభుత్వ పథకాలు ఉంటాయి. అలాగే పద్దుల వారిగా, శాఖల వారిగా, అంశాల వారిగా పూర్తి వివరాలు ఉంటాయి.

ప్రతి అంశం గవర్నర్ గారి ప్రసంగంలో టచ్ కాదు. ఒక 25 నిమిషాలు వారు మాట్లాడే ఆనవాయితీ ఉంటుంది. "Broad outline of the Government" గవర్నర్ ప్రసంగంలో ఉంటుంది. అదే ఫైనాన్స్ మినిస్టర్ గారు గానీ, కడియం శ్రీహరి గారు కానీ చెప్పే ప్రసంగంలో ప్రవేశపెట్టబోయే వివరాలు చాలా ఉంటాయి. బడ్జెట్ చర్చలకు సంబంధించి కౌన్సిల్లో 2 రోజుల చర్చ, అసెంబ్లీలో 4 రోజుల చర్చ ఉంటుంది. బడ్జెట్ చర్చలో విస్తారంగా చర్చించడానికి, సమాధానాలు రాబట్టుకోవడానికి, సభ్యులు సందేహాలను కూడా తీసుకోవడానికి స్కోప్ ఎక్కువగా ఉంటుంది. అదే పందా ఇక్కడ కూడా అవలంభించడం జరిగింది. అధ్యక్షా, ఇక్కడ కొన్ని విషయాలు చెప్పవలసి ఉంటుంది. టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల ప్రణాళికలో ఏదైతే ప్రజలకు మేము హామీ ఇచ్చామో, ఒక్క కెజి టు పిజి విద్య మినహాయించి, 99 శాతం మ్యానిఫెస్టో అమలు చేయడం జరిగింది.

కెజి టు పిజి ఇంకా అమలు చెయ్యలేదు. దానికి కారణాలు ఉన్నాయి. అదే విధంగా అమలు కానివి ఇంకా రెండు, మూడు అంశాలు ఉన్నాయి. అందులో ఒకటి తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చడం. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికే పంచాయతీ రాజ్ సంస్థలకు ఎన్నికలు జరిగిపోయాయి. ఎన్నికైన ప్రజాప్రతినిధులు బాధ్యతలు చేపట్టారు. అందువల్ల వారిని తొలగించి, తండాలుగా మార్చడం సాధ్యపడలేదు. మేము అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే తండాలను గ్రామపంచాయతీలుగా మారుస్తూ ఆర్డర్సు ఇవ్వడం జరిగింది. ఇందుకు సంబంధించి ఒక గిరిజన పార్లమెంట్ సభ్యుడి సహకారంతో ప్రభుత్వం గైడ్‌లైన్స్ ఇవ్వడం కూడా జరిగింది. అనతి కాలంలోనే అన్ని తండాలు గ్రామ పంచాయతీలుగా

రూపుదిద్దుకుంటాయని, వాటికి ఎన్నికలు జరుగుతాయని ఈ సందర్భంగా సభకు నేను హామీ ఇస్తున్నాను.

ఇక ఎస్టీలకు, మైనారిటీలకు సంబంధించి 12% రిజర్వేషన్ల విషయంలో, Yes. మేము ఇస్తామని చెప్పాము. ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. అయితే ఇక్కడ అర్థం చేసుకోవలసింది ఏమిటంటే మొత్తం రిజర్వేషన్లు 50%కి మించకూడదని సుప్రీం కోర్టు జడ్జిమెంటు ఉన్నది. కాని తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలు మాత్రం ఈ నిబంధన నుండి ప్రత్యేకంగా మినహాయింపు పొంది, వారు 50%కి మించి అమలు చేస్తున్నారు. తమిళనాడు అవలంభించిన పద్ధతినే మనం కూడా అవలంభించదలచుకున్నాము. ఆ సౌకర్యం పొందాలంటే ప్రశ్నించడానికి వీలు లేని విధంగా impeccable డేటా, సాధికారికంగా మనం సమర్పించవలసి ఉంది. ఈ విషయం గురించి రెండు కమిటీలను వేయడం జరిగింది.

మైనారిటీల కొరకు వేసిన కమిటీలో ఆమేర్ అనే అనుభవజ్ఞుడైన ఒక రిటైర్డ్ ఐఎఎస్ అధికారిని నియమించడం జరిగింది. వారు ఇంతకుముందు కమిటీలల్లో పనిచేసి, మంచి రిపోర్టులను తయారు చేశారు. వారి అనుభవం మనకు పనికి వస్తుంది. ప్రస్తుతం వారు నివేదిక తయారుచేసే పనిలో నిమగ్నమై ఉన్నారు. ఈ సభలో వీలు పడదనుకుంటే, అవసరమనుకుంటే ఒక నెల, రెండు నెలల తరువాత ప్రత్యేకంగా శాసన మండలి, శాసన సభను సమావేశ పరచి మహారాష్ట్ర అవలంభించిన పద్ధతిలోనే మన శాసన సభ, రాష్ట్ర కేబినెట్‌లో తీర్మానం చేసి, దానిని తీసుకువెళ్లి తమిళనాడు వాళ్లు ఏ విధంగా ఇన్‌కార్పొరేట్ చేయించుకున్నారో, మనం కూడా అదే పద్ధతిలో చేయించుకోవడం జరుగుతుంది. ఒకవేళ కేంద్ర ప్రభుత్వం ఇందుకు అంగీకరించకపోతే, సుప్రీం కోర్టుకి వెళతాము. ఈ దేశంలో ఒక రాష్ట్రానికి వెసులుబాటు ఇచ్చినప్పుడు, అదే మాదిరిగా మనకు కూడా ఇవ్వవలసి ఉంటుంది. 12% రిజర్వేషన్ల గురించి చెప్పాలంటే మతపరమైన రిజర్వేషన్ల గురించి అడిగితే సాధ్యపడదు. అందుకొరకు BC Commission ఉంటుంది. బిసిలలో వీరికి కూడా ఒక కేటగిరీని క్రియేట్ చేసి, ఆర్థికంగా వీరు కూడా వెనుకబడి ఉన్నారు కాబట్టి, వీరికి ఇంత పర్సెంట్ రిజర్వేషన్ అవసరం అని చెప్పి, ఆ విధంగా సమర్థించవలసి ఉంటుంది. కేంద్రంతో పోరాడైనా సరే, వారికి న్యాయపరమైన రిజర్వేషన్ కల్పించి తీరుతాం. అవసరమైతే మనందరం వెళ్లి, ప్రధానమంత్రిగారిని కలుద్దాం. అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం.

మిత్రులు షబ్బీర్ ఆలిగారు, సుధాకర్ రెడ్డిగారు మాట్లాడినారు. కొన్ని విమర్శలు చేసారు. నాది ఒకటే మనవి. ఎదుటి వారిని ఒకవేలెత్తి విమర్శిస్తే, నాలుగు వేళ్లు మన వైపుకి చూస్తుంటాయి. కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రాన్ని, అంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నలభై సంవత్సరాలపాటు పాలించింది. వారు చాలా సందర్భాలలో చాలా రకాల హామీలు ఇచ్చారు. 2009 కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన కొన్ని అంశాలు:

1. జూన్ ఒకటి, 2009వ సంవత్సరం నుండి ఇరవై నాలుగు గంటల విద్యుత్తును సరఫరా చేస్తామని కాంగ్రెస్ పార్టీ చెప్పింది. కానీ చెయ్యలేదు.

2. రైతులకు తొమ్మిదిగంటలపాటు ఉచిత విద్యుత్తు అన్నారు. కాని ఆ హామీ కూడా నెరవేరలేదు.

నేను ఆ రోజు ఉద్యమ నాయకుడిగా ఉండి, హైదరాబాద్ నుండి మంచిర్యాల వరకు, కరెంటు కోతల గురించి తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ రాజీవ్ రహదారి మీద 240 Kms. నిర్బంధం చేశాము.

3. అదే విధంగా ప్రతి వ్యక్తికి ఆరు కిలోల రేషన్ బియ్యం అందిస్తామన్నారు. అందించలేదు. ఈ రోజు మేము అందిస్తున్నాము.

4. ప్రతి ఇంటికి గ్యాస్ కనెక్షన్ కల్పిస్తాం అన్నారు. కల్పించలేదు.

5. కొత్తగా 24.5 లక్షల హెకార్ల కోసం ప్రాజెక్టులు కడతామన్నారు. ఈ హామీ కూడా అమలు కాలేదు.

6. నాలుగేళ్లలో గుడిసెలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌అని వారన్నారు. ఆ పని వారు చేసి ఉంటే, ఈ రోజు డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టే అవసరమే ఉండేది కాదు.

7. వంట గ్యాస్ ధరలు సగానికి సగం తగ్గిస్తాము. అందుకు విరుద్ధంగా రెండువందల రూపాయలు పెరిగింది.

8. కేజి నుండి పిజి వరకు ఉచిత విద్య అందిస్తామన్నారు. చెయ్యలేదు.

9.తండాలను గ్రామ పంచాయతీలుగా మారుస్తాము. మీరు మార్చలేదు. కానీ మేము ఆదేశాలు ఇచ్చాము.

ఈ విధంగా జరుగుతూ వచ్చింది. ఇందాక నేను మనవి చేసినట్లు రెండు,మూడు విషయాలు కాలానుగుణంగా కొంత సమయం తీసుకుని అమలు జరుగుతాయి. కాని ప్రభుత్వ పరంగా ఇప్పటికే మేము ఆమోదించాము. 99% of the Manifesto అమలుచేశాము. అందులో చెప్పనటువంటివి అనేకమైన విషయాలు కూడా అమలు చేశాము. ఈ రోజు హాస్టల్ విద్యార్థులకు సన్నబియ్యంతో అన్నం పెడుతున్నాము. అది మా మ్యానిఫెస్టోలో లేదు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ అనే పథకాలు తెచ్చాము. అవి మా మ్యానిఫెస్టోలో లేవు.

రాష్ట్రం ఏర్పడిన తొమ్మిదవ నెల నుండి నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా చేస్తున్నాము. రైతాంగానికి నాణ్యమైన విద్యుత్తును అందిస్తున్నాము. ఈ రోజు మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం జరగడం లేదు. వాటికి సంబంధించిన రిపేరింగ్ షాపులు మూతబడ్డాయి. తెలంగాణలో నష్టపోయినవారు ఎవరైనా ఉన్నారంటే కన్వర్టర్లు, ఇన్వర్టర్లు మరియు జనరేటర్లు అమ్ముకునే షాపులవాళ్లు. It is a fact. ఇది ప్రపంచానికి తెలిసిన విషయం. కొంతమంది నాయకులు పత్రికల్లో చెప్పారు, సభల్లో మాట్లాడారు. కరువు రావడం మూలాన విద్యుచ్ఛక్తి వినియోగం తగ్గింది, అందువల్ల కెసిఆర్ కరెంటు సప్లై చేస్తున్నాడు. లేకపోతే ఎక్కడనుంచి చేస్తాడుఅని విమర్శలకు దిగారు. కాని వాస్తవం ఏమిటంటే 2013-14, 2014-15తో పోలిస్తే, 16% విద్యుత్ వినియోగం పెరిగింది. అయినప్పటికీ కూడా ప్రభుత్వం అందుకు సంసిద్ధంగా ఉండి, అద్భుతమైన రీతిలో ముందుకు పోతున్నది.

మిషన్ భగీరథ మరొక అద్భుత పథకం. దేశంలో ఏ పార్టీ, ఏ ముఖ్యమంత్రి చెప్పలేదు వచ్చే ఎన్నికల నాటికి మేము ఈ పథకం పూర్తిచేయకపోతే అసలు ఎన్నికల్లో ఓట్లు అడగము అని. ఆ విధంగా ధైర్యంగా చెప్పిన మొట్టమొదటి ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం. నేను సంతోషంగా, సగర్వంగా ఒక విషయం మనవి చెస్తున్నాను. ఈ మిషన్ భగీరథ 2018 లోపు ఖచ్చితంగా పూర్తిచేయబోతున్నాము. 2016 డిసెంబర్ నాటికి 6200 గ్రామాలతో పాటు, 1200 మున్సిపాలిటీలకు స్వచ్ఛమైన మంచినీరు అందించబోతున్నాము. ఈ సందర్భంలో బాధ కలిగించే విషయం ఏమిటంటే ఒక ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మేమింకా పని మొదలు పెట్టకముంటే అడ్డుకునే ప్రయత్నం, అప్రతిష్టపాలు చేసే ప్రయత్నం చేస్తున్నాడు. టెండర్లలో అనుమానాలున్నాయట. ఈ సందర్భంలో ఒక విషయం మనవి చేయదలచుకున్నాను. ఇండియాలో మొబిలైజేషన్ అడ్వాన్సు లేకుండా, EPC విధానం లేకుండా, less tenders పెట్టుకున్న ఏకైక రాష్ట్రం ఈ తెలంగాణ రాష్ట్రం. మీ కాలంలో EPC విధానం పెట్టారు, వేల కోట్ల రూపాయలు మొబిలైజేషన్ అడ్వాన్సుల క్రింద ఇచ్చినారు, ఇంజనీర్లు పోయి కాంట్రాక్టర్లకి సలాం కొట్టే పరిస్థితి వారు క్రియేట్ చేసారు.

మేము అధికారంలోకి వచ్చే నాటికి ఇంజనీర్ల దగ్గర సర్వే పరికరాలు లేవు, వారు సర్వే చెయడమే మరిచిపోయారు. కాంట్రాక్టర్లే సర్వే చేయడం, వారే ఎస్టిమేట్లు వేయడం, EPC పద్ధతిలో వారు ఎంత చెబితే అంత. ఇప్పుడు మేము పారదర్శకంగా ఉండేలా On-line tenders పెట్టాము. ఎవరు తక్కువ కోట్ చేస్తే వారికి అప్పగిస్తాము. ఇందులో ప్రభుత్వ జోక్యం ఏమీ ఉండదు.

ఇక్కడ మరొక బాధాకరమైన విషయం ఏమిటంటే కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక సభ్యుడు హడ్కోకి లేఖ రాసాడు, మీరు రుణం ఇవ్వకండి, మీ సంస్థ ప్రమాదంలో పడుతుందని మన

తెలంగాణ రాష్ట్రానికి చెందిన గౌరవ పార్లమెంటు సభ్యుడు ఉత్తరం రాసాడంటే ఏమనాలి? ఇంతకన్నా దురదృష్టం ఉంటుందా? మిషన్ భగీరథ ఆగిపోవాలని అతని కోరిక. అతని ఆంతర్యం ఏమిటి? ఈ పథకం పూర్తయితే మాకు ఓట్లు పడతాయని భయమా? మరొక నాయకుడు ఇంత డబ్బు ఖర్చుపెట్టడం ఎందుకని. ఎనిమిది, పదివేల కోట్లు సరిపోదా అంటాడు. మొత్తం రాష్ట్రానికి ఎనిమిది, పదివేల కోట్లు సరిపోయే మాట నిజమే అయితే, నిన్న,మొన్నటి దాకా మీరే అధికారంలో ఉన్నారు కదా, ఆ పని మీరు ఎందుకు చేయలేదని అడుగుతున్నాను. దాన్ని మించిన మరొక మాట. మొన్నటి కిరణ్‌కుమార్ రెడ్డి ప్రభుత్వం ఒక్క చిత్తూరు జిల్లా కొరకు తాగునీటి అవసరాల కోసం ఎనిమిది వేల కోట్ల రూపాయల స్కీం మంజూరు చేసింది. కేవలం ఒక్క జిల్లాకే. ఆ నాడు మీరు కాంగ్రెస్ పార్టీలో ఉండి ఎందుకు నోరు మెదపలేదు? ఈ రోజు మేము మొత్తం రాష్ట్రానికి రూ.35,000 కోట్లు పెడితే మీకు ఎక్కువ అనిపిస్తున్నది.

నేను సిద్దిపేట నియోజకవర్గంలో 1985లో ఎం.ఎల్.ఎ.గా గెలిచాను. ఆ కాలంలో ఫారూక్ హుస్సేన్‌గారు సిద్దిపేట మున్సిపల్ కౌన్సిలర్‌గా ఉన్నారు. నీటి ఎద్దడి తీవ్రంగా ఉండేది. వేసవి వచ్చిందంటే అక్కడ యుద్ధమే జరిగేది. పరిస్థితి చాలా భయంకరంగా ఉండేది. అప్పుడు ఒకరోజు నేను సిద్దిపేట నుండి కారులో హైదరాబాద్ వస్తున్నాను. గజ్వేల్ దగ్గర ఒక ఇంజనీర్ దంపతులు నాకు కలిసారు. వారి కారుకి పంచరు కావడం వల్ల, వారిని నా కారులో ఎక్కించుకుని హైదరాబాద్‌కి తీసుకువచ్చాను. మా ప్రయాణంలో వారు నా గురించి అడిగారు. చాలా చిన్న వయసులో మీరు ఎమ్మెల్యేగా ఎన్నికయారు, ఏమేమి పనులు చేపడుతున్నారని నన్ను వారు అడిగారు. నేను అనేక విషయాల గురించి చెబుతూ, మంచినీటి సమస్య గురించి చెప్పాను. అప్పుడు వారు–నేనొక మంచి ఐడియా చెబుతా, పెరినియల్ సోర్స్ అంటే నిరంతర ప్రవాహం ఉండే సోర్స్ ద్వారా స్కీం శాంక్షన్ చేయించుకోండి, అప్పుడు మీకే బాధలుండవు అని చెబితే, అప్పుడు ఆ ఇంజనీర్ గారు ఇచ్చిన గైడ్‌లైన్స్ ప్రకారం అంచనాలు రూపొందించుకుని, రూ.76 కోట్లతో, లోయర్ మానేర్ డామ్ నుండి ఒక మంచినీటి పథకాన్ని నేను శాంక్షన్ చేయించాను. దానిని పందొమ్మిది నెలల కాలంలో నేను స్వయంగా పర్యవేక్షించి పూర్తిచేయించాను. ఇప్పటికి ఇరవై సంవత్సరాలవుతుంది. ప్రపంచంలో ఎక్కడ కరువొచ్చినా సరే, సిద్దిపేటలో మాత్రం నిరంతరంగా మంచినీరు లభిస్తుంది. తరువాత హరీష్‌రావుగారు అక్కడ ఇంకా మిగిలిన పనులు పర్యవేక్షిస్తున్నారు. అక్కడ బ్రహ్మాండంగా నీటి సరఫరా జరుగుతున్నది.

తెలంగాణ భూభాగం ఒక ప్రత్యేకమైనది. ప్రతి మూడు సంవత్సరాలకు కరువు వస్తుంది. ఇప్పుడు ఆ పరిస్థితిని మనం ఎదుర్కొంటున్నాము. మొన్న మంచినీటికి ఇబ్బందిగా ఉన్నదంటే, జిల్లాలకు వందకోట్ల రూపాయలను విడుదల చేసాము. అప్పుడు వారు ఈ డబ్బు ఏ మూలకు సరిపోదంటే, వెంటనే మరొక మూడు వందల కోట్ల రూపాయలు రిలీజ్ చేసాము. ప్రతి ఎండాకాలంలో బాధ, వర్షం తగ్గి, కరువు వస్తే బాధ, ఇది శాశ్వతంగా పోవాలంటే, కామారెడ్డి, సిద్దిపేటలో ఏ విధంగానైతే చేశామో, మొత్తం తెలంగాణ, including Hyderabad ఆ విధంగా చేస్తున్నాము. ఇంత మంచి కార్యక్రమాన్ని కూడా విమర్శిస్తూ, కాంగ్రెస్ పార్టీ సభ్యుడే రుణమిచ్చే సంస్థకు ఇవ్వకండని రాస్తే, ఇది ఏ రకంగా రాష్ట్రప్రగతికి దోహదపడినట్లు? లేక అతను ఈ రాష్ట్రప్రగతిని వ్యతిరేకిస్తున్నట్లా? దీనిని ఏ విధంగా అర్థం చేసుకోవాలి? దయచేసి సభ్యులు ఆలోచించాలని కోరుతున్నాను.

ఏది ఏమైనా ఈ పథకాన్ని పూర్తి చేసి తీరుతాము. దీనికి ఎటువంటి అద్భుతమైన ప్రశంసలు వచ్చినాయంటే ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి మన రాష్ట్ర పంచాయత్ రాజ్ శాఖ మంత్రికి ఫోన్ చేసి, అక్కడికి పిలిపించుకుని, లక్నోలో ప్రజంటేషన్ ఇప్పించుకున్నారు. అలాగే వెస్ట్ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ గారు అక్కడ నుండి ఉన్నతాధికారుల బృందాన్ని పంపించి, స్టడీ చేయించారు.

బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌గారు తన ఎన్నికల ప్రచారంలో తెలంగాణ రాష్ట్రంలో మిషన్ భగీరథ పథకం మాదిరిగా మేము కూడా ఇంటింటికి నీళ్లిస్తాము, మాకు ఓట్లు వేసి గెలిపించండని ప్రజలను కోరారు. అక్కడ నుండి కూడా డెలిగేషన్ మన దగ్గరకు వచ్చి వెళ్లింది. మన పక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా మనం సర్వే చేయించిన వ్యాప్కోస్ సంస్థను పిలిపించుకుని, ఎస్టిమేట్స్ వేయించుకునే ప్రయత్నం మొదలుపెట్టింది. ఇన్ని రాష్ట్రాలవాళ్లు మెచ్చుకుంటూ, అక్కడ కూడా అమలు జరపడానికి ఉత్సాహపడుతున్న ఇంతమంచి కార్యక్రమాన్ని అడ్డుకోవడం కరెక్టుకాదని నేను మనవి చేస్తున్నాను.

ప్రభుత్వం ఏ మంచి పని తలపెట్టినా వెంటనే తప్పులు వెదికి, తప్పుడు ప్రచారం మొదలుపెడతారు. మిషన్ కాకతీయను కమీషన్ కాకతీయ అంటారు. ఇష్టం వచ్చిన రీతిలో మాట్లాడతారు. కాకతీయులది గొప్ప రాజవంశం. ఆ నాడు పదకొండవ శతాబ్దంలో వారు మనకు 75,000 పైచిలుకు చెరువులు తవ్వించిపోయారు. రామప్ప, పాకాల, లక్నవరం పదకొండవ శతాబ్ధంలో కట్టినవి. వారి పుణ్యమాని అక్కడి ప్రజలు రెండు పంటలు పండించుకుని బ్రతుకుతున్నారు. తెలంగాణ ప్రాంతంలో 75,000 చెరువులు ఉంటే, సమైక్య పాలకులు డెలిబరేట్‌గా, క్రిమినల్ నెగ్లిజెన్స్‌తో వాటన్నింటినీ నాశనం చేసారు. ఆ నాటి వ్యవస్థ శిథిలమై, ధ్వంసమైపోయింది. తెలంగాణ వర్షపాతం, తెలంగాణ భూభాగం, ఇక్కడ ఉండేటటువంటి వాతావరణ పరిస్థితులు చాలా అద్భుతమైనటువంటి, long lasting schemes. దానిని ఆలోచన చేసి, ఖచ్చితంగా ఎవరు ఏమనుకున్నా సరే, ఎంత ఖర్చయినా సరే, ఆ నీటి వనరులను పునరుద్ధరిస్తామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

4.00 సా. మిషన్ కాకతీయ క్రింద గత సంవత్సరం తీసుకున్న వాటిలో ఆరువేల చెరువులు ఇప్పటికే పూర్తి అయ్యాయి. ఇంకొక రెండువేల చెరువులు మార్చి చివరి నాటికి పూర్తవుతాయి. మళ్లీ ఒక తొమ్మిది వేల చెరువులను తీసుకొని ప్రభుత్వం ముందుకు వెళుతోంది. అది ఒకమంచి కార్యక్రమం, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమం. ఇరిగేషన్ మంత్రిగారు ముందు డౌట్‌పడ్డారు. నేను చెప్పాను, ముందు మీరు ప్రారంభించండి, ప్రజల రెస్పాన్స్ తెలుస్తుందని చెప్పాను. చెరువుల నుంచి తీసిన మట్టిని ట్రాన్స్‌పోర్టు చేయడానికి ప్రభుత్వానికి డబ్బు ఖర్చు కావాలి కానీ కాలేదు. చుట్టు ప్రక్కల గ్రామాల రైతులు లైను కట్టి, వాళ్లే ట్రాక్టర్లను కిరాయికి తీసుకొచ్చుకుని, ఆ సారవంతమైన మట్టిని తీసుకెళ్లి వాళ్ల పొలాల్లో పోసుకున్నారు. వేసిన ఎస్టిమేట్స్ ప్రకారం ప్రభుత్వానికి రూ.250కోట్ల సేవింగ్స్ వచ్చాయి. రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి, వాళ్ల ఖర్చుతో మట్టిని తీసుకొని పోవడం వల్ల ప్రభుత్వానికి ఖర్చు లేకుండా పోయింది. వాస్తవంగా ఇలా జరుగుతున్న దాన్ని కమిషన్ కాకతీయ అని విమర్శిస్తున్నారు. ఇది ఏ విధమైన విజ్ఞత అనుకోవాలి? ఎవరు విమర్శించారో వాళ్లను అంటున్నాం. దానికి సమాధానం చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంటుంది.

రాష్ట్రంలో రహదారులు బాగా లేవని కొందరు మాట్లాడారు. రోడ్లకి సంబంధించి చరిత్రలో ఎప్పుడూ జరగని పనులు జరుగుతున్నాయి. ప్రజలందరూ హర్షిస్తున్నారు, సంతోషిస్తున్నారు. దాన్ని కూడా విమర్శించే పరిస్థితి ఉంది. హాస్టల్స్‌లో పిల్లలకి సన్నబియ్యం పెడుతున్నాం. సన్నబియ్యం పెట్టమని మమ్మల్ని ఎవ్వరూ అడగలేదు, ధర్నా చేయలేదు, డిమాండ్ చేయలేదు. ఒక సందర్భంలో చర్చ జరుగుతున్నపుడు, మా ఫైనాన్స్ మినిస్టర్‌గారు మాట్లాడుతూ, అన్నా ఇది చాలా ముఖ్యమైనది. నేను కూడా హాస్టల్‌లో ఉండి చదువుకున్నాను. పిల్లలంటే వచ్చే తరం, వాళ్లకు మంచి క్వాలిటీ ఫుడ్ పెడితే బాగుంటుందని ప్రతిపాదిస్తే వెంటనే ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా ఆదేశాలు ఇచ్చి అమలు చేస్తున్నాం. ఈవిధంగా సన్నబియ్యం పెట్టడం వల్ల మా పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెరిగిందని విద్యాశాఖామాత్యులు చెప్పారు. సన్నబియ్యం పెట్టే పథకాన్ని ఇప్పుడు పాఠశాలల వరకే పరిమితం చేశాం. కానీ వచ్చే ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి కాలేజీలు, యూనివర్సిటీలకు

కూడా దీన్ని విస్తరిస్తున్నామని సంతోషంగా, గర్వంగా తెలియజేస్తున్నాను.

రేషన్ కార్డుల విషయం నేను పోయిన సభలో చెప్పాను, మళ్లీ చెబుతున్నాను. రేషన్ కార్డుల విషయంలో we are number one in the Country. గతంలో 80.90 లక్షల కార్డులుంటే ఈరోజు 90.10 లక్షల కార్డులు ఇస్తున్నాం. ఆరోజు నాలుగు కిలోల బియ్యం ఇస్తే ఈరోజు ఆరు కిలోల బియ్యం ఇస్తున్నాం. ఉమ్మడి రాష్ట్రంలో వ్యక్తుల పరంగా 24 కోట్ల మందికిస్తే, ఇప్పుడు 2.81 కోట్ల మందికి ఇస్తున్నాం. మీరు 20 కేజీలని సీలింగు పెట్టారు. కానీ ఈరోజు నెలకి 60, 70 కిలోలు తీసుకుంటున్న కుటుంబాలు కూడా ఉన్నాయి. కుటుంబంలో ఎంత మంది సభ్యులుంటే అంతమందికి ఆరు కిలోల చొప్పున బియ్యం ఇస్తున్నాం. ఇవన్నీ మీకు తెలుసు.

ఆసరా పెన్షన్లు ఆరోజు 29 లక్షల మందికి పెన్షన్లు ఇస్తే మేము ఈరోజు 35.71లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నాం. అప్పుడు నెలకి రూ.200లు ఇస్తే, ఇప్పుడు రూ.1,000 ఇస్తున్నాం. రాష్ట్రంలో ఉండే లక్షలాది బీడి కార్మికులు అనేక దశాబ్దాలుగా అడిగినా గతంలో ఏప్రభుత్వమూ పట్టించుకోలేదు. కానీ మేము ఎలక్షన్ మేనిఫెస్టోలో లేకపోయినా వారి బాధ, అవసరాలు గుర్తించి 4.75లక్షల మంది బీడి కార్మికులకు నెలకు వెయ్యి రూపాయిల భృతి ఇస్తున్నాం. అలాగే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ప్రవేశపెట్టాం. పేద వాళ్లు తమ ఆడపిల్లలకి పెళ్లిళ్లు చేయడం ఇబ్బంది కాబట్టి ముందు ట్రయల్ బేసిస్‌లో అమలు చేశాం. ప్రభుత్వం మీద ఎంత భారం పడుతుందో తెలుసుకొని తర్వాత ఎక్స్‌టెండ్ చేద్దామనుకున్నాం. పోయిన ఆర్థిక సంవత్సరంలో ప్రారంభించాం, ఎస్సీ, ఎస్టీ పిల్లలకు ఇచ్చాం. 75వేల మంది దీని ద్వారా లబ్ధి పొందారు. ఈ ఆర్థిక సంవత్సరం నుంచి 100శాతం బిసిలకు మరియు అగ్రవర్గాలలో పేద వాళ్లుంటే, రేషన్‌కార్డులుంటే వారికి కూడా ఈ పథకాన్ని అమలు చేస్తాం. ఆ పేద వాళ్లకి కూడా లబ్ధి జరగాలి కాబట్టి చేస్తున్నాం.

మరొక ముఖ్యమైన మాట ఏమంటే – ప్రభుత్వం జీ.ఓ. నెం.58ని జారీ చేసింది. దీని క్రింద 1,25,000 మంది పేదవాళ్లకి ప్రయోజనం చేకూరుతుంది. హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలు కలిపి ఒక లక్ష మందికి, తెలంగాణాలో వివిధ పట్టణాలలో ఉన్న మరో 25వేల పేదవాళ్లకి లబ్ధి చేకూరుతుంది. వాళ్లు ఆఫీసుల చుట్టూ తిరగనవసరం లేదు, ఒక్క రూపాయి లంచం ఇవ్వనవసరం లేదు, ఎలాంటి పైరవీలు లేకుండా ప్రభుత్వమే వాళ్లకి పట్టా సర్టిఫికేట్లను ఎక్కడ గుడిసెలు వేసుకున్నారో అక్కడే వాళ్ల గుమ్మం దగ్గరికి పోయి అందిస్తోందని తెలియజేస్తున్నాను.

రైతుల రుణ మాఫీ కార్యక్రమాన్ని తీసుకున్నాం, మొత్తం రూ.17,500కోట్ల భారం, అయినప్పటికీ చిత్తశుద్ధితో అమలుచేస్తున్నాం. 50శాతం ఆల్‌రెడీ ఇచ్చేశాం, ఇంకొక విడత ఇస్తే 75శాతం అవుతుంది. చాలామంది ఒకేసారి మాఫీ చేయమని అడుగుతున్నారు. చేయగలిగే ఆర్థికపరిస్థితి లేదు. ఆ డిమాండ్ వచ్చినపుడు గతంలో అసెంబ్లీలో కూడా చెప్పాను. యఫ్ఆర్‌బియం.,కి సంబంధించి మనకి 3.5శాతానికి అర్హత ఉంది. ఫైనాన్స్ కమిషన్ ఆఫ్ ఇండియా రికమెండ్ చేసింది. ఇండియాలో రెండు రాష్ట్రాలకే ఉంది, ఒకటి–గుజరాత్, రెండు–తెలంగాణ రాష్ట్రానికి. నేను అరడజనుసార్లు ప్రధానమంత్రి గారికి విజ్ఞప్తి చేశాను. డజనుసార్లు ఆర్థిక శాఖా మంత్రి అరుణ్‌జైట్లీ గారిని రిక్వెస్ట్ చేశాను. మొన్న లాస్ట్ ట్రిప్‌లో కూడా I personally requested the Prime Minister, I personally requested the Finance Minister Sri Arun Jaitley, వాళ్లు ఇస్తామని చెప్పారు, తప్పకుండా దీన్ని చేద్దామని చెప్పారు. మొన్న ఫైనాన్స్ మినిష్టర్ బడ్జెట్‌స్పీచ్ చదువుతుంటే అందరికంటె నేను ఎక్కువ ఆసక్తిగా విన్నాను ఈవిషయం ఏమైనా చెబుతారేమోనని. దురదృష్టవశాత్తు కమిటీని అపాయింట్ చేశారే తప్ప అర్హత ఉన్న మనకి ఇవ్వలేదు. అది వస్తే, ఇంకొక రూ.3,000 కోట్లు ఈసంవత్సరంలోనే మార్చి 31కి వచ్చే అవకాశం ఉంది. వస్తే కనుక ఆలోచించి చేద్దామనుకున్నాం, కానీ రాలేదు. రైతు రుణాలన్నీ ఒకేసారి

మాఫీ చేసే అవకాశం లేదు. ఈసారి విడత ఇస్తే 75శాతం అయిపోతుంది, ఇంకొక 25శాతం వచ్చే సంవత్సరం ఇచ్చేస్తాం.

వ్యవసాయం గురించి చెప్పారు. వ్యవసాయంలో వ్యవసాయశాఖకి కేటాయించిన పద్దు మాత్రమే వ్యవసాయం కాదు. వ్యవసాయమన్నది, రైతు బాగుపడడమన్నది, బాధ పడడమన్నది, సాగునీరు కావచ్చు, ఎరువులు కావచ్చు, వాళ్లకి సప్లై చేసే కరెంటు కావచ్చు, సకాలంలో విత్తనాల సరఫరా కావచ్చు, సకాలంలో ఎరువులివ్వడం కావచ్చు, లేకపోతే పండించిన పంటకి గిట్టుబాటు ధర లభించడం కావచ్చు... ఇలా అనేక విషయాల మీద వ్యవసాయం ఆధారపడి ఉంటుంది. ఈప్రభుత్వం వచ్చిన తర్వాత విత్తనాల కొరత లేకుండా, ఎరువుల కొరత లేకుండా ఈ సంవత్సరం అందించిన విషయం రాష్ట్ర రైతాంగానికి తెలుసు. గత ప్రభుత్వ కాలంలో ఎరువుల షాపుల దగ్గర లైను కనబడేది. అన్నం తినడానికి పోతే తాము నిలుచున్న చోట తమ చెప్పులు పెట్టి, చెప్పులు లేకుండా వెళ్లి అన్నం తినివచ్చిన ఫోటోలు పుంఖాను పుంఖలుగా పేపర్లలో వచ్చాయి. కానీ ఈప్రభుత్వం వచ్చిన తర్వాత చర్యలు తీసుకొని సకాలంలో విత్తనాలు అందించాం, ఎరువులు అందించాం, కొరత లేకుండా చూశాం. కానీ దురదృష్టం వెన్నాడింది, కరువు వచ్చింది, అనుకున్న విధంగా పంటలు పండలేదు. రెండో పంట చాలా తక్కువగా వేసుకొనే ఆస్కారం కలిగింది. అందువల్ల దాని ఫలితం కనబడలేదు, కానీ రాబోయే రోజుల్లో కనబడుతుంది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడేనాటికి ఇక్కడ ఉన్న గోడౌన్స్ స్టోరేజీ కెపాసిటీ కేవలం 4 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే. రైతులు తమ ధాన్యాన్ని నిలువ చేసుకోవాలన్నా, గిట్టుబాటు ధరలేనపుడు స్టాక్ చేసుకోవాలన్నా ఇదివరకు అవకాశం ఉండేది కాదు. దేశంలో ఎరువుల కొరత ఉన్న సమయంలో మనం తెచ్చుకొని స్టాక్ చేసుకోవాలన్నా అవకాశం ఉండేది కాదు. ఈ దుస్థితిని గమనించి అదనంగా 17లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గోడౌన్స్ నిర్మించాలని భావించి ఆల్మోస్ట్ ప్రతి మండల కేంద్రంలో ఒక గోడౌన్ వచ్చేలా కార్యక్రమాలు చేపట్టాం. రాబోయే రెండు మాసాలలో అవి పూర్తి అవుతున్నాయి. అవి పూర్తయితే ఈరాష్ట్రంలో గోదాములలో నిల్వ సామర్థ్యం నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 21 లక్షల మెట్రిక్ టన్నులకు పెరుగుతుందని నేను సంతోషంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఏది చూసినా కల్తీ వస్తోంది. పత్రికలలో మనం వార్తలు చూస్తున్నాం. దాన్ని అరికట్టవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ప్రభుత్వం జోక్యం చేసుకుంటే తప్ప అది కంట్రోల్ కాదని మాకు అర్థమయింది. ఎన్ని దాడులు చేసినా, ఎన్ని కేసులు పెట్టినా, చివరికి పి.డి. యాక్ట్ క్రింద కేసులు పెట్టినా చేసే వాళ్లు చేస్తూనే ఉన్నారు. నాణ్యమైన సరుకులు మార్కెట్లోకి తీసుకొస్తేనే ఈ సమస్య పరిష్కారం అయ్యే అవకాశం ఉంది. దాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రీన్‌హౌస్ కల్టివేషన్ టేకప్ చేస్తున్నాం. భారతదేశంలోనే ఏరాష్ట్రంలో ఇవ్వని పద్ధతిలో రైతాంగానికి 75 శాతం సబ్సిడీతో మన ప్రభుత్వం గ్రీన్ హౌస్ మంజూరు చేస్తోంది. ఈ సంవత్సరం రూ.250 కోట్ల బడ్జెట్ పెట్టాం, గత సంవత్సరం రూ.250 కోట్ల బడ్జెట్ ఇచ్చాం. వేరే రాష్ట్రాల నుంచి రైతులు వచ్చి నల్గొండ జిల్లాలోని గ్రీన్‌హౌస్‌లను చూసిన తర్వాత – మీ ప్రభుత్వం కనిపించని దేవుడు అని పొగిడి పత్రికలలో చెప్పి వెళ్లారు. ఎస్సీ, ఎస్టీ రైతులు మార్జిన్ మనీ కట్టలేరు కాబట్టి, వాళ్లకి బ్యాంకులు అప్పులు ఇవ్వవు కాబట్టి నూరుశాతం సబ్సిడీతో వాళ్లకి ఈసారి గ్రీన్‌హౌస్ మంజూరు చేస్తున్నామని సంతోషంగా తెలియజేస్తున్నాను. ఇందులో 90 శాతం వ్యవసాయ శాఖ ఇస్తుంది, మిగిలిన 10 శాతం ఎస్సీ కార్పోరేషన్ ద్వారా నేను ఇస్తానని చెప్పాను. ఆ విధంగా దళిత, గిరిజన రైతులకు నూరు శాతం సబ్సిడీతో గ్రీన్ హౌజ్ మంజూరీని అమలు చేయబోతున్నామని నేను సంతోషంగా తెలియజేస్తున్నాను.

మన దగ్గర బ్రహ్మాండమైన పారిశ్రామిక విధానాన్ని తీసుకొచ్చాం. I can proudly say that this is the best Industrial Policy of the World. ఇది నామాట కాదు,

అనేక దేశాలు పొగిడాయి, రాష్ట్రాలు పొగిడాయి. 90 శాతం self-certification మీద ఈరోజు కార్పోరేటు కంపెనీలు మన రాష్ట్రానికి వచ్చే విధంగా దీన్ని తీసుకరావడం జరిగింది. దీంట్లో భాగంగా, చెప్పింది చెప్పినట్లుగా within 15 days, ఇప్పటికి 102 సంస్థలకు పర్మిషన్లు ఇవ్వడం జరిగింది. రూ.33,000 కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని సంతోషంగా తెలియజేస్తున్నాను.

ఖమ్మంలో ఒక మెగా ఫుడ్‌కోర్టు తేవడానికి, వరంగల్‌లో టెక్స్‌టైల్ పార్కు తేవడానికి ప్రయత్నాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. వాటిని విజయవంతంగా చేస్తామని మనవి చేస్తున్నాను. మనకి మెదక్ జిల్లా, జహీరాబాదులో NIMZ మంజూరైంది. గత ప్రభుత్వ హయాంలో ఇచ్చారు, ఈ ప్రభుత్వం కూడా టోటల్‌గా అప్రూవ్ చేసింది. దాదాపు 13,000 ఎకరాలలో ఒక ఇండస్ట్రియల్ పార్కు రూపుదిద్దుకుంటోందని సంతోషంగా తెలియజేస్తున్నాను.

ఫార్మా రంగంలో భారతదేశంలో ఉత్పత్తి అయ్యే బల్క్ డ్రగ్స్‌లో 33శాతం మన హైదరాబాదులో తయారవుతున్నాయి. ఫార్మా పరిశ్రమలను అధిక సంఖ్యలో ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. అందులో భాగంగానే ఫార్మా యూనివర్సిటీతోబాటు World Class Pharma Cityని కూడా హైదరాబాదు ప్రక్కన రంగారెడ్డి జిల్లాలో మనం ఏర్పాటు చేస్తున్నాం. గతంలో ఈ ఫార్మా పరిశ్రమల వల్ల చాలా దుష్ఫలితాలు వచ్చాయి. మెదక్ జిల్లా, పటాన్‌చెరు మండలం మొత్తం కలుషితమైంది, నాశనమైపోయింది. నల్గొండ జిల్లా, చిట్యాల ప్రాంతం వాళ్లు మా దగ్గర వాటిని పెట్టవద్దని అక్కడి ప్రజలు ఆందోళనలు, ధర్నాలు చేస్తున్నారు. అలాగే మహబూబ్‌నగర్ జిల్లా, కొత్తూరులో కూడా మా దగ్గర వద్దని ఆందోళనలు చేస్తున్నారు. కాబట్టి పొల్యూషన్ రాకుండా, వాళ్లు కక్కుర్తి పడకుండా ఉండాలంటే జీరో లిక్విడ్ బేస్‌కి ఆ పొల్యూషన్‌ని డైల్యూట్ చేయాలంటే ఖచ్చితంగా ఫార్మాసిటీ అవసరం. మన పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలోనే ఆ effluentని ట్రీట్ చేసే విధంగా ఈ ఫార్మాసిటీలో Centralized Effluent Treatment Plant పెట్టి చేయాలని నిర్ణయం తీసుకున్నాం. ముందు మూడు వేల ఎకరాలు సరిపోతుందని అనుకున్నాం. కానీ నేను చాలా గర్వంగా, సంతోషంగా తెలియజేస్తున్నాను, 6150 ఎకరాల భూమి మాకు కావాలని అంతర్జాతీయ స్థాయి, జాతీయ స్థాయి, మన రాష్ట్రస్థాయి ఫార్మా కంపెనీలు దరఖాస్తులు పెట్టాయని మనవి చేస్తున్నాను.

మనందరికీ తెలుసు, ఐటి రంగంలో కర్ణాటక తర్వాత రెండో స్థానంలో మన రాష్ట్రం ఉంది. నేను సంతోషంగా, గర్వంగా చెబుతున్నాను, ఈ పర్టిక్యులర్ ఇయర్‌లో మాత్రం ఐటి ఎగుమతుల్లో ఇండియాలో నెంబర్ వన్ స్టేట్‌గా తెలంగాణ రాష్ట్రం ఉంది. ఇది నేను చెబుతున్న స్టోరీ కాదు, నాస్కామ్ వాళ్లే రికార్డు చేసి చెప్పారు. రూ.68,238 కోట్ల సాఫ్ట్‌వేర్ ఎగుమతులు తెలంగాణ రాష్ట్రం నుంచి జరిగాయి. ఇండియాలో నెంబర్ వన్ స్టేట్‌గా నిలిచామని తెలియజేయడానికి సంతోషిస్తున్నాను. యాపిల్, అమెజాన్, కాగ్నిజెంట్, గూగుల్ లాంటి సంస్థలకు అమెరికాలో మెయిన్ క్యాంపస్‌లు ఉన్నాయి. After America, second largest campus మీ హైదరాబాదులోనే పెడతామని వాళ్లు మనతో యంఓయు కూడా చేసుకున్నారు. అతి త్వరలోనే ఆ కంపెనీలన్నీ మన హైదరాబాదుకి వస్తాయని తెలియజేస్తున్నాను.

టి-హబ్ ప్రారంభమైంది. దాన్ని ప్రముఖ పారిశ్రామిక దిగ్గజం రతన్‌టాటా గారు వచ్చి ప్రారంభించారు. మైక్రోసాఫ్ట్ అధినేత, చీఫ్ ఎగ్జిక్యూటివ్ సత్య నాదెళ్లవచ్చి దాన్ని ప్రశంసించి వెళ్లారు. గూగుల్ సంస్థలో పని చేసే ప్రముఖులు సుందర్ పిచ్చయ్యగారు కూడా వచ్చి వారి ప్రశంశలు అందించి వెళ్లారు. ఈ ఐటి హబ్ స్టార్టప్ హబ్‌గా మారింది, ఇది ప్రధానమంత్రిగారి పెట్ సబ్జెక్టుగా ఉంది. స్టార్టప్ ఇండియా - స్టాండప్ ఇండియా అని వారు పార్లమెంటులో చెప్పారు. ఈ స్టార్టప్ యాక్టివిటీ కేంద్రం కంటె ముందు మనమే చేశాం. నూతన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఇదొక అద్భుతమైన వేదికని తెలియజేస్తున్నాను.

శాంతి భద్రతల పరిరక్షణ విషయాన్ని నేను గర్వంగా తెలియజేస్తున్నాను. గత సంవత్సరానికి ఈ సంవత్సరానికి పోల్చి చూస్తే – 14 శాతం క్రైమ్ రేటు డౌన్ అయింది. ఇది జాతీయ స్థాయిలో చెప్పేవాళ్లు చెబుతారు. ప్రధానంగా జంటనగరాలలో పోలీసుల వైఖరి చాలా మారింది. హైదరాబాదు సిటీ పోలీసు కమిషనర్, సైబరాబాదు పోలీసు కమిషనర్ – ఇద్దరు కమిషనర్లు అద్భుతంగా పని చేస్తున్నారు. వాళ్లని మనందరి పక్షాన, తెలంగాణ ప్రజల పక్షాన నేను ఈసభా ముఖంగా అభినందిస్తున్నాను. క్రైమ్ రేటు తగ్గించడంలో గానీ, ప్రత్యేక పనితీరు ప్రదర్శించడంలో గానీ ఇద్దరు అధికారులు విజయం సాధించారు.

ఈరోజు హైదరాబాదులో పోలీసు ప్రొఫైలే మారిపోయింది. చాలా కొత్త విధానాలు తెచ్చారు. గతంలో ట్రాఫిక్ జరిమానా విధిస్తే రోడ్ల మీద డబ్బులు వసూలు చేసేవారు. ఇప్పుడు అలా చేయడం లేదు. ఇంటికి ఈ–చలానా పంపిస్తున్నారు. గతంలో పోలీసులు మామూళ్లు అడుక్కునే వాళ్లు. ఇప్పుడు మామూళ్లు అడగడం లేదు. ఈరోజు అది బంద్ అయిపోయింది. చాలా మంది చెప్పారు, ఒకప్పుడు పోలీసు స్టేషన్‌కి పోతే చాలా భయం భయంగా ఉండేది. ఇప్పుడు అలా లేదు, పోలీసు స్టేషన్‌కి పోతే గౌరవంగా కూర్చీలో కూర్చొని మాట్లాడుతున్నామని చెబుతున్నారు. ఎస్ఐ దగ్గరికి పోయినా, సిఐ దగ్గరికి పోయినా, డిసిపి దగ్గరికి పోయినా, కమిషనర్ దగ్గరికి పోయినా అదే మర్యాద మాకు లభిస్తోందని చెబుతున్నారు. హైదరాబాదు పోలీసు కమీషనర్ గారైతే – పోలీసు ప్రవర్తన ఎలా ఉంది, ప్రజలు వచ్చినపుడు ఎలా డీల్ చేస్తున్నారో తెలుసుకోడానికి పోలీసు స్టేషన్లలో సి.సి. కెమెరాలు పెట్టివాటిని తన ఆఫీసుకి అనుసంధానం చేసుకోవడం జరిగింది. ఇటువంటి సంస్కరణల వల్ల మొత్తం పోలీసుల్లో మంచి మార్పు వచ్చింది. ఒక civilized police వ్యవస్థని తయారుచేసే విధంగా డిపార్టుమెంటు ముందుకు పోతోంది. పేకాట క్లబ్బులు కూడా బంద్ చేశాం, అది కొంతమందికి బాధగా ఉంది. అయితే మహిళలంతా బాగా సంతోషపడుతున్నారు.

గవర్నమెంటు హాస్పిటల్స్ గురించి మనందరికీ తెలుసు. గవర్నమెంటు హాస్పిటల్ అంటేనే ఒక దురభిప్రాయం ఉంది. ఆ ఆసుపత్రికి పోతే కొత్త రోగం ఏదైనా వస్తుందేమోనని భయపడే పరిస్థితి వుంది. ఆ మంచాలన్నీ తుప్పుపట్టి ఉండడం, బెడ్‌షీట్స్‌కి మరకలు ఉండడం, సరైన వాష్ లేకపోవడం, గ్లూకోజు ఇచ్చే సెలైన్ స్టాండ్లు ఏ నిజాం కాలానివో లేక కులీకుతుబ్‌షా కాలానివో అన్నట్లుగా ఉండడం, దాన్ని చూస్తేనే ఒక కొత్త రోగం వస్తుందేమోనని భయపడేలా ఉండడం... ఈవిధంగా ఒక భయంకరమైన వాతావరణం ఈ ప్రభుత్వ ఆసుపత్రులలో ఉంది. ఈసంవత్సరం ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంది. ఈసంవత్సరం వైద్య శాఖకి గణనీయంగా పద్దు పెంచమని గౌరవ ఆర్థికశాఖామంత్రి గారిని కోరాం. బహుశా వారు రేపు బడ్జెటులో ఆవిషయాన్ని వెల్లడించే అవకాశం ఉంది. ఈ సంవత్సరం వైద్యశాఖ నిధులు గణనీయంగా పెరుగుతాయి. ఉన్నవి ఇలా ఉంటే, మళ్లీ కట్టుకుంటూ పోతున్నాం. 30 పడకలుంటే 50 పడకలకి, 50 పడకలుంటే 100 పడకలకి పోతున్నాం. ఇది కరెక్టు కాదని ఆలోచించి ఖచ్చితంగా మంచి స్థాయిలోకి తీసుకెళ్లాలని నిధులు గణనీయంగా కేటాయించాం.

మన రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రులలో మొత్తం 17,900 పడకలుంటాయి. మొత్తానికిమొత్తంగా ఇప్పుడున్న మంచాలని తీసి బయట పడేయమని చెప్పాం. పూర్తిగా టిప్ టాప్‌గా ఉండేలా కొత్త మంచాలు కొంటున్నారు. కొత్త సెలైన్ స్టాండ్లు కొంటున్నారు. అధికారాలన్నీ బదిలీ చేశాం. ప్రభుత్వం నుంచి హెచ్ఓడీలకు, హెచ్ఓడీల నుంచి హాస్పిటల్ సూపరింటెండెంట్లకు బదిలీ చేశాం. మొన్న గవర్నర్‌గారు గాంధీ హాస్పిటల్‌కి వెళ్లారు. అక్కడ శానిటేషన్ పరిస్థితులు బాగలేకపోతే వారు కొంచెం నొచ్చుకున్నారు. అక్కడి సూపరింటెండెంటు చెప్పిన సమాధానం ఏమంటే – పైకి రాశాం సార్ మాకు రావడం లేదని. ఇప్పుడు ఆవిధంగా కాకుండా మందుల కొనుగోలుకు కానీ, హాస్పిటల్ నిర్వహణకు కానీ... ప్రతి బెడ్‌కి ప్రతి నెలా రూ.5,000 శాంక్షన్ చేస్తున్నాం.

హాస్పిటల్ సూపరింటెండెంట్లను బాధ్యులను చేస్తున్నాం. కార్పోరేటు స్థాయిలో కాకపోయినా కొంచెం తక్కువ స్థాయిలోనైనా చేస్తాం. నాలుగైదు నెలల తర్వాత ఏ శాసనసభ్యుడైనా ఏ హాస్పిటల్‌కైనా వెళ్లి చూడవచ్చు. నాలుగైదు నెలల తర్వాత తెలంగాణాలో హాస్పిటల్స్ బ్రహ్మాండంగా ఉంటాయని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను. మన పొరుగు రాష్ట్రం తమిళనాడులో భారతదేశంలో ఎక్కడా లేని విధంగా ఒక మంచి ప్రభుత్వ ఆరోగ్య విధానం ఉంది. గౌరవ ఆరోగ్య శాఖామంత్రి లక్ష్మారెడ్డి, ఉన్నతస్థాయి అధికారుల బృందం, మొత్తం ఒక డజను మంది తమిళనాడుకి వెళ్లి అక్కడి ప్రభుత్వ వైద్య విధానాన్ని పరిశీలించి వచ్చారు. వాళ్లకన్నా మెరుగైనా పద్ధతిలో చేసుకోవడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఆ ప్రకారంగా ముందుకు పోతున్నామని మనవి చేస్తున్నాను.

దళితులకు మూడు ఎకరాల భూమి – నేను ప్రారంభించిన పథకం. కొంతమంది తెలియక దీన్ని కూడా విమర్శిస్తున్నారు. ఒక మాట చెబుతాను, ఇది అందరికీ ఉపయోగపడే విషయం, పార్టీలకు అతీతంగా ఆలోచించవలసిన బాధ్యత గల విషయం. ఇందిరాగాంధీ గారి కాలం నుంచి ఇప్పటి వరకు పేద ప్రజలు బాగుపడడానికి అనేక కార్యక్రమాలు చేస్తున్నాం. ల్యాండ్ అసైన్‌మెంటు/ పేదలకు భూపంపిణీ కార్యక్రమాన్ని ఈ దేశంలో ఇందిరాగాంధీ గారే ప్రారంభించారు. జవహర్‌లాల్ నెహ్రూగారు చేయలేకపోయారు కానీ ఇందిరాగాంధీ గారు ప్రారంభించారు. ఇందిరాగాంధీగారి టైములోనే తెచ్చిన మరొక మంచి కార్యక్రమం – ల్యాండ్ సీలింగ్ కార్యక్రమం. మంచి ఎవరు చేసినా మనం మెచ్చుకోవలసిందే, పొగుడుకోవలసిందే. ఇందిరాగాంధీగారే ఈ రెండు ప్రారంభించారు. వారి పుణ్యమా అని భారతదేశంలో భూములు పంచే కార్యక్రమం ప్రారంభం అయింది. మన దగ్గర కూడా లక్షల ఎకరాలు పంచినట్లు రికార్డులున్నాయి. రైతు కుటుంబాల నుంచి వచ్చిన సభ్యులు చాలామంది ఇక్కడ ఉన్నారు. సిటీ నుంచి వచ్చిన వాళ్లు కొంతమంది మాత్రమే ఉన్నారు.

**4.20 సా.** అధ్యక్షా, నా స్వంత ఊళ్లో తొంభై ఎకరాల జాగ ఉంటే, 130మందికి assignment certificates ఇచ్చారు. ఒకాయనకు 10 గుంటలు, ఒకాయనకు 20 గుంటలు అలా ఈ రకంగా ఇచ్చుకుంటూ పోయారు. మనం ముఖ్యంగా గ్రామాల్లోకి ఫీల్డ్‌మీద పోయినప్పుడు ఒక దళితుడు కావచ్చు, ఒక గిరిజనుడు కావచ్చు, ఒక బి.సి. వర్గానికి చెందిన వ్యక్తి కావచ్చు. ఏమయ్యా మల్లయ్య గారు భూమి ఉందా అంటే, ఉన్నది సార్ అంటారు. ఎంత ఉందయ్యా అంటే, ఎకరన్నర ఉన్నది సార్. ఎక్కడున్నదంటే సర్కారు వాళ్లు ఇచ్చింది పది గుంటలు అక్కడ ఉంది. మా నాయన సంపాదించింది ఒక అర్థ ఎకరం ఇంటికాడ ఉన్నది. ఇనాం పొలాల్లో చెరువు క్రింద అందుగులల్లో ఒక పది గుంటలు ఉన్నది. ఇట్లా ఉండే ఎకరన్నర భూమి మూడు, నాలుగు చోట్ల ఉంటుంది. అది assigned భూమి. పేద కుటుంబానికి ఇవ్వడం వెనుక మన ఉద్దేశ్యం ఏమిటి అధ్యక్షా. మన objective ఏమిటి. ఆ ఇచ్చిన యూనిట్ ఆ కుటుంబానికి ఒక ఎకనామిక్ యూనిట్ కావాలి. ఆ కుటుంబం ఆర్థిక స్వావలంభన సాధించాలి. వారికి, వారు బ్రతకగలగాలి. That is the objective behind it. ఆ రకంగా ఇచ్చే భూమి అశాస్త్రీయంగా ఇవ్వడం వల్ల, most unscientific mannerలో assign చేయడం వల్ల ఆ భూములు వారు దున్నడం లేదు. కొన్ని అన్యాక్రాంతం అవుతున్నాయి. కొన్ని బడా భూస్వాములు కబ్జా చేస్తున్నారు. కొన్ని రియల్ ఎస్టేట్ గద్దలు మింగేశాయి. ఇట్లా అనుకున్న ఫలితం రాలేదు.

దీని మీద మేము ఆలోచన చేసింది ఏమంటే, అసలు భూమి లేని దళితులు ఎవరైతే ఉన్నారో వారికి మూడెకరాల భూమి కొనిచ్చి ఒక సంవత్సరం పెట్టుబడి పెట్టి, నీటి సదుపాయం కల్పించి విద్యుత్ సరఫరా లేకపోతే విద్యుత్ సరఫరా ఇప్పించే విధంగా చేయాలని నిర్ణయం చేశాము. ఇది ప్రైవేటు వ్యక్తుల దగ్గర కొని ఇచ్చేటువంటి పద్ధతి. ఇదొక స్కీం కాదు. ప్రభుత్వంలో ఎస్సీ కార్పోరేషన్ ద్వారా అమలు చేసేటటువంటి స్కీం. టోటల్‌గా ఇది మాత్రమే స్కీం కాదు.

ఇది ఒక అంగం. దీనిని చేస్తున్నాము. ఇప్పటి వరకు 2,503 కుటుంబాలకు 6,292ఎకరాల భూమి ఈ స్కీం క్రింద పంచడం జరిగింది. 2,503 కుటుంబాలకు మూడెకరాల భూమి పంచడం జరిగింది. వారికి సంవత్సరం పెట్టుబడి పెట్టాం. మెదక్ జిల్లాలో సంవత్సరం క్రిందనే భూమి పొందినటువంటి కుటుంబాలను పిలిచి అక్కడి మంత్రి గారు భోజనాలు పెట్టి వారితో ఉపన్యాసాలు చెప్పిస్తే, పంటలు ఏవిధంగా పండాయి, వారు ఏవిధంగా లాభం పొందారనే విషయాలు కూడా చెప్పినారు. అక్కడ పేపర్లో కూడా వచ్చిందని తెలియజేస్తున్నాను. ఇదొక ప్రయత్నం మాత్రమే. దీనితోనే దళితులంతా రైతులయిపోతారని చెబుతలేను.

అధ్యక్షా, ఇప్పటికే assignmentలో ఇచ్చినటువంటి భూములు కూడా కమతాల ఏకీకరణ చేయాల్సిన అవసరం ఉంది. మన దగ్గర Land Consolidation నిజాం కాలంలో జరిగింది. 1956 ముందే జరిగింది. దానిని మనదగ్గర తెలంగాణాలో బందోబస్తు అంటారు. అప్పుడు జరిగింది గానీ, ఎందుకో సమైఖ్య పాలకులు చేయలేదు. అందువల్ల అది మిగిలిపోయింది. ఇప్పుడా కమతాల ఏకీకరణ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుడుతా ఉంది. భూములన్నీ ఒక్క దగ్గరకు తెచ్చి చేసినట్లయితే కొంత లాభం జరిగే ఆస్కారం ఉంటుంది. కాబట్టి, ఆ రకంగా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలియజేస్తున్నాను.

ఇవి కాకుండా ఇంకొక మూడు, నాలుగు అంశాలు ఉన్నాయి. దాని తరువాత Irrigation గురించి మాట్లాడతాను. కొందరు సభ్యులు కొన్ని సందర్భాలలో చాలా విచిత్రంగా మాట్లాడతారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో, యువకులకు ఉద్యోగాలిచ్చే విషయంలో కొంతమంది అసత్యం చెబుతారు అక్కడ బాధ కలుగుతది. మీరు ఇంటికో ఉద్యోగం ఇస్తామని అన్నారని అంటారు. ఎప్పుడైనా అన్నామండి. మా మ్యానిఫెస్టోలో చెప్పినామా, నేను నా ఉపన్యాసంలో చెప్పినానా. మా మంత్రులు చెప్పినారా? అది ఎంత అశాస్త్రీయమైన మాట అంటే, ఎంత అసంబద్ధం, ఎంత తలా, తోక లేని వ్యవహారం అంటే, తెలంగాణలో ఉన్న కుటుంబాల సంఖ్య ఒక కోటి మూడు లక్షలు. ఇంటికి ఒక ఉద్యోగం ఇవ్వాలంటే ఒక కోటి మూడు లక్షల మందికి ఉద్యోగాలు ఇవ్వాలి. అసలు ఏ ప్రభుత్వం అయినా ఇవ్వగలుగుతుందా? ఇది సాధ్యమయ్యే పనేనా? తమరు కూడా TNGO అధ్యక్షులుగా పని చేశారు. అధ్యక్షా, తమరికి తెలియని విషయం కాదు. ఈనాడు తెలంగాణ ఉద్యోగుల సంఖ్యనే 3 లక్షలు. ఖాళీలు ఉంటే 20వేలో, 30వేలో 50వేలో వాటిని నింపుతారు. గానీ, 1 కోటి 3 లక్షల ఉద్యోగాలు భగవంతుడు వచ్చినా ఇవ్వలేడు, ప్రభుత్వాలు కాదు. అసలు సాధ్యమే కాదు. తెలంగాణకి ఉన్న రాష్ట్ర బడ్జెట్ 50 రెట్లు పెరిగినా కూడా అది సాధ్యం కాదు. కాబట్టి అసంబద్ధమైన చర్చలు చేయడం మంచిది కాదు. గౌరవసభ్యులు ఆలోచించాలని కోరుతున్నాను.

రెండవది మన దగ్గర 285 D.Ed. కళాశాలలు, B.Ed. కళాశాలలు-192 ఉన్నాయి. మొత్తం 477 కళాశాలలు ఉన్నాయి. దీనిలో ప్రతి సంవత్సరం ఉపాధ్యాయ ఉద్యోగం పొందడం కోసం మనం ప్రొడ్యూస్ చేస్తున్న ఉపాధ్యాయుల సంఖ్య 40 వేల పైచిలుకు ఉంది. ప్రతి సంవత్సరం 40 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేసే అవకాశం ఉందా. సాధ్యం అవుతదా? మరి ఎందుకు ఈ కళాశాలలు పెట్టినట్టు. ఏ పుణ్యాత్ములు పెట్టినట్లు? ఎందుకు అనుమతులు ఇచ్చినట్టు? ఇంత అనాలోచితంగా ఎందుకు ఇవి ఏర్పాటు చేసినట్టు? ఆ యువకులలో ఆశ రేకెత్తించి, మనం ఇవ్వలేకపోవడం, వాళ్లు ధర్నాలు చేయడం. ఇదంతా సమంజసంగా ఉందా అధ్యక్షా. ఈ విషయంలో గౌరవసభ్యులు, ప్రభుత్వం అందరూ వాస్తవాలు చెప్పే పరిస్థితికి రావాలి. ఈ రోజు వచ్చే కొత్త ట్రేడ్స్ ఏమిటి. Skill Developmentకి ఏమి పెట్టాలి. విద్యా రంగంలో మనం తేవాల్సిన మార్పులేమిటి. పిల్లలకి ఉపాధి వచ్చే పద్ధతులు ఏమి అవలంభించాలి. అనేది లేకుండా ఉద్యోగాల గురించి గౌరవ శాసనసభ్యులు, శాసనపరిషత్తు సభ్యులు, పార్లమెంటు సభ్యులు ఏదో రాజకీయాల కోసం విమర్శ చేస్తే అదొక పెడదారి పట్టే ఆస్కారం ఉంటుంది.

Fees Re-imbursement :

ఈ ఫీజ్ రీఇంబర్స్‌మెంట్‌ని కాంగ్రెస్ పార్టీ ప్రారంభించింది. దీని విషయం ఎలా ఉందంటే, వాళ్లదయ, మన ప్రాప్తం అన్నట్టు ఉంది. ఒక పర్యవేక్షణ లేదు. నా కళాశాలలో ఇంత మంది విద్యార్థులున్నారని చెబితే అంతమందికి ఫీజులు చెల్లించాలి. అట్లా ఆరువేల పైచిలుకు విద్యా సంస్థలు ఉన్నాయి. ఇంజనీరింగ్ కళాశాలలు దాదాపు నాలుగు వందల వరకు ఉన్నాయి. నేను వచ్చిన తరువాత ఒకరోజు నాస్‌కామ్ సమావేశానికి వెళ్లాను. అక్కడికి పోతే వారు చాలా అవమానకరంగా మాట్లాడారు. నేను తలకాయ వంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడ్డది. చంద్రశేఖర్ రావు గారూ, మీ రాష్ట్రంలో మేము క్యాంపస్ రిక్రూట్‌మెంట్ బంద్ చేశామండి అన్నారు. ఎందుకు బంద్ చేశారని అడిగితే, మీ దగ్గర ఉన్నటువంటి కోళ్ల ఫారాలు, డైరీ ఫారాలన్ని ఇంజనీరింగ్ కళాశాలలు అయిపోయినాయి. ఇదేం విద్యండి అని అవమానం చేశారు. తరువాత ఇంకోమాట చెప్పారు.

భారతదేశంలో ఒకవంద నకిలీ, బోగస్ సర్టిఫికెట్స్ దొరికితే అందులో 75 మీ హైదరాబాద్ నుండే ఉంటున్నాయని చెప్పారు. ఇది గత సంవత్సరం నేను ముఖ్యమంత్రి అయినాక నెలకో, రెండు నెలలకోజరిగిన సంఘటన. తరువాత నేను పోలీసులను పిలిచి సమావేశం ఏర్పాటు చేసి ఈ నకిలీ సర్టిఫికెట్స్ ముఠాలను అరెస్ట్ చెయ్యాలని చెబితే ఒక ఐదారు ముఠాలను పట్టుకున్నారు. ఇప్పుడు కొద్దిగా తగ్గాయి. దాదాపు 390 బోగస్ సంస్థలు మూతపడ్డాయి. వీటి అన్నింటి మీద ఫీజ్ రీయింబర్స్‌మెంట్ దాదాపు మనం చెల్లించేది మొత్తం రూ.2300కోట్లు. ఇంత పెద్ద ప్రజాధనం. అది నిజమైన పిల్లలకి అంది వాళ్లు చదువుకుంటే సంతోషం. కానీ, బోగస్‌కార్డులు, ఈ పైరవీకారులు, ఈ మధ్య దళారులు తినేస్తే అది ఎందుకు కాకుండా పోతది. మనందరం కలసి ఏకీకృతంగా దీనిని నివారించేందుకు చర్యలు తీసుకుందాము. ప్రభుత్వం చర్యలు మొదలుపెడుతుంది. దీనికిసభ్యులందరూ కూడా సహకరించాలని నేను కోరుతున్నాను.

బడ్జెట్ రూపకల్పన :

ఈ మధ్య బడ్జెట్ రూపకల్పన కోసం చాలా తీవ్రంగా కృషి చేశాము. మీరందరు కూడా వార్తా పత్రికల్లో చూశారు. గవర్నర్ గారి ప్రసంగాన్ని ప్రశంసించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంప్లిమెంట్ చేసే స్కీములు 871 ఉన్నాయి. అవి ఎందుకున్నాయో, ఏమున్నాయో, దానిమీద మనుషులు ఉన్నారో, లేరో అర్థం కాని పరిస్థితి. అందులో ఒకటి Physically Handicapped Corporation సంస్థ ఉన్నది. వారికి రూ.1500/– పింఛన్ ఇస్తున్నాము. ఇతరత్రా ఉంటే ప్రభుత్వం చూసుకుంటుంది. Physically Handicapped Corporationలో ఐదు వందల మంది ఉద్యోగస్తులున్నారు. వాళ్లు ఎందుకు ఉన్నారో, ఏం పని చేస్తారో ఎవరికి అర్థం కాని పరిస్థితి. అంటే మానవ వనరులు కూడా ఈవిధంగా వృథా అవుతున్నాయి. వారికి వేతనాలు మనం చెల్లిస్తున్నాము. ఇటువంటివన్నీ కూడా ఇంత అశాస్త్రీయంగా ఉంటే ఈమధ్య చాలా తీక్షణంగా నేనే పర్సనల్‌గా అనేక సమీక్షలు చేసి ఆ స్కీంలన్ని కూడా కుదించడం జరిగింది. ఎన్నో పథకాలుండే, ఎన్నింటిని కుదించామనే వివరాలు బహుశా రేపు ఆర్థికశాఖ మంత్రిగారు వివరణ ఇస్తారు.

ఈ ఫీజ్ రీయింబర్స్‌మెంట్, ఇతరత్రా విషయాల్లో ఇతరులు వచ్చి పైరవీలు చేసే దుస్థితి పోవాలి. అలా పోవాలంటే పెట్టుకున్న బడ్జెట్ ఏదైతే ఉందో, ఖచ్చితంగా ప్రతినెల వాళ్లకు విడుదల కావాలి. పైరవీకారుల బెడద పోవాలి. దానికోసం నేను సభకు హామీనిస్తున్నాను. ఫీజు రీఇంబర్స్‌మెంట్ బకాయిలు ఏవైతే ఉన్నాయో, వాటన్నింటిని మార్చి లేదా మాగ్జిమమ్ ఏప్రిల్ నెలకు పూర్తి చేస్తాము. జీరో డౌన్ చేస్తాము. వాటన్నింటిని ఎంక్వైరీ కూడా చేయిస్తాము. ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రతి నెల క్రమం తప్పకుండా ఫీజు రీఇంబర్స్‌మెంట్ చేరేటట్లు కూడా చర్యలు తీసుకుంటాము.

ప్రభుత్వ ఉద్యోగాలు :

అధ్యక్షా, ఇప్పటివరకు ఒక 20వేల ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. రిక్రూట్‌మెంట్ కూడా

జరుగుతా ఉంది. సింగరేణిలో 4500 ఉద్యోగాలకు ఇప్పటికే రిక్రూట్‌మెంట్ చేయడం జరిగింది. అదేవిధంగా పది వేల మంది టీచర్లను రిక్రూట్ చేయడానికి త్వరలోనే బహుశా నేడో, రేపో విద్యా శాఖా మాత్యులు D.S.C. notification కూడా ఇవ్వబోతున్నారు. దానికి అర్హత పరీక్ష కూడా పెట్టబోతున్నారు. ఒక్క మాట మాత్రం ఖాయం. మేము ఒక్కమాట చెప్పినాము. Yes, we stand by it. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మన యువకులకు ఒక లక్ష ఉద్యోగాలు దొరుకుతాయని చెప్పాము. పదే, పదే చెప్పాము. ఖచ్చితంగా ఆ లక్ష ఉద్యోగాలు మా ప్రభుత్వ హయాంలోనే ఇస్తాం. ఈ సంవత్సరం, వచ్చే సంవత్సరం, ఆ పై సంవత్సర కలిపి ఒక లక్ష ప్రభుత్వ ఉదోగాలు యువకులకు తప్పకుండా కల్పిస్తామని కూడా నేను గౌరవ సభ్యులకు, సభ ద్వారా నిరుద్యోగ యువకులకు కూడా హామీ ఇస్తున్నాను.

ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన బిల్లులు :

అధ్యక్షా, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన బిల్లుల గురించి సభ్యులు చెప్పారు. అది వాస్తవమైన విషయం. అది గౌరవ ప్రతిపక్షనాయకులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారికి కూడా తెలుసు, శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారికి కూడా తెలుసు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే ఈ ఇండ్లలో అక్రమాలు జరిగాయి. కాంగ్రెస్ ప్రభుత్వమే ఎంక్వైరీకి ఆదేశించింది. ఎంక్వైరీ ఫలితంగా 260 పైచిలుకు ఉద్యోగస్తులను ఆ ప్రభుత్వమే సస్పెండ్ చేసింది. దానిలో దాదాపు 30, 40 మంది జైళ్లకు కూడా వెళ్లారు. చాలా పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయి. ఇందిరమ్మ ఇండ్ల క్రింద 4,49,252 ఇండ్లు డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు కావచ్చు, శ్రీ కె. రోశయ్య గారు కావచ్చు, శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి కావచ్చు. ఈ ముగ్గురు ముఖ్యమంత్రుల హయాంలో మంజూరైన ఇండ్లు 4,49,252 ఉన్నాయి.

ఇందులో ఇంకా ఏమీ మొదలు పెట్టనివి 67,271 ఇండ్లు ఉన్నాయి. వాటిని ఆపేయమని చెప్పాము. ఎందుకంటే అవి మొదలే పెట్టలేదు కాబట్టి, వారికి రెండు పడకల గదులు దొరికే ఆస్కారం ఉంటుంది కాబట్టి అది ఆపమని చెప్పాము. మిగిలిన వాటిలో 1,39,853 ఇండ్లు పూర్తయినవని చెప్పారు. ఆ విషయం కలెక్టర్లకు చెప్పాము. కలెక్టర్లు, రెవెన్యూ టీంలు ఎంక్వైరీ చేస్తున్నారు. సిబి, సిఐడి ఎంక్వైరీ అనంతరం, ఆ ఎంక్వైరీలో తేలిన వారిలో ఇప్పటివరకు రూ.245కోట్లు 57వేల ఇండ్లకు ఇప్పటికే పేమెంట్ ఇవ్వడం జరిగింది. ఈ మధ్యనే హౌసింగ్ కార్యదర్శి గారికి మరొక రూ.200 కోట్లు విడుదల చేయడం జరిగింది. ఎట్లెట్ల ఎంక్వైరీ క్లియర్ అయివస్తే, నిజమైన లబ్ధిదారులకు అవి ఇస్తున్నాము. తప్పకుండా వాళ్లందరికీ న్యాయం చేస్తాము. ఏ ప్రభుత్వం ఇచ్చినా ప్రభుత్వం లెగసీలోకి వస్తుంది కాబట్టి, గత ప్రభుత్వం టేకప్ చేసినా కంటిన్యూయేషన్‌లో ఉండే ప్రభుత్వం ఇవ్వాలి. అది మా బాధ్యత కాబట్టి ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు తప్పకుండా చెల్లిస్తామని కూడా నేను మనవి చేస్తున్నాను.

రెండు పడకల గదులు :

మిత్రులు శ్రీ ఎన్. రామచంద్ర రావు గారు మాట్లాడుతూ రెండు పడకల గదుల ఇండ్లకు కేంద్ర ప్రభుత్వం కూడా నిధులు కేటాయిస్తుంది. మా ప్రభుత్వం పేరు కూడా పెట్టాలని అన్నారు. నిజమే అధ్యక్షా, తప్పకుండా పెట్టవలసిందే దానిలో అనుమానం ఏమీ లేదు. ఇచ్చినప్పుడు పెట్టాల్సిందే కదా. జిస్ కా కాయా, ఉస్‌కా గాయా ఎవరిస్తే వారిది పెట్టాల్సిందే. ఏ ప్రభుత్వం ఇచ్చినా ఇచ్చినట్లే. అయితే అధ్యక్షా, ఇక్కడ ఒక విషయం చెప్పాల్సిన అవసరం ఉంది. ఒక్క రూములో నివాసం అనేది కొంత నరకప్రాయంగా ఉంటుంది. మా ప్రభుత్వం చేసే కార్యక్రమాల్లో దీనిని అతిముఖ్య ప్రాధాన్యత గల కార్యక్రమంగా తీసుకున్నాము.

గతంలో ఇచ్చినటువంటి ఇంటి విలువ రూ.70 వేలు ఉండేది. ఎస్సీ/ఎస్టీలకు లక్షా, లక్ష చిల్లర ఉండేది. మేము ఈరోజు నిర్మించే ఇంటి ధర రూ.5.04లక్షలు, పట్టణ ప్రాంతంలో అయితే, రూ.5.30 లక్షలు. ఈ రెండు పడకల గదుల ఇండ్లకు ఒక్క పైసా కూడా పేదవాడు కట్టకుండా 100

శాతం ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలని చెప్పి మేము నిర్ణయం చేశాము. గతంలో ఇందిరమ్మ ఇండ్లలో గానీ, ఇతరత్రా ఇండ్లలో గానీ వీటిలో జరిగినవన్ని గమనించి మేము మా శాసనసభ్యులకు, శాసనమండలి సభ్యులకు, గౌరవ మంత్రులందరికీ కూడా ధన్యవాదాలు చెప్పాల్సిందే. అందరు కూడా ఒప్పుకున్నారు. ఆ రకంగా ప్రొసీడ్ అవుతున్నాము. ఈ ఇండ్ల యొక్క లబ్ధిదారులను ఎంపిక చేసే విషయంలో మేము కలుగజేసుకోదలచుకోలేదు. శాసనసభ్యులకు మరియు జిల్లా మంత్రులకు అధికారం ఎంతవరకు ఇచ్చామంటే కేవలం వారి, వారి నియోజకవర్గంలో ఫలానా గ్రామాల్లో రెండు పడక గదుల నిర్మాణం చేపట్టండి, ఈ, ఈ గ్రామానికి ఇన్ని పెట్టండని చెబుతారు. లబ్ధిదారుల జాబితా మట్టుకు 100 శాతం జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో అధికారుల బృందాలే సెలెక్ట్ చేయాలి.

ఒక్క సింగిల్ లబ్ధిదారున్ని తప్పుగా ఎంపిక చేసినా on the spot ఆ అధికారిని సస్పెండ్ చేయడమే కాదు, సర్వీసునుంచే తొలగిస్తామని కఠినంగా ఆదేశాలివ్వడం జరిగింది. క్లీన్‌గా, చక్కగా పొలిటికల్ బయాస్ లేకుండా, నీమనిషి నామనిషి అనే బేధం లేకుండా, ఈ పార్టీ ఆ పార్టీ అని చూడకుండా ఎవరు నిజమైన లబ్ధిదారుడు ఉంటే, ఎవరు అర్హులుంటే వారికి చెందాలి. కాబట్టి, ఈ పద్ధతి పెట్టుకున్నాము. రాజకీయాలలో మంచి విలువలకు శ్రీకారం చుట్టాము. దీనిని అందరు కూడా హర్షిస్తారని నేను భావిస్తున్నాను. రెండు పడకల గదులకు సంబంధించి మొదటి విడతగా 60,000 శాంక్షన్ చేశాము. ఇక్కడ IDH కాలనీలో కట్టిన తరువాత, దానిని మొదలు పెట్టాము. కొన్ని చోట్ల టెండర్లు పిలిస్తే రెస్పాన్స్ రావడం లేదు. కారణం ఏమిటంటే, కాంట్రాక్టర్లు ఎక్కువ మార్జిన్ దొరికే దాంట్లోకే పోవడానికి ఆశిస్తారు.

కాబట్టి దీనిలోకి రారు. దానికోసం ఈమధ్యనే మిషన్ భగీరథలో కావచ్చు, ఇరిగేషన్‌లో కావచ్చు ఇతర పెద్ద, పెద్ద కాంట్రాక్టులు ఎవరైతే తీసుకున్నారో ఆ కంపెనీలతో నేను మాట్లాడడం జరిగింది. మంచి మార్జిన్ ఉన్న దగ్గర డబ్బులు పది రూపాయలు దొరికే దగ్గర మీరు తీసుకొని పేద ప్రజలను వదిలేస్తే ఎవరు చేయలేరు. కాబట్టి దయచేసి మీకొక బాధ్యత అప్పచెబుతానని చెప్పాను. పెద్ద పెద్ద కంపెనీ వారు ఒక్కొక్క కంపెనీ వారు ఒక్కొక్క జిల్లా తీసుకొని ప్రభుత్వం ఇచ్చే నిధులతో ఈ కార్యక్రమం చేయాలని చెబితే చాలా కంపెనీలు ముందుకు వచ్చాయి. త్వరలోనే ఇది ఎక్కువ స్పీడ్‌తో ముందుకు పోతుందని నేను మనవి చేస్తున్నాను.

ఈ ఆర్థిక సంవత్సరంలో రెండు లక్షల ఇళ్లను మంజూరు చేయబోతున్నాము. గవర్నరు గారి ప్రసంగంలో కూడా చెప్పారు. హైదరాబాద్ పట్టణానికి, గతంలో చేసిన అరవై వేలు కాకుండా ఒక లక్ష ఇండ్లు నిర్మించడం కోసం ఈ సంవత్సరమే చర్యలు తీసుకుంటున్నాము. ఇంకా ఎక్కువ తీసుకోవాలనే అభిప్రాయం కొందరు చెబుతున్నారు.

గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చిన ఇండ్లతో చూస్తే, మా ప్రభుత్వం శాంక్షన్ చేసే ఒక్క ఇల్లు ఏడు ఇండ్లకు సమానం. రెండు లక్షల ఇండ్లు శాంక్షన్ చేశామంటే, 14లక్షల ఇండ్లకు సమానమని చెప్పి నేను తెలియజేస్తున్నాను. In terms of finance చూసినట్లయితే, 60వేల ఇండ్లు మేము ఇచ్చామంటే, నాలుగు లక్షల ఇరవై వేల ఇండ్లు ఇచ్చిందానికి సమానం. రెండు లక్షలంటే ఏడుతో multiply చేస్తే 14లక్షల ఇండ్లు చేసినట్టు లెక్క. అంటే, భారీ సంఖ్యలోనే దీనికి నిధులు sanction చేస్తున్నాము. ఈ రెండు లక్షల ఇండ్లకు సుమారు రూ.12వేల కోట్లు ఖర్చు అవుతాయి. అయినా కూడా ప్రభుత్వం వాటిని నిర్మిస్తుంది, ముందుకు పోతుంది. వీటిని మీరు త్వరలోనే చూడబోతారని మనవి చేస్తున్నాను.

లోన్ విషయం :

అధ్యక్షా, per capita income, per capita loan అప్పుల గురించి కూడా చర్చ జరిగింది. తప్పకుండా చర్చ జరగాలి. లోన్ అనగానే బయపడే ఒక stereo phonic culture మన దేశంలో డెవలప్ చేశారు. అది కరెక్ట్ విధానం కాదు. ఎట్లా అంటే మన per capita income

రూ.1,00,043 కోట్లు ఉంది. National average కంటే చాలా ఎక్కువ. National average లక్షకోట్ల లోపల ఉంది. రూ.93,000/- ఉంది. అంటే మనం దాదాపు రూ.50వేలు అధికం. అంటే, ప్రభుత్వం మీద per capita అప్పు కూడా చెప్పాల్సిన బాధ్యత ఉంటుంది. per capita అప్పు కూడా రూ.20వేలు ఉంది. per capita income రూ.1,00,043 ఉంటే, మన per capita అప్పు కూడా రూ.20వేలు ఉంది. అంటే మనం చాలా శుభ్రంగా, ఆరోగ్యంగా ఉన్నాము. భయపడాల్సిన అవసరం కూడా లేదు.

అధ్యక్షా, అప్పులు తెచ్చుకునే విషయంలో కొంతమందికి అపోహలు ఉన్నాయి. ప్రైవేటు వ్యక్తులు తీసుకునే అప్పులు వేరు. ప్రభుత్వాలు తీసుకునే అప్పులు వేరు. ఇది సభ్యులకు గమనంలో ఉండాలని చెబుతున్నాను. బడ్జెట్ రూపకల్పనలో కూడా ప్రైవేటు బడ్జెట్ వేరేగా ఉంటుంది. ప్రభుత్వ బడ్జెట్ వేరే ఉంటుంది. ప్రైవేటు బడ్జెటేమో నా జేబులో ఇంత డబ్బు ఉంది, నా బ్యాంకులో ఇంత బ్యాలెన్స్ ఉంది. ఈసారి వ్యాపారంలో నాకు ఇంత లాభం వస్తుంది. లేదా నేను వ్యవసాయం చేస్తే నా పంట ఇంత వస్తుంది. దానిని బట్టి అమ్మాయి పెళ్లి చేయాలా, అబ్బాయిని ఇంజనీరింగ్ చదివించాలా, లేకపోతే ఇల్లు కట్టుకోవాలా అనేది ప్రైవేటు బడ్జెట్‌లో ఉంటుంది. కానీ, ప్రభుత్వ బడ్జెట్ అలా ఉండదు. ప్రభుత్వ విధానం రివర్స్‌లో ఉంటుంది. ప్రభుత్వంలో ముందు ప్లాన్ తయారవుతుంది. ఈ సంవత్సరం రోడ్లు ఎంత వేయాలి, వైద్య రంగంలో ఏమి చేయాలి. విద్యా రంగంలో ఏమి చేయాలి. ఇలా ఏ, ఏ రంగంలో ఏమి చేయాలనే విషయంలో ప్రణాళికలంతా తయారు చేసుకొని వాటికి నిధులు ఎలా సమకూర్చుకోవాలనేది ప్రభుత్వం ఆలోచిస్తుంది. ప్రైవేటు బడ్జెట్‌కి, ప్రభుత్వ బడ్జెట్‌కి ఉండే తేడా ఇది. ఆ పద్ధతిలో ఆలోచన చేసినప్పుడు అభివృద్ధి చెందినటువంటి దేశాలు World Police అని చెప్పుకునే అమెరికా the richest country of the world. వారి అప్పులు చూస్తే అధ్యక్షా. 19.03 Trillion Dollars. అంటే రూ.1,140లక్షల కోట్లు. అంటే రూ.1,140 లక్షల కోట్ల అప్పు అమెరికా దేశానికి ఉన్నది.

మొన్న మనం పెట్టిన భారతదేశ బడ్జెట్ రూ.19.03లక్షల కోట్లు. భారతదేశ బడ్జెట్‌తో పోలిస్తే అమెరికాకు ఉన్న అప్పు 60 రెట్లు. ప్రపంచంలో నెం.1 దేశం అమెరికానే, నెం.1 అప్పులు కూడా అమెరికాకే ఉన్నాయి. No.2 Best Country China. 5.00 Trillion Dollars చైనా దేశపు అప్పు. భారతదేశపు బడ్జెట్‌కు 15 రెట్లు ఎక్కువ. అంటే ప్రభుత్వం తీసుకునే అప్పుల్లో భగవంతుని దయవల్ల తెలంగాణ రాష్ట్రం మంచి రాష్ట్రంగా ఉంది. ఆర్థికంగా సౌండ్ స్టేట్‌గా ఉన్నాము. మన గ్రోత్ చాలా బ్రహ్మాండంగా ఉంది. గవర్నర్ గారి ప్రసంగంలో వారు ఈ సంవత్సరం 15శాతం గ్రోత్ దిశగా తెలంగాణ ప్రయాణం చేస్తుందని చెప్పారు. ఇది నేను చెబుతున్న స్టోరీ కాదు అధ్యక్షా. ఎకనామిస్ట్‌లు, ఆర్థిక నిపుణులు చెబుతున్నటువంటి విషయం. By 2019-20 తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ రూ.2.00లక్షల కోట్లు, అంతకంటే ఎక్కువగా ఉండే ఆస్కారం ఉంది. మనం అంత పేదవారిగా లేము. అందుకే మనం సమర్థవంతంగా అవసరమైన అప్పులు తెచ్చుకోవాల్సి ఉంటుంది. Indian system of Budget makingలో కేంద్ర ప్రభుత్వంలో Planning Commission of India జవహర్‌లాల్ నెహ్రూ గారి పరంపరలో ఈరోజు వరకు కూడా మన దేశం అవలంభించిన విధానంలో ఒకటి SOR(State Own Revenue), రెండవది Central Devolution టాక్స్‌లలో కేంద్ర ప్రభుత్వం మనకు ఇచ్చేటువంటి వాటా. మూడవది Centrally Sponsored Schemes. అంటే వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా మన రాష్ట్రానికి కూర్చేటువంటి నిధులు. నాల్గవ భాగం Market borrowings, ఈ అప్పులనేటిది మన మార్కెట్ బారోయింగ్స్‌లో భాగంగా తెచ్చుకుంటాము.

4.40 సా. ఇవి రెండు రకాలుగా ఉంటాయి. Out of Budget. Out of FRBM (Fiscal Responsibility & Budget Management) దాని క్రింద 3 శాతం అప్పు

తెచ్చుకోవచ్చు. అలాగే మన GSDPలో కొంత శాతం అప్పు తెచ్చుకునేటటువంటి అవకాశం ఉంటుంది. ఆ విధంగా తెచ్చుకున్న అప్పులు మొత్తం ఉన్నా కూడా, మనం చాలా హెల్తీగా, పరిమితికి చాలా లోబడి ఉన్నాం. మనకు అప్పు ఇచ్చిన ఏ ఫైనాన్స్ సంస్థకైనా, నిర్ణీత కాలంలో డబ్బులు చెల్లించక పోవడమనేది ఉండదు. డెబ్ట్ సర్వీస్, శాలరీస్, పెన్షన్స్ దాని తర్వాతనే ప్లాన్ ఎక్స్‌పెండిచర్ ఉంటుంది. కాబట్టి మనది డిఫాల్టింగ్ స్టేట్ కాదు. మనం బేలగా ఏం లేము. మన జిఎస్‌డిపి బాగుంది. మన తలసరి ఆదాయం బాగుంది. అప్పుల గురించి మనం అంతగా చింతించాల్సిన అవసరం లేదు.

ఎస్.టి మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ ఇవ్వడం జరిగింది. ఈ విషయానికి సంబంధించి వాగ్దానం చేయడం కూడా జరిగింది. ఇందాక నేను చెప్పినట్లు, వాళ్లకు కమీషన్‌లు అపాయింట్ చేయడం జరిగింది. 2 కమీషన్‌లు కూడా షార్ట్ పీరియడ్‌లోనే వాళ్ల రిపోర్ట్స్ ఇవ్వబోతున్నారు. గతంలో ఆమేర్ గారని చెప్పి, నేషనల్ మైనార్టి కమీషన్‌లో పని చేశారు. రిటైర్డ్ ఐఏయస్ అధికారి. impeccable data, అంటే ఇతరులు సేకరించలేనటువంటి డేటాను మనం ఒకసారి సేకరిస్తే, దానిని అమలుపరచడం చాలా సులువవుతుంది. కోర్టులో న్యాయపరమైన చిక్కులు రాకుండా ఉంటే. సుప్రీంకోర్టులో ఇప్పుడున్న 4 శాతం మీదనే కేసు నడుస్తుంది. దాని గురించి మొన్నవెళ్లి నలుగురు అడ్వకేట్లను పెట్టడం జరిగింది. వారు వాదించడం జరిగింది. అలా ఉన్న 4 శాతాన్ని కాపాడుకుంటూ, ఇంకొక పక్క 12 శాతం మైనార్టీలకైన, గిరిజనులకైన ఇచ్చే దిశ వైపు మేము ప్రయాణం చేస్తున్నాం. ఈ రెండు కమిటీల యొక్క రిపోర్ట్ రాగానే ప్రత్యేకంగా శాసన మండలి, శాసనసభ సమావేశాలకు పిలిచి, ఈ రెండు సభలలో మనం తీర్మానం చేసి, కేంద్ర ప్రభుత్వం దగ్గరకు తీసుకెళ్లి, అలాగే క్యాబినెట్‌లో కూడా తీర్మానం చేసి, అవసరమైతే ప్రభుత్వంలో అన్ని పార్టీ నాయకులందరం, ప్రధాన మంత్రిని కలిసి, మా రాష్ట్ర జనాభా అవసరాలకు అనుగుణంగా రాష్ట్రంలో ఉండే అవకాశాలలో మేము చేసుకోవల్సిన అవసరముందని తెచ్చినాం, మీరు తమిళనాడుకు ఎలాగైతే అవకాశం ఇచ్చారో, మాకు కూడా ఇవ్వమని అడుగుతాం.

పార్లమెంటులో కూడా తెలంగాణకు చెందినటువంటి, అన్ని పార్టీల ప్రతినిధులం కలిసి పోరాటం చేస్తాం. కేంద్రప్రభుత్వం కనుక ఒప్పుకుంటే మాత్రం వారికి ధన్యవాదాలు. ఒకవేళ వాళ్లు ఒప్పుకోకపోతే సుప్రీంకోర్టు పోయి, న్యాయపోరాటం చేసి, దానిని సాధించుకునే ప్రయత్నం చేస్తాం. కొత్త జిల్లాల గురించి కొంతమంది సభ్యులు అడగడం జరిగింది. ఖచ్చితంగా కొత్త జిల్లాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. చీఫ్ సెక్రటరీ గారి ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. వారు జిల్లా కలెక్టర్లను అడగడం జరిగింది. కమిటీ అధ్యయనం చేస్తుంది. షార్టెస్ట్ పాజిబుల్ టైంలో వచ్చేటటువంటి అవకాశం ఉంది. దానిని ఇదే టర్మ్‌లో తప్పకుండా కొత్త జిల్లాలను మాత్రం తెస్తామని మీకు మనవి చేస్తున్నాను. ఇంకొక విషయాన్ని నేను సభ్యుల దృష్టికి తేవల్సి ఉంది. మన యొక్క శాసన సభ స్థానాల సంఖ్యను పెంచాలని, రీ-ఆర్గనైజేషన్ యాక్ట్‌లో ఉంది.

మన శాసనసభ స్థానాల సంఖ్య 153కు పెరుగుతుంది. అలా వచ్చినప్పుడు మన కౌన్సిల్ స్థానాల సంఖ్య కూడా 40 నుండి 50కు పెరుగుతుంది. కాబట్టి ఇవి వచ్చిన తర్వాత చేస్తే మంచిదా లేక ఈ సెషన్‌లోనే బిల్లు పెడితే బాగుంటుందని, రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులైన, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, నేను కలిసి, ఇద్దరు చీఫ్ సెక్రటరీలతో లెటర్ వ్రాయించడం జరిగింది. ఈ సెషన్‌లోనే ఆమోదించడానికి చీఫ్ సెక్రటరీ గారి కమిటీ అధ్యయనం చేస్తున్నారు. రాష్ట్రానికి, ప్రజలకు ఏది ఎక్కువ అనుకూలంగా ఉంటే, అటు చేయడం జరుగుతుంది. అలాగే కొత్త జిల్లాలు కూడా ఏర్పాటు చేస్తామని నేను మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ప్రస్తుతం జరుగుతున్న ఇరిగేషన్ ప్రాజెక్టు, మహారాష్ట్ర ఒప్పందానికి సంబంధించి కూడా చర్చ జరుగుతోంది. ఈ విషయంలో నేను కొన్ని విషయాలు చెప్పక

తప్పదు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు ఇరిగేషన్ ప్రాజెక్టులు. ఇదొక అంతులేని కథ. ఇది రాస్తే రామాయణం కథ, చెప్తే భారతం కథ. ఇరిగేషన్ ప్రాజెక్టు తెలంగాణకు అనంగానే, సమైక్య రాష్ట్రంలో చేసినటువంటి ఆలోచన, కుట్ర, ప్రాంతీయ పక్షపాతంతో, తెలంగాణ ప్రాజెక్టు అనంగానే దీంట్లో ఏమైనా అంతర్ రాష్ట్ర వివాదం ఉన్నదా? ఉంటే, ఇంకొంత జటిలం చేయి, Make into more complicate, ఒకవేళ అంతర్ రాష్ట్ర వివాదం లేకపోతే సృష్టించు, పర్యావరణ అనుమతులు tiger sanctuary గుండా పెట్టు, అంటే అనుమతులు రావొద్దు. ఇలా ఏ ప్రాజెక్టులు చూసిన మనకు చాలా తీవ్రమైన అన్యాయం జరిగినట్లు కనిపిస్తుంది. ప్రత్యక్షసాక్షులు, నల్గొండ జిల్లా శాసన మండలి సభ్యులకు తెలుసు.

ఎస్ఎల్బిసి ప్రాజెక్టు ఎప్పుడు మొదలు పెట్టింది అధ్యక్షా? వేరే దారే లేనట్లు సొరంగం టైగర్ వ్యాలీ నుంచి పెట్టారు. ప్రపంచంలోనే 42 కిలోమీటరు పొడవైన సొరంగం. ఇరిగేషన్‌కు సంబంధించింది. రెండువైపుల నుండి ఎయిర్ కండీషన్లు పెట్టి గాలి పంపు చేసుకుంటూ డ్రిల్ చేయాలి. లోపలికెళితే గాలి లేక మనిషి చనిపోతాడు. ఒక చిన్న హోల్ కొడదామంటే వీలుపడదు. ఎందుకంటే అది టైగర్ వ్యాలీ. అక్కడే ప్రాజెక్టులు పెట్టాలా? ఇంకో ప్రాజెక్టు గురించి వారి జిల్లాలోని సుధాకర్ రెడ్డి గారికి తెలుసు. కిన్నెరసాని ప్రాజెక్టు చాలా సంవత్సరాల క్రింద కట్టడం జరిగింది. అక్కడ నుంచి కెటిపిఎస్ వాళ్లు నీళ్లు తీసుకుంటారు. ఈ మధ్యకాలంలో రాష్ట్రం విడిపోక ముందు, దాన్ని tiger sanctuary దాంట్లో పెట్టడం జరిగింది. tiger sanctuary ఉంటే మానవ సంచారమే అక్కడికి పోవద్దు. దాని చుట్టు 10 కిలో మీటర్లలో రేడియస్‌లో ఎక్కువ జోన్ ఉన్నందువల్ల ఏం చేయలేము కాబట్టి, ఆ ప్రాజెక్టు వద్దనుకోవాలి. బాధ్యత గల ప్రభుత్వాలు అలా చేస్తాయా? కానీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఈ విధంగా జరిగింది.

కాంతనపల్లి ప్రాజెక్టు గురించి చత్తీస్‌ఘడ్‌తో పంచాయతీ. ప్రాణహిత, పెన్‌గంగ, లెండి ప్రాజెక్టుల గురించి మహారాష్ట్రతో అంతర్ రాష్ట్ర వివాదం. ఇది ఎస్.బి చవాన్‌గారు, వెంగళరావు గారి హయంలో చేశారు. ఆ తర్వాత చాలా ముఖ్యమంత్రులు వచ్చారు. ఇవన్నీ ఎక్కడికక్కడే ఎందుకున్నాయి? దశాబ్ధాల తరబడి పెన్‌గంగ అక్కడే ఎందుకు పడుకున్నది? ఆదిలాబాద్ జిల్లాలోని లోయర్ పెన్‌గంగ ప్రాజెక్టు విషయం ఒక హాస్యాస్పదమైనది. ప్రతి అసెంబ్లీ ఎలక్షన్స్‌లో పెనుగంగ ప్రాజెక్టును తీసుకొస్తామని ఏడుగురు ఎంఎల్ఏలు చెప్పుకుంటు వెళ్లారు గానీ, పెనుగంగ మాత్రం రాలేదు. ఆదిలాబాద్ జిల్లా ప్రజలు 50 సంవత్సరాల నుండి అక్కడ నివసిస్తున్నారు. ఈ మధ్యకాలంలో మొట్టమొదటిసారిగా నేను మహారాష్ట్ర వెళ్లినప్పుడు, అక్కడ ప్రతి ఒక్కరు ఆంధ్రప్రదేశ్‌తో పంచాయితీ. సాధించింది ఏమైనా ఉందా, అంటే ఏమిలేదు.

అలాగే కర్ణాటకతోటి పంచాయతీ. బాబ్లీ ప్రాజెక్టు దగ్గర లొల్లి. మహారాష్ట్రవారుగానీ, కర్ణాటకవారుగానీ తెలుగువాళ్లంటే శత్రువుల్లా వ్యతిరేకంగా చూస్తున్నారు. పోయినసారి మహారాష్ట్ర వెళ్లినప్పుడు నేను స్పష్టంగా చెప్పడం జరిగింది. అయ్యా, కొత్తగా మా తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. మీకు, మాకు చాలా దూరం సరిహద్దు ఉంది. మేము మీతోటి పోరాడటానికి రాలేదు. మీరు బ్రతుకుతే, మేము బ్రతుకుతాం కాబట్టి కలిసి బ్రతుకుదాం. మాది పాత ఆంధ్రప్రదేశ్‌కాదు కాబట్టి దయచేసి శత్రుత్వం వీడండని, చెప్పి వచ్చిన తర్వాత కొద్దిగా చర్చలకు మార్గం సులభమైంది. సమైక్య రాష్ట్రంలో పరవాడ ప్రాజెక్టు కడదామంటే, ఆంధ్రప్రదేశ్ సుప్రీం కోర్టులో కేసు పెట్టిందని మనకందరికి తెలుసు.

అలాగే ఆల్మట్టి ప్రాజెక్టు గురించి సుప్రీంకోర్టుకెళ్లడం జరిగింది. అందువల్ల పరవాడ, ఆల్మట్టి ప్రాజెక్టులు ఆగిపోవడం జరిగింది. ఇది పోను భయంకరమైన సత్యం అధ్యక్షా, మీరు అనుమతిస్తే, జాయింట్ సెషన్ పెడదామని ఇద్దరు సభాపతులు అనుకుంటే నేను ఒక రోజు మొత్తం సమయం కావాలని చెప్పి, నేను ఇక్కడ బిఎసికి రాలేదు. అక్కడ అసెంబ్లీ స్పీకర్ గారిని రిక్వెస్ట్ చేయడం జరిగింది. మొత్తం గూగుల్

మ్యాప్‌లో, భయంకరమైన సత్యం భయటపడింది. మహరాష్ట్ర, కర్ణాటక పెన్‌గంగ ప్రాజెక్టు, పూర్ణా నది, గోదావరి, గోదావరి ఉపనది ప్రహరి, ఆ ప్రహరి ఉపనది, మంజీర నది, బీమా నది, కృష్ణా నది, కృష్ణా ఉప నది అయిన పంచగంగ నది మీద 400ల పైచిలుకు బ్యారేజీలు కట్టారు. ఒక బాబ్లీ ప్రాజెక్టు మీద కొట్లాడుతున్నట్లు కొంతమంది డ్రామా చేశారు కానీ, Fact of the matter is 400 barrages have been already built by the State of Karnataka and Maharastra. ఈ రోజు ఎవరు దానిని ఏమి చేయలేని పరిస్థితి ఉంది.

వాళ్ల మైనర్ ఇరిగేషన్ నిండాలి. వాళ్లవాగులు పొంగాలి. మీడియం ప్రాజెక్టులు నిండాలి. దాని తర్వాత మేజర్ ప్రాజెక్టులు కూడా నిండాలి. దాని తర్వాత వాళ్లు కట్టిన 400ల బ్యారేజీలు నిండాలి. అప్పటికి వర్షం పడితే మీకు నీళ్లు లేకపోతే లేవన్నారు. కానీ, ఇవ్వాళ ఫలితం కనబడుతుంది. SRSP కి ఒక చుక్క వాటర్ రాలేదు. 35 సంవత్సరాల చరిత్ర లో మొదటిసారి సింగూరు ప్రాజెక్టు ఎండిపోయింది. నీళ్లు లేక అందులో ఉన్న మొసళ్లు ఊళ్ల మీదకు వస్తున్నాయి. జూరాల ప్రాజెక్టులో వచ్చిన కొద్దిపాటి నీళ్లు నదీ పరివాహక ప్రాంతంలో వచ్చాయి తప్ప, కృష్ణానదిలో రాలేదు. శ్రీశైలంలో వచ్చిన నీళ్లు, తుంగభద్ర లో వచ్చిన 30, 35 టియంసిలు వచ్చాయి గానీ, కష్ణానదిలో ఒక చుక్క నీరు రాలేదు, వచ్చే ప్రసక్తే లేదు. ఇప్పుడు పంచాయితీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య కాదు. ఆ మధ్య అమరావతి పోయినప్పుడు చంద్రబాబు నాయుడు గారిని కలిసి వారితో " నీ కథ అయిపోయింది, నా కథ అయిపోయింది, పంచాయితీ నీది, నాది కాదు, తెనాలి రామక్రిష్ణ కథలో లాగా నీ నోట్లో ఇంత మన్ను, నా నోట్లో ఇంత మన్ను లాగా అయింది. ఆంధ్రప్రదేశ్‌కు గానీ, తెలంగాణకు గానీ నీళ్లు కావాలంటే ఏకైక మార్గం ప్రాణహిత, ఇంద్రావతి నదులు. ఎక్కడా కూడా నీళ్లు లేవు. మనం అరిచినా, గీ పెట్టినా, గోలపెట్టినా, బాధ పడినా, మొత్తుకున్నా చేయగలిగిందేమి లేదని" చెప్పడం జరిగింది.

కొత్తగా రాష్ట్రం ఏర్పడింది కాబట్టి, మనం నీళ్లు తెచ్చుకోవాలి. కోటి ఎకరాలకు నీళ్లు రావాలి, పంటలు పండాలంటే ప్రాణహిత, ఇంద్రావతి నదుల దగ్గర నుండి వాటర్ తెచ్చుకోవాలి. దీనిలో భాగంగా రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఈ ప్రాణహిత, చేవెళ్ల అని పెట్టినారు, ఎందుకు పెట్టారు? ఆయన కృష్ణానది మీద పడ్డారు, అసలు వాళ్లు పెట్టేవాళ్లా? 500 మంది సాయుధ పోలీసులను కాపలా పెట్టి, పులిచింతల ప్రాజెక్టును కట్టించారు. ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు PCC అధ్యక్షులుగా ఉన్నారు. వారు దోసపాటి గోపాల్‌గారు, కోమటిరెడ్డివెంకట రెడ్డిగారు, వారితో పాటు ఇంకొకరు. ఈ నలుగురు తెలంగాణ శాసన సభ్యులుగా ఉన్నప్పుడు పులిచింతల కట్టేటప్పుడు కొట్లాడడం జరిగింది. వారి మీద పోలీస్ కేసులు నమోదైనాయి. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక, ఆ కేసులు ఎత్తివేయడం జరిగింది. వారి మీద కేసులు పెట్టినప్పుడు, ఆగిందా పులిచింతల? ఆపగలిగారా ఆ నాటి తెలంగాణ, కాంగ్రెస్ నాయకులు? ఆపలేదు.

దాని తర్వాత రాజశేఖర్ రెడ్డి గారు విజృంభించిన మరొక అన్యాయం పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ అది ఖతం చేశారు. 65 వేల క్యూసెక్కులకు పెంచి మొత్తం దానిని మళ్లించడానికి తీసుకొని పోవడం జరిగింది. దురదృష్ట మేందంటే, మన తెలంగాణ, కాంగ్రెస్ ఎంఎల్‌ఏ నేతలు వెళ్లి రఘువీరారెడ్డి గారికి మంగళహారతులు పట్టారు. ఆ పోతిరెడ్డి నుండి తీసుకున్న హంద్రీ - నీవాకు మన గద్వాల్ శాసనసభ్యురాలు డి.కే అరుణ గారు వెళ్లి రఘువీరారెడ్డి గారికి మంగళహారతులు పట్టారు. పోతిరెడ్డిపాడు అయిపోయింది. దాని తరువాత రాజశేఖర్ రెడ్డిగారు గోదావరి మీద పడ్డారు. పోలవరం ప్రాజెక్టు కట్టే సమయంలో తెలంగాణ ఉద్యమం జరుగుతోంది. ఆ సమయంలో మేము గడబిడ చేస్తున్నప్పుడు, అసెంబ్లీలో కొంతమంది సభ్యులు,ఈటెల రాజేందర్ గారు గొడవ చేస్తున్నారు. తెలంగాణ ప్రజలను ఏమార్చడానికి, మసి పూసి మారేడు కాయ చేయడానికి,

అగ్గి మీద నీళ్లు చల్లినట్టు చేసి, పోలవరం ప్రాజెక్టును కట్టుకోవడానికి, మీకు కూడా పెడుతున్నామని చెప్పిన ప్రాజెక్టు ప్రాణహిత, చేవెళ్ల. దానిని తీసుకుపోయి అక్కడ పెట్టారు. ఆ వివరాలు మీకు పంపిస్తాను. ఇది మహారాష్ట్రముఖ్యమంత్రి, మన ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారికి రాసిన లేఖ.

దానికి సమాధానం కిరణ్ కుమార్ రెడ్డి గారు రాసిన లేఖ. దానిలో ఆయన ఈ విధంగా వివరించారు. "మహారాష్ట్ర ప్రాణహిత, చేవెళ్లమీద మీతో ఏలాంటి ఒప్పందం చేసుకోలేదు. Inter State Board లో మనం తుది విచారణ చెయ్యలేదు. అయినా మీరు ఇష్టారీతిగా టెండర్లు పిలిచి, యూనిలేటరల్‌గా మీరు కొనసాగుతున్నారు. మీరు పెట్టే ఖర్చును కూడా highlight చేశాము. పృథ్వీరాజ్ చౌహాన్ గారు రాసిన లేఖలో ప్రాణహిత, చేవెళ్ల మీద పెట్టే ఖర్చు. It will result in unfruitful expenditure, ఫలితం లేని నిరర్థకమైన ఖర్చవుతది. ఇవి గోదావరిలో పోసిన డబ్బులవుతాయి." అని మహారాష్ట్ర ముఖ్యమంత్రి చాలా స్పష్టంగా రాశారు. దానికి కిరణ్ కుమార్ రెడ్డి గారు, "లేదు లేదు మేము అలా ఏం చేయం, మీరు ఎంత ఎత్తు పెడితే అంత ఎత్తు కట్టుకుంటాము, మీ ఆందోళన మాకు అర్థమైంది, మీరు ఇచ్చిన సూచనలు గుర్తు పెట్టుకుంటామని" సమాధానం చెప్పారు. ఈరోజు మహారాష్ట్ర 148 మీటర్ల కంటే మేము ఒక ఇంచు కూడా ఎక్కువ ఒప్పుకోమని ఆనాడు, ఈనాడు కూడా పంచాయితీ పెట్టడం జరిగింది. పంచాయితీ పెట్టుకుందామంటే మనదెట్లా రాష్ట్రమో, వాళ్లదట్లా రాష్ట్రం. బస్తీ మే సవాల్ అంటే నడువదు. నీళ్లు తెచ్చుకునే ఉపాయం కావాలి. ఎవరైతే వ్యాప్కోస్ (WAPCOS) సంస్థ దీనిని సర్వే చేసిందో, అదే సంస్థను పిలిచి నేను మాట్లాడాను.

ఆయ్యా మీరు సర్వే చేసిచ్చారు. మరి ఏ విధంగా నీళ్లు తీసుకోవాలి, కొత్తగా రాష్ట్రం ఏర్పడింది కాబట్టి, మాకు నీళ్లు రావాలి అని చెబితే, దానికతను, "సర్వే ఇచ్చింది మేమే సార్ ప్రభుత్వం చెబితే ఇచ్చాం, మాదేముంటుంది, మాకు అక్కడ బ్యారేజీ కావాలంటే, సర్వే చేసి ఇస్తాం. కానీ నా నిర్ణయం ఇది కాదని" ఆయన చెప్పడం జరిగింది. ఆయన చెప్పింది ఏమిటంటే ప్రాణహిత దానంతట అదే రూపాయి ఖర్చు లేకుండా గోదావరిలోకి వస్తోంది. ప్రాణహిత తరువాత కూడా దాదాపు 100 టిఎంసిల ఈల్డ్ క్రింద ఉన్నది. మహారాష్ట్ర పెద్ద అడవి ప్రాంతం. ఇటు మన ఆదిలాబాద్ అడవి ప్రాంతం. ఆ తరువాత కరీంనగర్‌లో కురిసే వర్షపాతం వల్ల లోయర్ మానేరు డ్యామ్ పొంగితే ఆ నీరు గోదావరి నదిలో కలుస్తాయి. అంటే రాజశేఖర్ రెడ్డి గారి ఆలోచన ఏమిటంటే, అంతర్‌రాష్ట్ర వివాదం తెగదు. అక్కడ నుండి మందమర్రి వరకు తెచ్చి, అక్కడ నుండి నీళ్లు ఎల్లంపల్లికి తెచ్చేవరకు మధ్యలో అన్ని సింగరేణి భూములు, Reserve Forest, వన సంరక్షణ, జంతువులు ఉండేటువంటి అభయారణ్యాన్నీ దాటుకుంటూ రావాలి. అంటే వాళ్ల ఉద్దేశ్యమేంది, మహారాష్ట్రతోటి పంచాయితీ ఊడవదు. అక్కడ బ్యారేజీ లేదు, బ్యారేజీకి పునాది వేసింది లేదు. ఆలు లేదు చూలు లేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్టుగా ఇవతల సొరంగాలు త్రవ్వి ఇష్టారీతిగా రూ. 8,000 కోట్లు ఖర్చు పెట్టారు.

ఎక్కడ ప్రాణహిత, ఎక్కడ చేవెళ్ల! ప్రాణహిత దగ్గర బ్యారేజీకే దిక్కు లేదు, చేవెళ్ల దగ్గర సొరంగం త్రవ్వితే ప్రాజెక్టు కట్టే పద్ధతేనా? ఇది ప్రుడెన్సా! ఏ ప్రభుత్వం అయినా ఇట్ల కడతదా, నేను మొన్న వెళ్లి మాట్లాడితే, వాళ్లు చెప్పిందేమిటంటే, " మీరు నష్టపోకుండా మీకు కావలసినది నీళ్లే కదా, మీరు అందుబాటులో ఉన్నచోట తీసుకోండి Objection చెయ్యడం లేదు" అని చెబితే, in principle కొన్ని మాట్లాడుకోవడం జరిగింది. దానికి కావలసింది ఒకటి ఉంటుంది. ఆ ముఖ్యమంత్రిగారికి సర్వేలు, లైడార్ సర్వేలు, మొత్తం వివరాలు, ముంపు ఎంత వ్యవహారం ఎంతని వాళ్లకు పంపించడం జరిగింది. దానిని వారు చూసుకున్న తరువాత, మా దగ్గరకు మీరు రండి మాట్లాడుకుందామని వారే ఆహ్వానించారు.

నేను మొన్న వెళ్లినప్పుడు వాళ్లు చెప్పిందేమిటి, మనం ప్రతిపాదించిందేమిటంటే, ఇంతకు ముందు ఉన్నటువంటి ప్రాజెక్టులు, ఒప్పందాలన్నీ కూడా గతించిన ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర మధ్య Inter State Boardలో పెట్టుకోవడం జరిగింది. Now that there is no more Andhra Pradesh కాబట్టి, అది relavence కోల్పోయింది. ఇప్పుడు తెలంగాణ, మహారాష్ట్ర ఇద్దరి పొత్తులకు సంబంధించి ఏ ప్రాజెక్టు కట్టాలన్నా, there has to be Inter State control board, in between the State of Maharastra and Telangana అప్పుడే అది సాధ్యమవుతుంది కాబట్టి, పనులు జరుగుతాయి. మొన్న నేను వెళ్లినప్పుడు Inter State Board అక్కడ incept అయింది. ఆ బోర్డులో మూడు భాగాలు ఉంటాయి. ఒకటి ఇంజనీర్ల స్థాయి సంఘం, రెండవది Principal Secretary both the State of Irrigation సంఘం, మూడవది Apex body సంఘం. అందులో తెలంగాణ ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి అలాగే, మహారాష్ట్ర ముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి ఉంటారు. ఇది Apex body, దీనిలో తుది నిర్ణయం జరుగుతుంది.

5.00 సా. లెండీ ప్రాజెక్టు ఎప్పటినుండో పెండింగ్‌లో ఉంది. అది వాళ్లు క్లియర్ చేస్తామని ఒప్పుకున్నారు. పెన్‌గంగ విషయంలో మాకు అభ్యంతరం లేదు, టెండర్లను పిలుచుకోండి అన్నారు. యాభై ఏళ్లనుండి పెండింగ్‌లో ఉన్నందువల్ల, in principle ఒప్పుకుంటున్నాము, go ahead అన్నారు. అది మనం సాధించిన విజయం. లెండీ పూర్తిచేసుకునే అవకాశం దొరికింది. తుమ్మిడి హట్టి గురించి వాళ్లు కూడా పునరాలోచనలో పడ్డారు. 52" కాకుంటే 54" పెట్టుకుని, మనం కూడా కొన్ని నీళ్లు తీసుకుందామా, దానికి మీరు ఒప్పుకుంటారా అని వాళ్లు మనని అడిగారు. మనం ఎలాగూ మేడిగడ్డ దగ్గర బ్యారేజీ కట్టుకోవాలి. ఈ విషయం షబ్బీర్ అలీ గారికి బాగా తెలుసు. వారు పుట్టి పెరిగింది నిజామాబాద్‌లోనే. ఒకప్పుడు నిజామాబాద్ అంటే తెలంగాణలో Richest District అని పేరు ఉండేది. ఈ రోజు SRSP రావడం వల్ల కరీంనగర్ richగా మారింది. ఖచ్చితంగా నిజామాబాద్‌కి నీళ్లు రావలసి ఉంది. పాత ప్రాణహిత-చేవెళ్లలో, ఎల్లంపల్లి, తుమ్మిడిహట్టి, మిడ్ మానేర్, మెదక్ జిల్లాలో రెండు రిజర్వాయర్లు అక్కడ నుంచి చేవెళ్ల మేము ఈ అలైన్‌మెంటు ఏదీ మార్చలేదు.

ఇక్కడ సభ్యులందరూ హర్షించవలసిన ఒక విషయం చెప్పదలచుకున్నాను. ఆ నాడు రాజశేఖర రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టులో ప్రతిపాదించబడిన ఆయకట్టు పదహారు లక్షల ఎకరాలు. రిజర్వాయర్‌లో 14 టిఎంసిలు డిజైన్ చేశారు, ఇలాంటి ప్రాజెక్టు డిజైన్ ఎక్కడైనా ఉంటుందా? రోజూ మోటర్ నడవాల్సి ఉంటుంది. అంటే మల్టీ స్టేజ్ లిఫ్ట్. Five Stages Lift. మధ్యలో ఏ ఒక్క మోటర్ పాడయినా, మొత్తం ప్రాజెక్టు కుప్ప. రిజర్వాయర్ అనేది లేకుండా ప్రాజెక్టు ఎలా ఉంటుంది? మధ్యలో మోటర్ కాలిపోతే పరిస్థితి ఏమిటి? Every day Lift నడిస్తేనే పొలంలోకి నీళ్లు వస్తాయి. ప్రపంచంలో అలాంటి ప్రాజెక్టు ఎవరైనా కడతారా? ఈ రోజు మేము చేసిన re-engineering గురించి తప్పకుండా చెబుతాం. శాసన సభ్యులకి కాక, ఇంకెవరికి చెబుతాం ? మీ అనుమతి తీసుకుని సభ పెట్టుకుందాం. అప్పుడు అన్ని వివరాలు చూపెడతాము. రీ-డిజైనింగ్ ద్వారా ఈ రోజు మేము చేసింది మేడిగడ్డ దగ్గర 20 TMCల ప్రాజెక్టు వస్తుంది. గోదావరి మీద మరో బ్యారేజి. 3.5 TMCలు ఉంటుంది. సుందిళ్ల దగ్గర ఒకటిన్నర టిఎంసి వస్తుంది. ఈ విధంగా మొత్తం కలిపి సుమారు 250 టిఎంసిల సామర్థ్యం గల రిజర్వాయర్ల నిర్మాణాలకి ఇందులో ప్రతిపాదించాము.

అదే విధంగా నీళ్లు ఇక్కడికి వచ్చిన తరువాత మెదక్‌లో కట్టబోయే రిజర్వాయర్ పేరు కొమరవెల్లి మల్లన్న ప్రాజెక్టు. ఆ దేవుని పేరు పెట్టుకుంటే త్వరగా పూర్తవుతుందని ఆ పేరు పెట్టుకున్నాము. మల్లన్న సాగర్‌కి 50 TMCలు పెట్టుకున్నాము. అది పూర్తి అయితే కనుక, రూపాయి

ఖర్చు లేకుండా నిజాంసాగర్‌కు హల్దీ వాగు ద్వారా నీళ్లు వెళతాయి. నిజామాబాద్ ప్రాంతం అంతా సుభిక్షంగా ఉంటుంది. ఈ రోజు నేను చెప్పిన ప్రకారం మహారాష్ట్ర, కర్నాటక వాళ్లు కట్టిన నాలుగు వందల బ్యారేజీలు ఏవైతే ఉన్నాయో, వాటికి వందల సంఖ్యలో లిఫ్టులు పెట్టారు. భారీభారీ లిఫ్టులు పెట్టారు. వాటిని నేను ప్రజంటేషన్ సమయంలో సభ్యులందరికీ చూపెడతాను. అందువల్ల తుఫానులలాంటివి వస్తే తప్ప, మనకు సాధారణంగా నీళ్లు వచ్చే పరిస్థితి లేదు. కాబట్టి మనం పాత నిజాంసాగర్‌ను బ్రతికించుకోవాలి, నిజామాబాద్ జిల్లాకు నీళ్లు రావాలి, అదే విధంగా ఎస్ఆర్ఎస్‌పికి కూడా నీళ్లు రావాలి. ఈ కాళేశ్వరం బ్యారేజి ద్వారా SRSPకి కూడా అదనంగా ఒక్క రూపాయి ఖర్చు పెట్టనవసరం లేకుండా నీళ్లు వస్తాయి. భూసేకరణ లేదు. కొత్తగా త్వవ్వేది లేదు. మేము చేసిన re-engineeringలో వరంగల్ జిల్లానుండి మొదలుకొని నిజామాబాద్ వరకు, వరంగల్ కావచ్చు, కరీంనగర్ కావచ్చు, అటు ఆదిలాబాద్ కావచ్చు, మెదక్ కావచ్చు, ఇటు నిజామాబాద్ కావచ్చు, రైతులు రెండు పంటలు పండించుకునే అవకాశం ఉంది. ఆ దిశగా మేము re-design చేసాము.

ఇది నేను చెప్పే కథ కాదు. CWC Record. ఎవరైనా సరే ఆ సైట్‌లోకి వెళ్లి చూడవచ్చు. ఇంత కరువున్న ఈ సంవత్సరంలో 1460 TMCలు, నేను చెబుతున్న మేడిగడ్డ బ్యారేజి దగ్గరనుండి వృథాగా సముద్రంలో కలిసిపోయాయి. మనమేమో నీళ్లు లేక, పంటలు లేక అల్లాడుతుంటే, మన వరంగల్, కరీంనగర్ ప్రాంతాలను ఒరుసుకుంటూ, సముద్రం పాలైనాయి.

ఈ దుస్థితి తొలగిపోవాలంటే, ఖచ్చితంగా అనుకున్న కోటి ఎకరాలకు నీరు రావాలంటే ప్రాణహిత ఇంద్రావతిని మించిన మార్గం మనకు లేదు. దాని కొరకే తమ్మిడిహట్టి దగ్గర బ్యారేజి కట్టబోతున్నాము. దాన్ని డ్రాప్ చేసుకోలేదు. పోరాడతాము. గతంలో రాజశేఖర్ రెడ్డిగారు పెట్టినప్పుడు ఆదిలాబాద్‌లో మొదట ముప్పై వేల ఎకరాలన్నారు, తరువాత యాభై వేలన్నారు. ఈ రోజు మేము రెండు లక్షల ఎకరాలకు ఉద్దేశించాము. తూర్పు ఆదిలాబాద్ మొత్తం అడవి పోను మిగిలే ప్రతి ఇంచ్ భూమికి నీరు అందే విధంగా ప్రతిపాదించాము. మేడిగడ్డ దగ్గర తుమ్మిడిహట్టి దగ్గర నుండి yield ఉంది కాబట్టి అక్కడ నుంచి తీసుకుంటాము. దీని వలన మొత్తం ఉత్తర తెలంగాణలో శాశ్వతంగా కరువు నివారణ జరుగుతుంది. ఇంకొక ముఖ్యమైన అంశం. ఇది బయటకు చెప్పకూడదు కాని నేను చెబుతున్నాను. ఈ రోజు కృష్ణా నదిలో కూడా నీళ్లు లేకుండా అయిపోయింది. మనకే రానప్పుడు, ఇక ఆంధ్రకు వెళ్లే పరిస్థితి అసలే ఉండదు. ఇప్పుడు చివరగా మనం చేపడుతున్న ప్రాజెక్టు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదించినదే. అది పాములపర్తి దగ్గర కట్టే రిజర్వాయర్. పాలమూరు ఎత్తిపోతలో కట్టే ప్రాజెక్టు, ఉద్దండాపూర్ దగ్గర కట్టే ప్రాజెక్టు. ఈ రెండు ప్రాజెక్టుల లెవల్ కూడా 620 FRL. మెదక్ జిల్లాలో వచ్చే పాములపర్తిలో గాని, పాలమూరు ఎత్తిపోతల పథకంలో వచ్చే పథకం ఒకే ఎత్తులో ఉంటాయి. 620" .

ఒకనాడు నల్గొండ జిల్లాకు, పాలమూరు జిల్లాకు నీళ్లు లేవంటే ఈ ప్రాజెక్టుల ద్వారా అనుసంధానం చేసుకుంటే, ఆ జిల్లాలను కూడా కాపాడే మహత్తర అవకాశం ఏర్పడింది. ఈ విధంగా తెలంగాణ రాష్ట్రం యొక్క దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని డిజైన్ చేసిన ప్రాజెక్టుల గురించి కొందరు చిలువలు పలువలుగా మాట్లాడుతున్నారు. టెండర్లలో తప్పులు వెదుకుతారు. ఈ రోజు మనం ఆయకట్టును బలపరచడానికిగాని, నల్గొండ జిల్లా ఆలేరు, భువనగిరిలో 20 TMCల ప్రాజెక్టులు తేవడానికిగాని, ఎల్ఓపిగారి నియోజక వర్గానికి పాములపర్తి ద్వారా 20 TMCల నీరు తేవడానికి గాని, అలాగే ఎల్లారెడ్డిలో మరొక 25 TMCల నీళ్లు తేవడానికి నిజాంసాగర్ నింపుకోవడానికి ఇన్ని అవసరాల కొరకు ఈ ప్రాజెక్టు డిజైన్ చేయబడి ఉంది. సింగూర్ ప్రాజెక్టు కూడా నింపుకునే విధంగా మేము re-engineering చేయడం జరిగింది. అధ్యక్షా, గతంలో

హెలీకాప్టర్లను రాజకీయ నాయకుల అవసరాలకు మాత్రమే వినియోగించేవారు. First time in the State history మన రిటైర్డ్ ఇంజనీర్లు, ఉద్యమంలో మనతో పనిచేసిన వాళ్లు, శ్యాం ప్రసాదరెడ్డిగారు, రామచంద్రారెడ్డిగారు, అలాగే మన రిటైర్డ్ సి.ఇ. (సిడబ్ల్యుసి) విద్యాసాగర్‌రావు గారు, రెండు హెలీకాప్టర్లను హైర్ చేసి, నీటిపారుదల అధికారులతో కలిసి తిరిగి, ప్రతి అంగుళం ఔపోసన పట్టారు. దాదాపు ఇరవై ఐదు రోజుల పాటు వారు కృష్ణా బేసిన్, గోదావరి బేసిన్ మొత్తం తిరిగారు. అందులో కొన్ని ట్రిప్పులు ఇరిగేషన్ మంత్రిగారు కూడా తిరిగి చూశారు. ఇప్పుడున్న ఇరిగేషన్ ENC కూడా చూశారు. వారంతా తిరిగి వచ్చి, సమాచారాన్ని క్రోడీకరించి, నీళ్లు తెచ్చుకునే మార్గం ఇది తప్ప, మరొకటి లేదని చెప్పారు. దాని మీద తీసుకున్న నిర్ణయమే తప్ప, మా సొంత కవిత్వం ఇందులో ఏమీ లేదు.

అధ్యక్షా, పదిహేను సంవత్సరాలు ఎన్ని అవరోధాలు, ఎన్ని ఆటంకాలు వచ్చినా, ఎన్ని అవమానాలు, ఎన్ని అవహేళనలకు గురిచేసినా, మొండిగా తట్టుకుని నిలబడ్డ KCR తెలంగాణకు నీళ్లు రాకుండా చేస్తాడా? నీళ్లు తెస్తాడా, రాకుండా చేస్తాడా? గౌరవ సభ్యులకు నేను ఒక్కటే మాట మనవి చేస్తున్నాను. నేను బ్రతికున్నంత వరకు తెలంగాణకు పది TMCలు ఎక్కువే తెస్తాను గాని, ఎట్టి పరిస్థితుల్లో తక్కువ తేవడం జరగదు. పాలమూరు ఎత్తిపోతల పథకంలో భాగంగా నల్గొండ జిల్లాలో ఉన్నటువంటి మునుగోడు, దేవరకొండ, నల్గొండ నియోజకవర్గానికి గ్రావిటీ ద్వారా నీళ్లు వెళ్లే పథకానికి రూపకల్పన చేశాము.

అదే విధంగా ఖమ్మం జిల్లాలో ఏడు మండలాలు ఏ విధంగా నైతే ఆంధ్రప్రదేశ్ వాళ్లు లాగేసుకున్నారో, అందులో ఒక ప్రాజెక్టు కనబడకుండానే పోయింది. రుద్రంకోట దగ్గర తలపెట్టిన ప్రాజెక్టు నేడు లేకుండానే పోయింది. దుమ్ముగుడెం దగ్గర మే నెలలో కూడా ఐదువేల క్యూసెక్స్ వాటర్ ప్రవహిస్తుంటుంది. ఖమ్మం జిల్లాకు మేం ప్రాజెక్టు డిజైన్ చేయించి, శాంక్షన్ కూడా చేశాము. దాని వ్యయం రూ.7,000 కోట్లు. త్వరలో టెండర్లు పిలవబోతున్నాము. ఖమ్మం జిల్లాలో నాగార్జున సాగర్ ఆయకట్టు కాకుండా, ఆరు లక్షల ఎకరాలకు అదనంగా నీరు అందబోతుంది. ఒకవేళ నాగార్జున సాగర్‌లో నీళ్లు రాని పరిస్థితి ఏర్పడినా కూడా, ఖమ్మం జిల్లాలో సాగర్ ఆయకట్టును కాపాడడానికి బయ్యారం చెరువు ద్వారా మునేరు నుండి నీటిని పారించుకునే అవకాశం మనకుంది.

అధ్యక్షా, మాకు ఒక్కొక్క రోజు రాత్రి మూడు కూడా అయ్యేది మ్యాపులు చూస్తూ, చర్చలు జరుపుతూ కూర్చుంటే. మంచి ఉద్దేశ్యంతో డిజైన్ చేసిన ప్రాజెక్టులను పట్టుకుని విమర్శలు చేయడం సబబు కాదు. మరొక్కసారి నేను అందరికీ మనవి చేస్తున్నాను. ఈ రోజు మొబిలైజేషన్ అడ్వాన్సు లేకుండా, EPC System లేకుండా, ప్రభుత్వ ఆధ్వర్యంలో ఎస్టిమేట్లు రూపొందించబడి, వాటిని third partyతో వెట్టింగ్ చేయించి, అది కూడా కేంద్ర ప్రభుత్వ సంస్థ, వ్యాప్కోస్, ఆ తరువాతనే పారదర్శకంగా టెండర్లు పిలుస్తున్నాము. మొత్తం భారతదేశంలో excess tenders కాదు, less tenders పిలిచిన రాష్ట్రం మన తెలంగాణ మాత్రమే. పారదర్శకంగా, నిజాయితీగా, ఖచ్చితంగా నీళ్లు తెచ్చే దిశగా ప్రభుత్వం పనిచేస్తున్నది తప్ప, మాకు వేరే ఉద్దేశ్యం లేదు. ఇందులో సభ్యులకు ఎటువంటి అనుమానాలకు తావుండకూడదని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఇంత మంచి కార్యక్రమం జరుగుతున్నప్పుడు, ఇందులో రాజకీయాలు ప్రవేశపెట్టవద్దని మనవి చేస్తున్నాను.

చివరిగా, మైనారిటీ సంక్షేమం కొరకు ఈ సారి కొంత బడ్జెట్‌ను పెంచబోతున్నాము. ఇంతకుముందు నిధులను పూర్తిగా ఖర్చు చేయలేకపోయిన మాట వాస్తవం. ఈ విషయం నాకే బాధగా అనిపించింది. గత సంవత్సరం రూ.1137 కోట్లు కేటాయించినప్పటికీ, డబ్బు ఖర్చు కాని పరిస్థితి. అవసరమైన సిబ్బంది, అధికారుల కొరత వల్ల ఇలా జరిగింది. కొత్తగా వంద పోస్టుల వరకు మంజూరు చేయడం జరిగింది. ఇక మీదట చురుగ్గా కార్యక్రమాలు అమలు జరుగుతాయని మనవి చేస్తున్నాను. అదే విధంగా SC,

STలకు ఏ విధంగానైతే స్కాలర్‌షిప్పులను ఇస్తున్నారో, మైనారిటీ విద్యార్థులకు కూడా వారితో సమానంగా స్కాలర్‌షిప్పులు ఇవ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. అన్నిటికీ మించిన శుభవార్త ఏమిటంటే మైనారిటీ విద్యార్థుల కొరకు 35 బాలికల పాఠశాలలు, 35 బాలుర పాఠశాలలు, 70 నియోజక వర్గాలలో ఈ సంవత్సరం జూన్ నుండి ప్రారంభించబోతున్నాము. వాటిని SC Residential Schools Standardలో, గురుకుల పాఠశాలల మాదిరిగా నిర్వహించబోతున్నాము. అందుకొరకు 2,500 మంది ఉపాధ్యాయుల నియామకానికి ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. హైదరాబాద్‌లో అన్ని నియోజక వర్గాలలో మైనారిటీ జనాభా ఎక్కువ ఉంది కాబట్టి, అన్ని నియోజక వర్గాలలో అటువంటి పాఠశాలలు నెలకొల్పడానికి చర్యలు తీసుకున్నాము. వచ్చే సంవత్సరంలో మరొక 70 పాఠశాలలు నెలకొల్పుతాము. ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో ఒక Minority Residential School ఉంటుంది. దీని వలన మైనారిటి విద్యార్థులకు మంచి విద్యావకాశాలు ఉంటాయని తెలియచేస్తూ, ఈ రోజు ఇరవైమంది సభ్యులు చర్చలో పాల్గొని, అనేక విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినందుకు వారికి నా ధన్యవాదాలు తెలుపుతున్నాను. సద్విమర్శలు చేస్తే మేము స్వీకరిస్తాము. మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. కాని అనవసరమైన రాజకీయ విమర్శలు చేయకండి, రాష్ట్రప్రగతికి దోహదపడవలసిందిగా కోరుతూ, ఒక్కొక్కరూ క్లారిఫికేషన్ అడిగితే చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను అధ్యక్షా. తమరికి తెలుసు. రేపు బడ్జెట్ ప్రవేశపెట్టవలసి ఉంది. నేను కేబినెట్ మీటింగ్‌కు వెళ్లవలసి ఉంది. తమరికి ధన్యవాదాలు తెలియజేస్తూ, నేను ముగిస్తున్నాను.

శ్రీ మహమ్మద్ ఆలి షబ్బీర్: అధ్యక్షా, ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రిగారు కౌన్సిల్‌కు రావడం చాలా సంతోషంగా ఉంది. అప్పుడప్పుడు వారు ఇలా వచ్చి, మా అందరికీ సూచనలు, సలహాలు ఇస్తుంటే బాగుంటుందని నా అభిప్రాయం. వారు ఇందాక మాట్లాడుతూ మంచి సలహాలు మా నుండి రాలేదని చెప్పారు. నేను గౌరవ ముఖ్యమంత్రి గారికి మనవి చేసేది ఏమిటంటే, గత సంవత్సరం అసెంబ్లీ కేవలం 12 రోజులు మాత్రమే నడిచింది. ఉమ్మడి రాష్ట్రంలో మేము 52 రోజులు నడిపించాము. మాకు మాట్లాడే అవకాశం అసెంబ్లీలో గానీ, ఆల్ పార్టీ మీటింగ్‌లో కానీ లేదా ప్రాజెక్టుల మీద చర్చ ఏర్పాటు చేస్తేనో దొరుకుతుంది. కాబట్టి మేము ఎక్కడ మాట్లాడాలి? అసెంబ్లీ పని దినాలు తగ్గిపోయాయి. ఆల్‌పార్టీ మీటింగ్ లేదు. మేము కూడా సలహాలు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాము.

కరవు గురించి మీ ఉపన్యాసంలో గానీ, గవర్నర్ గారి ప్రసంగంలో గానీ ప్రస్తావన లేదు. మీరే భయంకరమైన కరవు ఉన్న విషయం చెప్పారు. మీరు రైతులను ఏ విధంగా ఆదుకుంటారు? మీరు చెప్పిన ప్రాజెక్టులు వెంటనే వచ్చేవి కావు. మీరు ఏ డిజైన్ చేసినా, రీ-ఇంజనీరింగ్ చేసినా వాటికి కొంత సమయం పడుతుంది.

فوری اس کو بھوک لگی، بریانی بعد میں دیں گے، پہلے اس کی بھوک ہم کیسے مٹائیں گے، دال کھانا، اچار کچھ بھی دو، اس کے لئے ریاستی حکومت کیسے کسانوں کی مدد کر سکتی ہے، کیونکہ اگر آپ figures دیکھیں، 29 hectares پر ہمارا ربیع آتا تھا، لیکن صرف 10 hectares پر آیا۔ 19,000 hectares پر آج کاشت نہیں ہوئی۔ اگر paddy پر چلے جائیں گے۔۔۔

మిస్టర్ ఛైర్మన్ : క్లారిఫికేషన్ క్లుప్తంగా ఉండాలి. త్వరగా ముగించండి.

శ్రీ మహమ్మద్ ఆలి షబ్బీర్ : అధ్యక్షా, నేను ఎక్కువ సమయం తీసుకోను. కూర్చోమంటే కూర్చోమంటే కూర్చుంటా. నాకేం అభ్యంతరం లేదు.

میں کوئی دوسرے نظریہ سے نہیں بتا رہا ہوں۔ صاحب! آج کسان بہت پریشان ہیں، 30% ربیع crop بھی اس کے گھر نہیں پہنچا۔ ان کو save کرنے کے لئے، اور این آر آئی ہے، زراعت نہیں ہونے کی وجہ سے کسان کا بچہ اب دبئی چلا جا رہا ہے۔ پچھلے سال این آر آئی سیل total neglect ہوا، اس کا فنڈ بھی نہیں لگائے۔ این آر آئی سیل کے کئے دبئی میں ہمارے جو بچے پریشان ہیں، جب میں منسٹر تھا اس وقت این آر آئی سیل بھی دیکھتا تھا۔ لیکن ابھی این آر آئی منسٹر نہیں ہے، فنڈس بھی نہیں ہیں، بجٹ بھی نہیں ہے۔ تین کروڑ روپے بجٹ میں سے بھی نکال دئے گئے۔ تو اس سے ہمارے جانے والے بچوں کو تین مہینے کی ٹریننگ دے کر، جانے والے بھائی کو جیسے میستری کا کام ہے، اسٹیل مولڈر ہے یا Electrician ہے، ایسے چھوٹے چھوٹے کاموں سے ہمارے غریب کسان کے بچے جو بیرون ملک جا کر

کچھ کام کر کے آ سکتے۔ آخری point ہے صاحب۔ 12% مسلم تحفظات کے بارے میں آپ نے کہا۔ اور ایک بات آپ نے یہ کہی کہ ہم نے manifesto میں کہے گئے 90% وعدوں کو پورا کر دیا۔ اب subject پہ کتنے نہیں ہوئے، پھر بھی بتاؤں گا۔ آپ نے 12% پہ بات کی، میں پچھلے مہینہ 29 تاریخ کو بولا۔ سپریم کورٹ constitution bench کے سامنے ہمارا کیس آیا، 4% reservations کا۔ آپ کو آفیسرس کیسے brief کر رہے ہیں، میں نے آپ کو خط بھی لکھا۔ ایک chit بھی لکھی کہ آندھرا پردیش حکومت کی طرف سے پی پی راؤ ان کی طرف سے ایڈوکیٹ آئے۔ ہم خانگی طریقہ سے کانگریس پارٹی کی جانب سے سلمان خورشید صاحب، مرکزی منسٹر صاحب کو لگائے۔ چیف جسٹس آف انڈیا کے سامنے بحث شروع ہوئی۔ انہوں نے کہا کہ میں پانچ دن دیتا ہوں، زیادہ وقت نہیں دیتا۔ تب ہمارے ایڈوکیٹ نے اٹھ کر کہا کہ پانچ دن بس نہیں ہوتے بھائی، کیونکہ ہم بھی implead ہو رہے ہیں، ہم کو بھی وقت دو۔ Where is the Telangana Advocate? اب تلنگانہ بن گیا ہے، ان کو بھی ہم پارٹی بنانا چاہ رہے ہیں، کوئی ہے؟ کوئی بھی نہیں اٹھا۔ کیونکہ میں Visitors' Gallery میں بیٹھا ہوا تھا، اسی لئے میں آپ کو chit لکھا۔ ایک ایڈوکیٹ آپ کے پاس سے راکیش ترویدی appoint کئے بول کر مجھے وہاں لوگوں نے کہا، لیکن وہاں پہ وہ اس دن absent تھے۔ حکومت کی طرف نہیں، کوئی نہیں آیا۔ میں یہ نہیں کہہ رہا ہوں کہ آپ کے علم میں نہیں ہوگا، آپ kindly اس کو verify کر لو۔ آپ کے سوشیل ساز کو فون کر کے بتایا۔ آپ پی ای سکریٹری ہیں۔ میں اس کو بھی بتا دیا۔ آپ کے کوئی لوگ نہیں ہیں۔ کیونکہ یہ ایک message جا رہا ہے۔ حکومت committed ہے 4% reservation دینے کے لئے، گورنر کے خطبہ میں بھی اس کو دہرائے مگر آپ نے اس میں کہیں دہرانے سے تھوڑا آپ personal کیونکہ Minorities Minister آپ ہی ہیں، اس کو برابر دیکھ کر کریں گے، یہ کہتے ہوئے یہ انتہا ہوا، پر آپ میٹنگ لگاتے ہو لے، بہت اچھی بات ہے کیونکہ یہ سب آپ میں اور ہم میں بہت gap ہے۔ آپ نے گورنر کے خطبہ میں کہا کہ ایک historical agreement ہو گیا، کہ آپ ابھی بتا رہے تھے کہ تلنگانہ حکومت بننے کے بعد ابھی ہمارا آندھرا پردیش سے تعلق ہے، مگر ہمارا border مہاراشٹرا سے ملتا ہے۔ ہم ان سے agreement کرنا یہ ضروری ہے مگر ہم ان سے دو گورنرس کے بیچ میں ضروری ہے۔ آپ وہ کر کے آئے، بہت قابل مبارکباد ہیں۔ آپ بتائے کہ سب agreements ہو گئے مگر آج بتانے کہ تین کمیٹیز بیٹھیں گے، ان لوگوں کے بعد apex body بیٹھ کر طے کرے گی کہ پر انتہا ہوا۔

تو مدی ہڈ میں کیا ہوگا، اس کے بعد آپ نے debate لگانے کے بارے میں کہا، بہت اچھی بات ہے، مگر ایک مہربانی کیجئے۔ اس سے پہلے بھی آپ نے کہا تھا کہ پولاورم میں سات منڈل کو۔۔۔

**5.20 సా.** పోలవరం ప్రాజెక్టుకి సంబంధించి ఖమ్మం జిల్లాలో ముంపుకు గురైన గ్రామాల గురించి ఎ.పి.లో కలిపేసిన ఏడు మండలాల గురించి కేంద్రం దగ్గరికి తీసుకెళతామన్నారు, కానీ పోలేకపోయాం. మనం అఖిలపక్షంగా కూడా పోలేకపోయాం. ఇండివిడ్యువల్‌గానైనా లేక ఒక సమావేశం ఏర్పాటు చేసి మాకున్న అపోహాలు, డౌట్స్‌ను నిపుణులతో క్లియర్ చేస్తే సంతోషపడతాం.

آپ اگر رات دن یہاں کے کسانوں کو پانی دینے کی بات کر رہے ہیں تو ضرور ہماری کانگریس پارٹی آپ کو پورے طریقے سے ساتھ دے گی چاہے وہ پر انتہا ہوا ہو یا کرشنا بیسن ہو، کانگریس پارٹی ہمیشہ اچھے کام کے لئے ساتھ دے گی، ہم کو سمجھ میں نہیں آیا، as an Opposition Leader ہمارا کام ہے کہ ٹھیک بات کو عوام تک پہنچانا۔

శ్రీ కె. చంద్రశేఖర్‌రావు: అధ్యక్షా, షబ్బీర్ ఆలీగారు ఒక విషయం చెప్పారు. కరువుకి సంబంధించి గవర్నర్ ప్రసంగంలో చెప్పలేదు, మీ సమాధానంలో కూడా చెప్పలేదన్నారు. ఎప్పుడైతే ఒక రాష్ట్రంలో కరువు ఉంటుందో, ఆ సమయంలో శాసనసభ సమావేశాలు జరిగితే కరువు మీద స్వల్పకాలిక చర్చ పెట్టండని తప్పకుండా సభ్యులు డిమాండ్ చేస్తారు, ప్రతిపక్షసభ్యులే కాదు అధికార పార్టీ సభ్యులు కూడా డిమాండ్ చేస్తారు. లెజిస్లేచర్ సెక్రటరీ గారికి కూడా ఆవిషయం తెలుసు. నార్మల్ కోర్సులో అది జరుగుతుంది. సభలో దాని మీద చర్చించకుండా తప్పదు. సభ్యులకు వారి వారి జిల్లాలు, ప్రాంతాలలో మంచినీటి సమస్య, పశువుల మేత గురించి చెప్పాలని ఉంటుంది. ఆమేరకు సభలో సభ్యులకు గౌరవ స్పీకర్ లేదా ఛైర్మన్ గారు అవకాశాలు ఇస్తారు. దాని గురించి మెన్షన్ చేయకపోవడానికి కారణమేమంటే – తప్పకుండా బిఏసిలో అడుగుతారు, ఆ చర్చ వస్తుంది. కావాలంటే తమరు ఇక్కడ చర్చ పెట్టండి, అరగంట కాదు ఒక గంటసేపు చర్చ చేయండి. సభ్యులు చర్చలో పాలుపంచుకొని వారి వారి జిల్లాల పరిస్థితి చెబితే ఎక్కువ సమాచారం వస్తుంది. అంతే తప్ప కరువుని నిర్లక్ష్యం చేసే ఉద్దేశ్యం లేదు.

ఒక విషయం అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మనం నేర్చిన విద్య చాలా చిత్రంగా, విచిత్రంగా ఉంది. ప్రపంచ వ్యాప్తంగా జరిగేది ఏమిటి? మన నాయకులు తెలియకుండా కొన్ని సందర్భాలలో మాట్లాడుతున్నారు, కరువు వచ్చింది, ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించలేదని. It is not possible for any Government in the whole World. ఎందుకంటే అసలు అంత బడ్జెటు ప్రభుత్వంలో ఉండదు. Natural calamities, drought వస్తే బాధ్యత గల ప్రభుత్వాలు చేపట్టవలసింది సహాయక చర్యలు, relief and rehabilitation measures తప్ప నష్టపరిహారం చెల్లించడమన్నది ప్రపంచవ్యాప్తంగా ఎక్కడా కూడా ఉండదు.

సహాయక చర్యలు చేపడతారు. ఆ ఉద్దేశ్యమే తప్ప కరువుని నిర్లక్ష్యం చేయాలని కాదు. తెలంగాణ రాష్ట్రంలో 231 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాం. రూ.3వేల కోట్లు అడుగుతూ కేంద్రానికి నివేదిక పంపించాం. వాళ్లు రూ.700 కోట్లు ఇస్తామని రిప్లై ఇచ్చారు. అది సరిపోదని మళ్లీ మేము రాశాం. కరువుపై ఈసభలో చర్చ పెట్టండి. చర్చ జరపండి, చాలా వివరాలు బయటకి వచ్చే ఆస్కారం ఉంది. తాగునీటి కోసం ఎంతైనా ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. పశువుల మేతకి ఎక్కడైనా ఇబ్బంది ఉంటే ఆదుకోవలసిందే. We are ready.

آپ جیسا بول رہے ہیں یہ وقت ہے کہ کسانوں کو ہم کو بچانا چاہیے، ہر ممبر کو بچانا چاہیے، حکومت کو بچانا چاہیے، اس پر ضرور بحث کی جائے گی، جو بھی کوشش کر سکتے ہیں وہ ہم کریں گے، اتنا میں آپ کو امید دلاتا ہوں۔ جہاں تک 12% reservations ہیں، یہ ہم کورٹ کا معاملہ ہے، آپ پارٹی کی طرف سے petition ڈالے، as Government of Telangna ہم implead ہوئے، وہاں پر implead ہو گئے، وہ admit ہو گیا، اس لئے ہم ہمارے وکیل موجود نہیں تھے وہ ضرور نہیں تھے، کیونکہ already implead and petition admitted ہم کیس میں آ گئے۔ آگے چل کر ہم اس کے اوپر بحث کریں گے خطرناک طریقے سے ہم وہاں پر پیروی کریں گے، Advocate General کو میں بتا چکا ہوں۔ نمبر ایک ایڈوکیٹ کو injunct کرنے کے نہیں تھیں، آپ petition کا ہم لوگ بہت اچھے وکیل کو رکھے ہیں، اب آپ سے اب Advocate کو جو ہم کورٹ کے Advocate کو injunct کرنے کے لئے ہم بولے اور ضرور ہمارے ایڈوکیٹ وہاں پر رہیں گے۔ اس میں فکر کرنے کی ضرورت نہیں ہے۔ تیسری بار میں آپ کو صاف بتانا چاہتا ہوں ندیوں کے پانی کے استعمال کا معاملہ ہے، یہاں پہ چھوٹا موٹا معاملہ نہیں ہے، بہت بڑا لمبا چوڑا معاملہ ہے، 60 سال سے ہمارے ساتھ گزرا، آگے چل کر ہونے کے اس کے دن رات کام کرتے تو مجھ کو 8,9,10 مہینے لگے، میں اس پر بولتا، Engineer study کرتا، مجھ میرے پاس آتا، میں بولا یہ سب ہٹا دے، اتنا وقت لگ جاتا ہے، بیچ میں کیا ہوا آپ خود شبیر علی صاحب جانتے، پچھلی بار آپ بھی کہہ چکے ہیں۔

అది ఏమీ చేయలేదు. ఫైనల్ అయిన తర్వాత, ఒక దశకి వచ్చిన తర్వాత, ఒక కొలిక్కి వచ్చిన తర్వాత either all party meeting, లేదా హౌస్‌కి చెబుతారు. ఏదో ఒక సిస్టం ఉంటుంది. గవర్నమెంటే ఒక అండర్‌స్టాండింగ్‌కి రానప్పుడు, మీకు మేము ఏమి చెప్పాలి? ఆల్ పార్టీ మీటింగుకి ఏమి చెప్పాలి? ఏమీ చెప్పే ఆస్కారం ఉండదు. కానీ మీపార్టీ నాయకులే పోయి రీఇంజినీరింగ్, రీడిజైనింగ్ అవినీతి కోసమే అని ఒక pre-occupied notion తో మాట్లాడడం ఎంతవరకు సమంజసం? దాని వల్ల మేము పిలవలేకపోయాం. ఇదిగో ఉన్న పరిస్థితి ఇదీ అని ఇనీషియల్‌గా పిలిచి చెబుదామనుకున్నాం. కానీ అది చూసిన తర్వాత మాకు బాధ కలిగింది. ఆల్‌రెడీ settled opinion పెట్టుకొని రీఇంజినీరింగ్ అంటేనే అవినీతి కోసమని,, రీడిజైనింగ్ అంటేనే అవినీతి కోసమని pre-emptiveగా మాట్లాడేసరికి ఇక పిలిచినా లాభం లేదనుకొని పిలవలేదు. కానీ ఇక్కడ శాసనమండలి, శాసనసభని మించిన వేదిక మరొకటి లేదు. పార్టీకి ఒకమనిషికాకుండా అందరమూ కలిసి మాట్లాడుదాం. శాసనమండలి, శాసనసభ సభ్యులకు హామీ ఇస్తున్నాను. ఈ సమావేశాలు ముగిసే లోపు .. ఈ ప్రభుత్వం ఏమి తయారు చేసింది, ఏమి రీఇంజినీరింగ్ చేసింది, ఏమి రీడిజైనింగ్ చేసిందో పూర్తిగా మీకందరికీ చూపిస్తాం. దాంతో మీరు కూడా హ్యాపీ అవుతారు. ఆవిధంగా చేస్తామని మనవి చేస్తున్నాను.

మీరు నామీద ఇప్పుడొక ఆరోపణ పెట్టారు. శాసనసభ/ శాసనమండలి సమావేశాల రోజులు తగ్గిపోయాయన్నారు. నేను ఇక్కడికి రాకపోయినా అక్కడ ప్రతి బిఏసిలో నేను చెబుతున్నాను. ఇక్కడ సెక్రటరీగారు కూడా ఉన్నారు. For unlimited days, Government is ready, any number of days, 60 రోజులంటే 60 రోజులు కూర్చుందాం, 70 రోజులంటే 70 రోజులు కూర్చుందాం. మాకు ఇబ్బందేమీ లేదు. Every time we offered. ఎన్ని రోజులకైనా సిద్ధమని మేము లాస్ట్ టైము బిఏసిలో కూడా చెప్పాం. కానీ మీ నాయకులే, ఎందుకయ్యా ఇంకా సభని నడుపుతారు, క్లోజ్ చేయండని అన్న తర్వాతే హౌస్‌ని బంద్ చేయడం జరిగింది. ఇది ప్రాక్టికల్‌గా జరిగిన ఫ్యాక్ట్. సెక్రటరీగారు సాక్షిగా ఉన్నారు. వారు అక్కడా ఉన్నారు, ఇక్కడా ఉన్నారు. వారితో చెప్పి, ఇంకేమి నడుపుతారయ్యా బాబూ అన్న తర్వాతే హౌస్‌ని మూసేశాం. We were ready to discuss. నేను ఫ్యాక్ట్ చెబుతున్నాను. మీరు కూర్చుందామంటే చెప్పండి, కౌన్సిల్‌లో కూడా పదిరోజులు ఎక్కువ కూర్చుందాం. నేను ఇక్కడి బిఏసి సమావేశానికి రాలేదు కానీ సెక్రటరీగారికి చెప్పాను. కౌన్సిల్‌లో డిమాండ్స్ మీద చర్చ లేకపోయినా ఇతర అంశాలు తీసుకొని చర్చించండి, if Council is interested to discuss, let them happily discuss

అని చెప్పడం జరిగింది. ఇక్కడి సభ్యులందరికీ మంచి అవకాశం వస్తుంది. కొత్తగా వచ్చిన సభ్యులు ఎడ్యుకేట్ అవుతారు, రాష్ట్రానికి లాభం జరుగుతుంది. If Council wants to sit, మాతోబాటు మీరు కూడా కంటిన్యూగా కూర్చోండి, ఇతర అంశాలను తీసుకొని చర్చించండి. మాట్లాడవలసిన అంశాలు చాలా ఉన్నాయి. నాకు అభ్యంతరం లేదు. If you are interested, LOPగా మీరు ప్రతిపాదన చేయండి, we are agreeable to that.

جناب الطاف حیدر رضوی (Janab Altaf Hyder Razvi): صاحب! Only clarification. ہماری پارٹی کی طرف سے اس سے پہلے بھی ہم نے مطالبہ کیا تھا کہ جس طریقہ سے پہلے District Review Committees ہوتے تھے، اس میں ہمیں assurance ملا تھا کہ District Commitee پلاننگ ہوگی۔ Basically یہ کمیٹیز ہوتی ہیں اس لئے کہ اضلاع کے جو problems ہوتے ہیں، اس میں District In charge Legislator ممبر پارلیمنٹ وغیرہ، یہ سارے مل کر چھوٹے موٹے issues ہوتے ہیں، یا پھر جو بھی District Level Committe پر ہوتی کمیٹیز پر ہماری پارٹی کی طرف سے مطالبہ ہے صاحب، اور میں محترم چیف منسٹر صاحب سے اس پر clarification چاہوں گا، اور آپ کے دو اسکیمس کافی مشہور ہوئے ہیں، اس کے لئے میں آپ کو مبارکباد دیتا ہوں۔ آپ نے اس کے فنڈس بھی fully utilize کئے۔ میں خیال میں اس میں کچھ if I am not wrong فنڈس اس میں اور زیادہ دئے گئے، شادی مبارک، اور صاحب آپ کے جو bankable schemes ہیں minorities loans کے، اس بار تو قریب 1.50 lakh applications آئے ہیں، which is overwhelming. صاحب! میں اس میں چاہوں گا کہ یہ اسکیمس مشہور ہونے کی وجہ سے لوگوں تک پہنچ رہے ہیں، مگر اس میں middlemen are making a loot. تو میں اپنی پارٹی کی طرف سے کہنا چاہتا ہوں کہ آپ اس میں انکوائری ڈالئے یا monitoring mechanism لائے، so that this benefit is given to those beneficiaries اور غریب تک پہنچنا چاہئے، بیچ میں یہ لوگ لوٹ نہ کریں۔ تیسری چیز Overseas Scholarships آپ نے شروع کیا تھا، this is also a very good scheme. کافی بچوں سے we are in communication, جو بچے جا چکے ہیں ان کا second instalment نہیں آئی ہے صاحب۔ Even though their second semester is almost over now, تو ان کو بہت ضروری ہے صاحب، بہت پریشان ہے یہ لوگ۔ اور میں آخری میں آپ کو بہت بہت مبارکباد دیتا ہوں صاحب کہ آپ نے 70 residential schools on par with SC and ST آپ نے شروع کیا ہے۔ I hop that this is very quickly started, and this is a very good job. And lastly Sir, اور Wakf Tribunal ہے صاحب، دو سال سے یہاں پر permanent جج نہیں ہے، In charge Judge ہے۔ There are a lot of cases which are pending in front of Wakf Tribunal, تو میری request آپ سے یہی ہے کہ Wakf Tribunal میں ایک permanent Judge کو appoint کیا جائے، and I hop that the Hon'ble Chief Minister would respond to this. Thank you Sir.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు కొన్ని విషయాలు అడిగారు. డిస్ట్రిక్ట్ ప్లానింగ్ బోర్డులు ఇంతకు ముందు ఉండేవి. మేము ఇప్పటి వరకు వాటిని ఏర్పాటు చేయలేదు. అప్పుడు డిస్ట్రిక్ట్ ప్లానింగ్ బోర్డులో ఒక జిల్లా మంత్రిని మరొక జిల్లాకు వేసే పద్ధతి ఉండేది. కొత్త రాష్ట్రం కాబట్టి గతంలో మాదిరిగా గాకుండా ఏజిల్లా మంత్రి ఆజిల్లా మీద ఫోకస్ చేస్తే బాగుంటుందని అనుకున్నాం. జిల్లా ప్లానింగ్ బోర్డులు కావాలంటే పెట్టుకుందాం. మేము అది ఆలోచించలేదు.

پلاننگ بورڈ کے بارے میں ہم سوچیں گے، غور کریں گے۔ اور دوسری چیز economic support scheme, اس میں irregularities نہیں ہونا، آپ کا ایسا مشورہ تھا، یہ آپ کا اچھا مشورہ ہے، ہم نے اس کو نوٹ کرلیا۔ اس کے بارے میں ہم آپ لوگوں سے بھی discuss کریں گے۔ حال ہی میں آپ کے صدر جناب اویسی صاحب بھی ملے۔ اس کے بارے میں بات ہوئی، اس کے بارے میں ہم قدم اٹھائیں گے۔ Overseas Scholarships کا second instalment آپ جو کہہ رہے ہیں، اس میں تھوڑا سا regulate کرنے کا ہے، ابھی لائن پکڑا ہے تو complete بالکل مکمل طور پر دے دیں گے ان کو، ان کو جو scholarship کے بارے میں promise کیا گیا، ان کو ملے گا۔ اگر ان کا کچھ instalment pending ہیں، آج ہی میں instructions دے دیتا ہوں، ہو جائے گا، وقف بورڈ کے Tribunal کا سوال ہے، اوقافی جائیدادوں کا ہمارا کافی نقصان ہوا، Judicial power ہونا بول کر بھی ایک معاملہ چل رہا ہے۔ وقف بورڈ کو اگر judicial powers دئے جائیں، تو لوگ تھوڑا ڈریں گے، اسی لئے Advocate General صاحب کو ہم نے کہا، اور Law Secretary کو بھی ہم نے کہا، وہ لوگ examine کر رہے ہیں، جلد سے جلد فیصلہ ہو جائے گا، اتنا میں آپ کو بتا دیتا ہوں۔ آپ نے residential schools کے بارے میں حکومت کو welcome کیا، خیر مقدم کیا، میں آپ کا شکریہ ادا کرتا ہوں۔

శ్రీ యన్. రామచంద్రరావు : అధ్యక్షా, గౌరవ ముఖ్య మంత్రి గారు ఈ సభకి వచ్చినందుకు ముందుగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా రెండు విషయాలు వారి దృష్టికి తీసుకురాదలిచాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదకొండు విశ్వ విద్యాలయాలకు వైస్ ఛాన్స్‌లర్స్ లేకుండా కొనసాగుతున్నాయి. అన్ని విశ్వవిద్యాలయాలలో ఫ్యాకల్టీ నియామకాలు కూడా జరగలేదు. పాలమూరు విశ్వవిద్యాలయం కేవలం తొమ్మిది మంది ఫ్యాకల్టీతో నడుస్తోంది. అన్ని విశ్వవిద్యాలయాలలో ఫ్యాకల్టీని నియమించవలసిన అవసరం ఉంది. విశ్వవిద్యాలయాలలో చదువుకునే విద్యార్థులకు సంబంధించిన డ్యూస్‌ను చెల్లిస్తామని ఆ మధ్య చెప్పారు. డ్యూస్ చెల్లించకపోవడంతో వాళ్ల సర్టిఫికేట్లు జారీ చేయడం ఆపేశారు. ఆ డ్యూస్‌ని క్లియర్ చేయవలసిన అవసరం ఉంది. ప్రభుత్వ ఉద్యోగుల పిఆర్‌సి బకాయిల చెల్లింపు విషయాన్ని కూడా క్లారిఫై చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు : మీరు యూనివర్సిటీల గురించి చెప్పారు. ఎక్కువ, తక్కువ యూనివర్సిటీలు పెట్టడం వల్ల ఈ ఫ్యాకల్టీ సమస్య వచ్చింది. నాకు కూడా

దీని మీద అవగాహన ఉంది. వైస్ ఛాన్స్‌లర్ల నియామకాలు జరగలేదు. యస్, మాకు తెలిసే జరగలేదు. కావాలనే మేము డిలే చేశాం. ఎందుకంటే గతంలో ఈ విశ్వవిద్యాలయాలకు నియమించబడిన వైస్ ఛాన్స్‌లర్స్ చాలా దుర్మార్గాలు చేసి పోయారు. వాళ్లు రిటైర్ అయ్యే పదిహేను రోజుల ముందు, డబ్బులు తీసుకొని మూడు వందలు, నాలుగు వందల మందికి జాబులు ఇచ్చి పోయారు. అప్పుడు యూనివర్శిటీలో రిటైర్ అయిన ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వలేని పరిస్థితి ఉంది. పైగా మూడు వందలు, నాలుగు వందల మందిని ఇష్టమొచ్చినట్లుగా నియమించి పోయారు. దాని మీద అప్పటి ఎడ్యుకేషన్ మినిష్టర్ జగదీష్‌రెడ్డి గారు ఎంక్వైరీ ఆర్డర్ చేశారు. తమరికి తెలుసు రామచంద్రరావు గారూ. 1969 తెలంగాణ ఎజిటేషన్ తర్వాత విద్యావ్యవస్థలో చాలా అరాచక పరిస్థితులు ఏర్పడ్డాయి. అప్పుడు ప్రభుత్వం బాగా ఆలోచించి పింగళి జగన్మోహన్ రెడ్డిగారిని ఉస్మానియా యూనివర్శిటీ వైస్ ఛాన్స్‌లర్‌గా తెచ్చింది. వారు మాజీ సుప్రీంకోర్టు జడ్జి. నేను అప్పుడు డిగ్రీ స్టూడెంటుగా ఉన్నాను. అరాచకంగా ఉన్న విద్యా వ్యవస్థపై చాలా కఠినమైన వైఖరి తీసుకొని వారు సెటర్‌రైట్ చేశారు.

ఇప్పుడు మీరు చూస్తున్నారు. విద్యాలయాలు అనేక వెర్రి తలలు వేస్తున్నాయి. మొన్న మన హైదరాబాదు సెంట్రల్ యూనివర్శిటీలో రోహిత్ అనే అబ్బాయి చనిపోయాడు. ఢిల్లీ జెయన్‌యులో గొడవలు జరుగుతున్నాయి. అక్కడ Kiss Festival పెడతారట, Kiss Festival ఏమిటి? దిక్కుమాలిన ఫెస్టివల్, నాకర్థం కాదు. అసలు యూనివర్సిటీలు ఏమి పని చేయాలి, ఏమి పని చేస్తున్నాయి? ఇదంతా తీసేసి దాన్ని పకడ్బందీగా చేయాలని నేను హైకోర్టు చీఫ్ జస్టిస్ గారిని కలిసినపుడు వారిని రిక్వెస్ట్ కూడా చేశాను. మీరు హైకోర్టు జడ్జీలుగా, సి.జె.గా ఉన్నా కొన్ని యూనివర్సిటీలకు మీరు వి.సి.లుగా ఉంటే మంచిదేమో, మీరు టైము స్పేర్ చేయగలిగితే ఆలోచన చేయండని రిక్వెస్ట్ చేశాను. ఆ విద్యాలయాలను పటిష్టం చేసి, వాటికి కొంత ఆర్థికంగా సపోర్టు చేసి, మీరు చెప్పినట్లుగా ఫ్యాకల్టీలని నియమిస్తే బాగుంటుంది. వి.సి. ల నియామకం కోసం ఆల్‌రెడీ విద్యాశాఖా మంత్రిగారు సెర్చ్ కమిటీలను ఏర్పాటు చేశారు. Search Committees are completing their business. షార్ట్ పీరియడ్‌లో మంచి వాళ్లను వి.సి. లుగా నియమించుకుందాం. వి.సి.లుగా ఆషామాషీ వ్యక్తులను వేస్తే మళ్లీ పాత కథే మొదలవుతుంది, పాత స్టైలే వస్తుంది కాబట్టి దీన్ని సెటర్‌రైట్ చేయాలని అనుకోవడం జరిగింది. వీలైనంత త్వరలో ఈ వి.సి. ల నియామకం జరుగుతుంది. ఫ్యాకల్టీని ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తాం.

ఉద్యోగుల పిఆర్‌సి ఎరియర్స్ గురించి చెప్పారు. అవి ఆల్‌రెడీ సెటిల్ అయిపోయాయి. నాకు తెలిసి అవి పెండింగులోనైతే లేవు. ఉద్యోగులు, చీఫ్ సెక్రటరీ గారు కూర్చొని మాట్లాడుకున్నారు. ఒకవేళ పెండింగుంటే వాటిని సార్టవుట్ చేస్తాం. అది పెద్ద ఇష్యూ కాదు. వాళ్లకు ఆల్‌రెడీ ప్రభుత్వం తరఫున కమిట్‌మెంటు ఇచ్చాం కాబట్టే ఇవ్వవలసిందే. అందులో పెద్ద ఇబ్బందేమీ ఉండదు. తప్పకుండా సార్టవుట్ చేస్తాం.

**MOTION ON ADDRESS BY THE GOVERNOR:**

MR. CHAIRMAN: There are no amendments to the motion on address by the Governor.

MR. CHIARMAN: The question is: That an address be presented to the Governor as follows;

"That the Members of Telangana Legislative Council assembled in this Fourth Session are deeply grateful for the Governor for the Address which he has been pleased to deliver to the Members of Legislative Council on 10.03.2016" be adopted.

(PAUSE)

The Motion was carried and the House unanimously adopted the Motion.

MR. CHAIRMAN: Now the House is adjourned to meet again on 14th March, 2016 at 11.30 a.m.

(The House then adjourned at 5.40 p.m. to meet again on Monday, the 14th March, 2016 at 11.30 a.m.)

☺☺☺

**"Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council and Printed at the Assembly Press, Public Gardens, Hyderabad."**